
Issued on 15-5-1957





THE ANDHRA LEGISLATIVE ASSEMBLY

DEBATES

OFFICIAL REPORT

Friday, the 28th September, [illegible]

[illegible]

THE ANDHRA LEGISLATIVE ASSEMBLY

Friday, the 28th September 1956.

The House met in the Assembly Hall, Kurnool, at Nine of the Clock, Mr. Speaker (The Hon. Sri R. Lakshminarasimham Dora) in the Chair.

I. QUESTIONS AND ANSWERS

STARRED QUESTIONS

Mr. SPEAKER :—Questions Nos. 318 and 319 may be taken up together.

Appointments after the formation of Andhra Pradesh

318.

* 465 Q: SRI P. VENKATASUBBAYYA: -Will the Hon. the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that the Government of Andhra entered into an agreement with the Government of Hyderabad in regard to the allocation of appointments after the formation of the Andhra Pradesh between the two States;

(b) if so, what is the proportion of appointments in the various cadres of services; and

(c) whether it is based on the population in the two areas?

THE HON. Dr. B. GOPALA REDDI :—

(a), (b) & (c) :—There has been no formal agreement between the two Governments as such, but it has been agreed amongst Leadars on both sides that for a temporary period of 5 years, Teleangana will be treated as a Unit so far as the recruitment to subordinate services in that area is concerned and that posts borne on the cadre of these services in Telengana may be reserved for being filled by persons who satisfy the existing Hyderabad domicile rules. It is also expected that future recruitment to services from both areas will be on the basis of population.

Position of the Government servants of Andhra after merger with Telangana

319.

* 418 Q: SRI VAVILALA GOPALAKRISHNAYYA

SRI M. NAGI REDDI :—Will the Hon. the Chief Minister be pleased to state the position of the Government servants

both Gazetted and Non-Gazetted of this State after merger with Telangana as regards their cadre, salary promotion as per the recent inter State ministerial discussion at Hyderabad?

THE HON. Dr. B. GOPALA REDDI :—The Member is obviously referring to the discussions at Hyderabad on the 14th & 16th of June, 1956. Questions relating to the integration of services were not discussed at this Conference.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—అధ్యక్షా, services విషయంలో ఫలానా అఫీసుకు ఫలానావాళ్లను నిర్ణయించినట్లు కూడా పత్రికలలో వార్తలు వచ్చాయి. అది ratify చేసుకోవడం కోసం ఢిల్లీ వెడుతున్నారనికూడా వచ్చింది. ఫలానా అతను Secretary, ఫలానా అతను Deputy Secretary అని, ఫలానా వాళ్లు Departmental Heads అని, Department Secretaries అని అన్నికూడా వచ్చాయి. Integration అసలు ఇంకా నిర్ణయం కాలేదంటున్నారు. దానికి, దీనికి ఏమైన తారతమ్యం ఉన్నదా ?

THE HON. Dr. B. GOPALA REDDI :—June 14, 15 తారీఖుల meeting నాడు అది జరగలేదన్నాను, తరువాత Subsequent meetings లో కొన్ని కొన్ని Posts విషయాలు చర్చింపబడ్డాయి. Subordinate Services విషయం ఇంకా నిర్ణయం కాలేదు.

SRI S. VEMAYYA :— ఈ విధంగా ఎంతకాలం వరకు ఈ ఉద్యోగాలలో Separate units గా run కావాలి ? ఈ రెండు services ఏకమై పోవడానికి వీలు ఉంటుందా ?

THE HON. Dr B. GOPALA REDDI :— Seperate గా ఉంచాలనే నిర్ణయంఏమీ లేదు. Recruitment జరిగినపుడు 5 ఏండ్లపాటు అక్కడ ఉన్నటువంటి vacancies వాళ్లకు ఇస్తే బాగుంటుందేమోనని informal గా అనుకొన్నదే తప్ప Departments ను. separate గా ఉంచాలనే ఉద్దేశ్యం లేదు.

SRI PILLALAMARRI VENKATESWARLU :— Salaries విషయంలో కూడా ఏమైనా చర్య తీసుకొన్నారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :— ఏమిలేదు. మన జీతాలు ఉంటాయను కొంటాను.

SRI PILLALAMARRI VENKATESWARLU :— అధ్యక్షా, అక్కడ Salaries ఎక్కువ ఉన్నట్లు తెలుస్తున్నది. అవి తగ్గిస్తారా ? లేక ఇక్కడి జీతాలు పెంచడానికి ఆలోచిస్తారా ?

28th September 1956]

THE HON. Dr. B. GOPALA REDDI :— ఇక్కడున్న వాళ్లకు హెచ్చించేదేమి లేదు. వాళ్ల Salaries వాళ్లకు ఉంటాయి మన Salarics మనకు ఉంటాయి. Promotions అయినపుడు ఏమి చేయవలెననేది ఇంకా తేలలేదు.

SRI PRAGADA KOTAIAH :—అధ్యక్షా, Separate units గా function చేయమంటున్నారు. ప్రతి department కూడా two units గా పెట్టి function చేయించాలనేటటువంటి ఆలోచన పత్రికలలో వచ్చింది. అది ఎంతవరకు యదార్థము. అట్లా అయితే Co-ordination సాధ్యపడుతుందా ?

THE HON. Dr. B. GOPALA REDDI :— ఇది వాస్తవం కాదండి, Religious Endowments Board విషయంలో అక్కడ పద్ధతి అంతా పూర్తిగా వేరుగా ఉన్నది. అటువంటి departments ఏవైనా వేరుగా ఉండాలంటే ఉండావ్వించేగాని, Board of Revenue వగైరాలన్నీ combined గానే ఉంటాయి.

SRI PILLALAMARRI VENKATESWARLU:—అక్కడ L. D. C. కి ఒక Salary ఇక్కడ L. D. C కి ఒక Salary ఉండి ఇద్దరు ఒకే ఆఫీసులో different salaries క్రింద పనిచేయించడం సబబుగా ఉన్నదా ?

THE HON. Dr. B. GOPALA REDDI:— సబబుగాదు. అయినప్పటికి India Government L. D. Cs. ఉన్నారు. మన L. D. Cs. ఉన్నారు. వారు వీరు ఒకేఆఫీసులో పనిచేస్తూ ఉంటారు. వాళ్ళకు వేరే Salaries ఉంటాయి. మన servants కు వేరే salaries ఉన్నాయి. అది సబబుకాదు. అయినప్పటికి జరుగుతున్నది. ప్రపంచంలో సబబుకానివి అనేక విషయాలు జరుగుతూ ఉంటాయి.

SRI PILLALAMARRI VENKATESWARLU :— అది Seperate government అక్కడ clerk కు ఒక salary ఇక్కడి clerk కు ఇంకొక salary, ఇంకో clerk కు ఇంకో salary ఇచ్చి రకాలుగా విభజించడం మంచిదికాదు. ఇక్కడివారిని ఆ level కు తీసుకురావడానికి ప్రయత్నము చేస్తారా?

THE HON. Dr. B. GOPALA REDDI:— సబబుకాని విషయం అని అందరికి తెలుస్తూనే ఉన్నది. కాని చరిత్రలో ఒకసారిమాత్రమే integration జరుగుతూ ఉంటుంది. అందువల్ల తాత్కాలికంగా కొంతకాలము ఇటువంటి anamalies ఉంటూ ఉంటాయి. వానిని సహించడం మంచిదేమో అనుకొంటాను.

SRI P. VENKATASUBBAYYA:—ఆంధ్రలో 5 ఏండ్లు temporary service లో ఉండేవాళ్ల విషయమై ఏమి ఆలోచన చేస్తారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడితే వాళ్ళకు ఉద్యోగాలు ఉంటాయేమో సెలవిస్తారా ?

[28th September 1956

THE HON. Dr. B. GOPALA REDDI:— నిన్ననే దానికి నేను సమాధానం చెప్పాను.

SRI M. NAGI REDDI:— అధ్యక్షా, Recruitment విషయంలో జనాభా ప్రాతిపదికనుబట్టి తీసుకొంటా మంటున్నారు. ఆంధ్రప్రదేశ్ అని ఒకే State గా రూపొందినపుడు, ఒకే State లో వివిధరకాల జీతాలు ఉండటానికి చట్టరీత్యా అవకాశం ఉన్నదా? అప్పుడే దానినిగురించి legal గా ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది. అక్కడ తాసిల్దారుకు gazetted rank. ఇక్కడ తాసిల్దారు non-gazetted officer. ఇట్లాగే ఉన్నాయి. ఇవన్నీ మార్చకపోయినట్లయితే legal గా చాల తప్పుగా ఉంటుంది. గనుక దానిని గురించి ప్రభుత్వం ఏమైనా ఆలోచించిందా? సరిచేయడానికి చూస్తుందా?

THE HON. Dr. B. GOPALA REDDI:—Legal గా ఎట్లాఉన్నదో తెలియదు. ఇంతవరకు writ లు ఏమి పడలేదు. Judgement లు ఏమి రాలేదు. అవి రానంతవరకు మేము నిర్ణయించినదే చట్టమని అనుకుంటున్నాము. Promotionsలో మన scales ఉంటే బాగుంటుందని మా ఉద్దేశ్యము.

SRI N. P. CHENGALRAYA NAIDU:—అధ్యక్షా, ఇక్కడ అక్కడ కూడా ఉద్యోగులు ఉన్నారు. ఇక్కడ మనవారు ఎవరైన retire అయితే వాళ్ళ బదులు మళ్లీ వాళ్ళనే వేస్తూఉన్నారు. అయితే ఇక్కడ assistant గా ఉండేవాళ్లు హైదరాబాదులోవాళ్ళకంటే seniors. అది చిన్న State. ఆ State లో చిన్నచిన్న ఉద్యోగస్థులు కూడా పెద్ద పనులలో ఉంటారు. ఇక్కడ మనవారు వారికంటె seniors అయినా, పెద్దగా చదువుకున్నవారైనా వారిక్రింద పనిచేయాలని మన మంత్రులు ఒక agreement కు వచ్చినారని తెలుస్తున్నది. నిజమేనా?

THE HON. Dr. B. GOPALA REDDI:— వాస్తవం కాదు.

SRI P. SREERAMULU:— మంత్రులజీతాలలో కూడా హైదరాబాద్ మంత్రుల జీతాలు వేరు. మనమంత్రుల జీతాలు వేరు. అక్కడకు పోయినతరువాత ఈ మంత్రులు ఇక్కడ ఉన్నటువంటి scales లోనే జీతాలు తీసుకొంటారా?

THE HON. Dr. B. GOPALA REDDI:— Our Act will prevail. That is the constitutional provision.

SRI S. VEMMAYYA:— ఇప్పుడు separate units recruitment ను గురించి చెప్పారు. ప్రస్తుతం ఉన్నటువంటివాళ్లు ఒకే cadre లో 10 మంది ఉన్నప్పుడు 10 సంవత్సరాల సర్వీసుఉన్నప్పుడు rank fix చేసేటప్పుడు ఎవరిని మొదట

వేయాలనే దానినిగురించి ప్రభుత్వం ఏదైనా ఆలోచించిందా ? అటువంటిదేదైనా ఉంటే సెలవిస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :— ఇవన్నీ కొంతవరకు ఆలోచించినాము. దానిలో ఉన్నటువంటి సాధకబాధకాలన్నీ గుర్తించినాము. దీనివిషయమై Government of India వారికి వ్రాసినాము. All India Policy గా వాళ్లు ఏదైన ఒక నిర్ణయం చేస్తారేమోనని చూస్తున్నాము. దీనిలో ఉన్నటువంటి సాధకబాధకాలన్నీ గుర్తించినాము.

SRI A. KALESWARA RAO :—మన రాష్ట్రంలోని వారు హైదరాబాదులోని వారికంటే advance గా ఉన్నారని, అక్కడ ఉద్యోగస్తులు చాలా వెనుకబడి వుండి చాలా భయపడుతున్నట్లు తెలుస్తోంది. అటువంటి పరిస్థితిలో వారిని గురించి ప్రశ్నలు వేస్తుంటే వారి సౌకర్యాలకు భంగం కల్గుతుందనే భయం ఎక్కువ అవుతుంది. ఈ విషయం ప్రభుత్వానికి తెలుసునా ? అయితే వారికి కావలసిన సౌకర్యాలను కలుగ జేసి సంతోష పెడదామా ?

THE HON. Dr. B. GOPALA REDDI :—అక్కడి వారు భయపడుతున్నారు. ఇక్కడి వారు భయపడుతున్నారు. ఇక్కడ వారు అక్కడికు పోయి seniority అంతా పోయి వారికంటే juniors అవుతున్నారు. వీరందరికీ కూడా నిష్పాక్షికంగా న్యాయం కలుగ జేయాలని ప్రభుత్వోద్దేశ్యం. వారిని పైకి తీసి వీరిని అట్లాగే విడిచి పెట్టాలనీ, లేక వీరినిపైకి తీసి వారిని క్రిందికి దించి వేయాలని లేదు.

SRI G. NARSIMHA MURTHY :—గౌ॥ సభ్యులు అడిగే ప్రశ్నలలో అక్కడి వారు, మనవారు అని ప్రస్తావిస్తుంటే మంత్రి గారు సమాధనం చెబుతున్నారు. అక్కడి వారు వేరు. మనం వేరు అని భావమా ? లేక అంతా ఒకరే అనే భావమా ?

THE HON. Dr. B. GOPALA REDDI —నవంబరు 1 వ తేదీ వరకు వాళ్ళు, మనము. ఆ తరువాత మనము.

SRI N. K. LINGAM :—హైద్రాబాదు లోని శాసన సభ్యులకు, ఇక్కడి శాసన సభ్యులకూ జీతాలలోనూ, T. A. లలోనూ వ్యత్యాసం వున్నది. అంతా కలిసిన తరువాత వారి scales ప్రకారం ఇస్తారా ? లేక ఇప్పుడు మనకు యిస్తున్న scales ప్రకారం ఇస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :—శ్రీ రాములు గారి ప్రశ్నకు సమాధానంగా ఈ విషయం చెప్పాను, మన Act prevail అవుతుంది. మన జీతాల ప్రకారమే యిస్తారు.

SRI K. SUBBA RAO :— గంగానదీ సంగమం కొంతకాలం తెల్లనీళ్లు, నల్లనీళ్లు కలసి ప్రవహించినట్లుగా ఇప్పుడు తెలంగాణా, ఆంధ్రులు ఏకమై కొంత కాలం సాగినతరువాత 5 ఏండ్ల లోపలనైనా అన్నింటినీ సరిచేస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :—ఈలోపల అన్నీ సరిపోయి అంతర్వాహినులుకూడా బయలుదేరుతాయి.

Ramapadasagar Project

320.

* 111 Q: SRI S. VEMAYYA :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state:

(a) whether the Government have taken a decision regarding the construction of the Ramapadasagar Project; and

(b) if so, the estimated cost of the said Project?

THE HON. SRI N. SANJEEVA REDDI:

(a) No.

(b) Does not arise.

Patavala Panchayat Board

321.

* 340 Q: SRI GANJI NAGESWARA RAO :—Will the Hon. the Minister for Revenue be pleased to state:

(a) whether the Minister received a representation, dated 21st January 1956 from the President, Patavala Panchayat Board (Kakinada taluk) requesting action on the village karnam for cutting unauthorizedly 21 trees on the canal Bund; and

(b) if so, the action taken thereon?

THE HON. SRI K. CHANDRAMOULI :—

(a) A representation dated 21-1-56 was received from the President, Panchayat Board, Patavala village, Kakinada Taluk, alleging that the Karnam of Patavala village got illicitly cut 12 trees on channel bund Poramboke, and requesting necessary action to be taken thereon.

(b) on enquiry it was found that the trees alleged to have been cut by the Karnam unauthorisedly were actually cut by one, Siddina Satyam and that the offence was later compounded at 1½ times the seigniorage rate which was collected from the offender.

SRI M. NAGI REDDI :—ఇంతవరకూ Revenue Department క్రింద వున్న చెరువులను పంచాయతీ బోర్డులకు యివ్వాలని వుంది. ఆచరణలో పంచాయతీ బోర్డులకు యివ్వడంలేదు. Revenue Department లో ఏ విధమైన పేచీలు లేకుండా పంచాయతీలు స్వాధీనం చేసుకోడానికి strict orders జారీ చేస్తారా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—మీరడిగిన ప్రశ్న దీనికి సంబంధం లేదు.

SRI G. NAGESWARA RAO :—ఆ గ్రామ కరణంగారు 21 చెట్లు కొట్టించినా రనేమాట నిజం. మంత్రిగారు ఇంకొకరిపేరు చెప్పుతున్నారు. మంత్రిగారు చెప్పినది యదార్థం కాదు. కాబట్టి యిప్పటికయినా సరైన enquiry జరుపుతారా ?

THE HON. SRI K. CHANDRAMOULI :— అది నిజంకాదనడానికి strong grounds ఉండాలి. Enquiry జరిగింది. కేసు పెట్టారు. Additional Sub-Magistrate గారు కేసు కొట్టేశారు. ఫలానావారు ఈ చెట్లు కొట్టేశారని తెలిసింది. వారిదగ్గరనుంచి ఎంతడబ్బు ప్రభుత్వానికి రావాలో అది వసూలు చేశారు. దీంట్లో కరణంగారికి సంబంధమేమీ లేదు.

SRI PILLALAMARRI VENKATESWARLU :— ఎవరు enquiry చేశారు ?

THE HON. SRI K. CHANDRAMOULI :— Assistant Manager of Kakinada conducted a detailed enquiry.

SRI S VEMAYYA :— 21 చెట్లు కొట్టేశారని మంత్రిగారు చెబుతున్నారు. వీటి value ఎంత ? ఎంతడబ్బు వస్తుంది.

THE HON. SRI K. CHANDRAMOULI :— 19 సీమచింత చెట్లు, 2 తుమ్మచెట్లు, రు 84-10-0 లు వచ్చినవి.

Foot-bridge work at Tatiparthi

322.
* 52 Q : SRI S. VEMAYYA :—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state the circumstances under which the Inspector-General of Local Administration directed the President, Panchayat Board, Tatiparthi village of Atmakur taluk in Nellore district, not to execute foot-bridge work which was scheduled to be finished under the Local Development Works by 31st March 1956, in his L. Dis. No. 4568 of 1956, dated 30th January 1956 ?

THE HON. SRI K. VENKATA RAO:—A petition was presented to the I. G. of L. A. by the Vice-President and some members of the Tatiparthi Panchayat Board, Atmakur Taluk, Nellore District, to the effect that the President of the Panchayat was executing the work without prior sanction of the Panchayat, and that of the Additional District Panchayat Officer. As similar complaints against presidents of Panchayats executing works without observing the prescribed formalities and misappropriating Panchayat funds had come to his notice previously, Inspector-General of Local Administration issued instructions to the President of Tatiparthi Panchayat Board not to execute works much less the work relating to the foot-bridge across the Nellore Tank supply Channel, without obtaining sanction of the Panchayat and approval of the Additional District Panchayat Officer.

తాడిపత్రి పంచాయతీ బోర్డువారు sanction లేకుండా కొన్నిపనులు చేయిస్తోందని Vice-President, మరికొంతమంది సభ్యులు కలిసి I. G. of Local Administration కు ఒక petition పెట్టారు. వాటికి Asst. Panchayat Officers ఆమోదం కావాలి. అట్టి ఆమోదంకూడా లేదు. Sanction లేకుండా పంచాయతీ ఫండును దుర్వినియోగం చేస్తున్నారని complaint రావడంవల్ల sanction లేకుండా అటువంటి పనులు చేయవద్దని Panchayat Board President కు I. G. of Local Administration వ్రాశారు. అందులోనూ foot bridge కట్టడం మానమని strict గా హుకుం జారీచేయబడింది.

SRI S. VEMAYYA:—ఇది పంచాయతీలో తీర్మానం pass అయిన తరువాత ప్రారంభించిన పని. ఏ basis ను ఆధారంగా ఆ పనిని ఆపుచేయమని Inspector General of Local Administration ఉత్తరువులు జారీచేశారు?

THE HON. SRI K. VENKATA RAO:—Sanction అయిందని ఇక్కడ చెప్పుతున్నారు. Sanction అవలేదని అక్కడి వారు complaint చేసినారు.

SRI M. NAGI REDDI:—Sanction కాలేదంటున్నారు. ఆ పని చేయడానికి, cotribution యివ్వడానికీ పంచాయితీ బోర్డులో తీర్మానం pass కాలేదా? లేక ప్రభుత్వం వారు Sanction యివ్వలేదా? అటువంటప్పుడు L. D. works క్రింద grant ఎట్లా sanction అయినది? అసలు application ఎట్లా పెట్టారు? తరువాత మళ్లీ ఎందుకు ఆపినారు?

THE HON. SRI K. VEKATA RAO:—పంచాయితీ బోర్డు వారు తీర్మానం pass అయినట్లు వ్రాస్తే ఆలస్యం లేకుండా పని ప్రారంభిస్తారు. పని జరుగుతుంది. కాని వారిలో వారు తగువులు పెట్టుకొని sanction లేకుండా దుర్వినియోగం చేస్తున్నారని కొంత మంది సభ్యులు, Vice-president కలిసి

petition పెట్టారు. అటువంటప్పుడు దానిని ప్రభుత్వంవారు ఆపి enquiry చేయక ఏమి చేయవలసి వుంటుంది ?

SRI G. YELLAMANDA REDDI :—పంచాయితీ బోర్డు sanction చేయలేదని మంత్రి గారు చెబుతున్నారు.

THE HON. SRI K. VENKATA RAO :—Vice-President, కొంత మంది సభ్యులు కలిసి అట్లా petition పెట్టారు.

SRI G. YELLAMANDA REDDI :—పంచాయితీ లోని మెజారిటీ సభ్యులు pass చేస్తే పంచాయితీ బోర్డు pass చేసినట్లవుతుంది. ఒకరో, యిద్దరో petition పెట్టినంత మాత్రాన అది పార్టీ నిర్ణయంగా తీసుకో వలసిన అవసరం లేదు. అసలు తీర్మానం pass అయినదా ? లేదా అనేది test చేసుకోవాలి. ఆ బాధ్యత ప్రభుత్వం మీద వున్నదికదా ?

THE HON. SRI K. VENKATA RAO :— Test చేసే లోపల పని ఎట్లా జరగనిస్తారు ? I. G. of Local Administration మదరాసులో వుంటారు. యల్లమందా రెడ్డిగారి వంటి responsible person, Vice-president, కొంతమంది members కలిసి అది meeting లో pass కాలేదని petition పెట్టారు. Addl. District Panchayat Board Officer వున్నారు. దీనికి వారి ఆమోదం కావాలి. అధమపక్షం అదికూడా లేదు: ఈ రెండూకూడా లేకపోవడంవల్ల తాత్కాలికంగా ఆపుచేశారు. అంతేకాని పని అసలు చేయవద్దని orders యివ్వలేదు. పని జరిగింది ; డబ్బుకూడాఖర్చుచేస్తున్నారు. High Court లో 3 writ petitions కూడావున్నాయి. District Court లో కూడా వున్నాయి.

House construction for Industrial Labourers

323.

* 528 Q : SRI M. NAGI REDDI : Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state :

(a) the number of houses which the Government propose to construct under Second Five-Year Plan in the localities where the Industrial Labourers are residing ;

(b) the names of the towns and the number of houses that are proposed to be constructed in those towns ; and

(c) the number of houses for Industrial Labourers that are now under construction at Vijayavada ?

THE HON. SRI G. LATCHANNA :

(a) 1478.

(b)	Vijayavada	...	300
	Adoni	...	300
	Gudur	...	100
	Guntur	...	300
	Rajahmundry	...	200
	Eluru	...	100
	Guntakal	...	100
	Kalahasti	...	78
		Total	1478

(c) 100.

(a) 1478

(b)	విజయవాడ	300
	ఆదోని	100
	గుంటూరు	300
	రాజమండ్రి	200
	ఏలూరు	100
	గుంతకల్లు	100
	కాళహస్తి	78
	మొత్తం	1478

(c) 100

SRI M. NAGI REDDI :— ఇప్పుడున్న Industrial Labour దగ్గర నుంచి అద్దెలు ఎట్లా వసూలుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది ?

THE HON. SRI G. LATCHANNA :— 10 రూ.ల చొప్పున వసూలు చేస్తారు.

SRI M. NAGI REDDI :— Common గా అందరికీ 10 రూ॥లు వుంటుందా లేక జీతాలలోని హెచ్చుతగ్గులను బట్టి ఉంటుందా ?

THE HON. SRI G. LATCHANNA :— 10 రూ॥లు single tenant కు వుంటుంది.

SRI A. KALESWARA RAO :— అన్నిచోట్లకంటె విజయవాడలో ఎక్కువ factories వున్నాయి. అక్కడ 100 buildings కట్టారు. అవి సరిపో

తాయా ? అక్కడ Industrial Labour చాలామంది వున్నారు. ఈ విషయంలో ప్రభుత్వవారు తమ అభిప్రాయాన్ని మార్చుకుంటారా ?

THE HON. SRI G. LATCHANNA :— ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో sanction అయినవి 1478. ఇది కార్మిక సమస్యా పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం. దానిని మనం వివిధ కేంద్రాలలో పంచుకోవాలి. కేంద్ర ప్రభుత్వంవారు పునఃపరిశీలనచేసి అదనపు గ్రాంటు యిస్తే మనం ఆలోచించడానికి అవకాశం వుంటుంది.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— Capital గా ఖర్చు అయినదానిమీద percentage గా వసూలు చేస్తారా, లేకపోతే, వాళ్ళ జీతాన్ని బట్టి చేస్తారా ?

THE HON. SRI G. LATCHANNA :— ఒక single tenament కు 2,700 రూపాయలు అవుతుంది. దాని తాలూకు loan repayment చేయడానికి కనీసం పదిరూపాయలు rent ఉండాలని నిశ్చయింపబడింది.

SRI PRAGADA KOTAIAH :— ఈ ఇళ్లు యజమానులే కట్టాలి అనడంవల్లనే ఎవరూ ముందుకు రావడంలేదు. మొదటి పంచవర్షప్రణాళికలో కూడా అనుకొన్నన్ని ఇళ్లు నిర్మాణం చేయడానికి వీలులేకపోయింది. అందువల్ల ఈ labourers కు ఏవైన సహకార సంఘాలు నిర్మాణంచేసి వారు పెట్టుకోవలసిన భాగముకూడా వారికి అప్పుగా ఇప్పించి వాటినిర్మాణము పూర్తి అయ్యేదానికి ప్రత్యేకమైనటువంటి అవకాశ మేదైనా ప్రభుత్వం కల్పిస్తుందా ?

THE HON. SRI G. LATCHANNA :— ఇది రెండవప్రశ్నలో ఒక భాగముగా ఉన్నది. ఇప్పుడు చెప్పుతున్నది ప్రభుత్వము నిర్మిస్తున్న విధానము గురించి, Private ఆసాములు మన రాష్ట్రములో కొన్ని కట్టారు. అది మన ప్రభుత్వానికి ఏమి సంబంధంలేదు. కేంద్రప్రభుత్వానికి వారు దరఖాస్తు పెట్టుకొని చేసుకొంటారు. ఇది మన ప్రభుత్వమే నిర్మించడానికి సంబంధించిన వివరాలు.

Co-operative House Building Societies.

324.

* 529 Q: SRI M. NAGI REDDI :—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state:

(a) whether the Government propose to form Co-operative House Building Societies among Labourers; and

(b) if so, what are the details of that Scheme?

THE HON. SRI G. LATCHANNA :—

(a) Yes, Sir.

(b) A statement * is placed on the Table of the House.

ఒక వేళ నాగిరెడ్డిగారే ఒక ఇల్లు ప్రభుత్వము తరఫున పుచ్చుకొంటె, దానిని నాగిరెడ్డిగారె మరొకరికి ఇవ్వకూడదు. ఏవ్యక్తి అయితే ఆ యింట్లో ప్రవేశిస్తారో ఆయనే మరొకరికి ఇవ్వకూడదు. ఇదే ఆ last sentence యొక్క అర్థము.

SRI M. NAGI REDDI :— ఇవి Co-operative basis మీద కట్టేటటువంటి ఇళ్లు అనేది కన్పడుతున్నది. అందులో 25 percent industrial labour పెట్టుకోవాలి అనేది కూడా ఉన్నది. అట్లాంటప్పుడు subletting అనేది ఆ worker ఉండే దానికే అవుతుంది. అందులో 25 percent పెట్టుకొంటున్నారుకూడాను. తరువాత 25 percent పెట్టుకొంటున్నప్పుడు subletting అనే సమస్య లేదుకదా!

THE HON. SRI G. LATCHANNA :— ఏ worker అయితే co-operative society member గా ఉంటూ ఇల్లు కట్టుకొనేదానికి ప్రయత్నిస్తాడో, ఆ worker నాలుగవభాగము చెల్లిస్తూ, మరొకరికి ఆ ఇల్లు ఇవ్వకూడదు.

SRI PRAGADA KOTAIAH :— ఈ ప్రణాళిక ప్రకారము మొత్తము అయ్యేటటువంటి ఖర్చులో 50 వంతులు loan గాను 25 వంతులు subsidy గాను ఇస్తున్నారు. మిగతా 25 percent కూడా labourers సరాసరి తెచ్చిపెట్టుకొనేదానికి అవకాశము లేనప్పుడు, ఏదైనా long term loan Co-operative Central Bank నుంచి ఇప్పించేదానికి ప్రభుత్వము పూనుకొంటుందా ?

THE HON. SRI G. LATCHANNA :— ఆ సమస్య ఈ ప్రశ్నకు ఏమి సంబంధంలేదు.

SRI S. VEMAYYA :— ఇక్కడ Table మీద పెట్టినటువంటి statement లో ఒక industrial labour ను గురించే చెప్పబడింది. Agricultural labour కు కూడా ఈ scheme వర్తింపబడుతుందా? వర్తించకుంటే, దానికికూడా వర్తించుటకు ప్రభుత్వము పూనుకొంటుందా ?

THE HON. SRI G. LATCHANNA :— వాటికి ప్రత్యేకంగా వేరే schemes ఉన్నాయి. Co-operative Department వారు, Local Self Government వారు, Social Welfare Department వారు ఈ scheme ను finalise చేస్తున్నారు. Full loan schemes కొన్ని ఉన్నాయి. మన రాష్ట్రానికి ఈ ఏడాది 80 లక్షల

* Vide appendix I at page 403 infra.

రూపాయలు కేంద్ర ప్రభుత్వమువారు full loan ఇవ్వడానికి Schemes తయారు చేసి పంపించవలసిందని మన ప్రభుత్వాన్ని కోరి ఉన్నది. ఇప్పుడు నేను చెప్పిన మూడు Departments వారు ఆ schemes ను తయారు చేస్తున్నారు.

SRI PRAGADA KOTAIAH :— ఇక్కడ స్పష్టంగా చెప్పారండి. "Under the subsidised industrial housing scheme, the Government of India grant 50 percent loan and 25 percent to the co-operative societies composed of industrial workers" అని అన్నారు. అంటే మిగతా 25 percent వారంతటవారే సేకరించుకోవడం సాధ్యంకాదు కాబట్టి Co-operative Central Bank నుంచి గాని, తదితరంగా గాని long term loan ఇప్పించడానికి ప్రయత్నం చేస్తారా ?

THE HON. SRI G. LATCHANNA :— ఈ స్కీములో ఉన్నటువంటి విధానాన్ని గురించి మేము చెప్పగలము. గాని ఇందులో లేనటువంటిదాన్ని గురించి చెప్పడానికి ఇండియాగవర్నమెంటువారు మరల పునరాలోచనచెయ్యాలి. మిగతా 25 percent Society భరించుకోవాలనేదే దాని ఉద్దేశము.

SRI M. NAGI REDDI :— Industrial labourers ఈ ఇళ్ళను మేమే స్వంతంగా కట్టుకొంటామంటె దానికి అవకాశం యిస్తారా ? Contractors కు ఇవ్వడంవల్ల సరిగా కట్టకపోవడం జరుగుతోంది. ఇప్పుడు private గా గనుక co-operative building society లో ఉంటే అందులో వాళ్లకు ఎట్లా యిస్తున్నారో, అట్లాగే వీటికి యిస్తే, వాళ్లు కొంత శ్రమ తీసుకొని ఈ 25 percent కొంత సరిజేసుకోవచ్చు గనుక ఆ విధంగా యిస్తారా ?

THE HON. SRI G. LATCHANNA :— వారు ఏర్పాటుచేసుకొన్న Society యొక్క Directors ఏదైనా నిర్ణయంచేస్తే Registrar గారు ఈ విషయాన్ని పరిశీలించవలసియుంటుంది.

District Board Advisory Councils.

326.

*270 Q: SRI V. VISWESWARA RAO :—Will the Hon. the Minister for Local Administration and Prohibition be pleased to state:

(a) whether there are any prescribed rules for constituting the District Board Advisory Councils; and

(b) if so, what are they?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—

(a) The answer is in the negative, Sir, though certain principles are observed in constituting the Advisory Committees.

(b) Does not arise.

[28th September 1956

SRI N. K. LINGAM:— Advisory Councils లో ఆజిల్లాకు చెందని వారిని, ఉద్యోగస్థుల భార్యలను సభ్యులుగా వేసుకోడానికి చట్టమేమైనా ఉన్నదా?

THE HON. SRI A. B. NAGESWARA RAO:— ఏ జి ల్లా వా రి ని ఆ జిల్లాదాంట్లో వేస్తారు.

SRI P. GUNNAYYA:— ఈ జిల్లాబోర్డు Advisory కమిటీలు డిసెంబరు 10వ తారీఖు వరకు వుంటాయని అప్పుడు అనుకొన్నాము, కాని రేపు విశాలాంధ్ర వస్తే, కొత్త Advisory కమిటీలు ఏర్పాటుచేస్తారా లేక యిప్పుడున్న వే ఉంటాయా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO:— ప్రస్తుతము ఉన్న కమిటీలు 1956, డిసెంబరు 10వ తారీఖు వరకే ఉంటాయి.

SRI P. NARASIMHAPPA RAO:— ఈ క మి టీ లు ఏర్పరచడంలో గవర్నమెంటుకు ఏదైనా rules వున్నవా లేక వారికి యిష్టం వచ్చినవారిని చేర్చుకోవచ్చునా?

THE HON. SRI A. B. NAGESWARA RAO:— Rules ఏమీ లేవని నేను మొట్టమొదటే జవాబు చెప్పాను. కొన్ని principles మాత్రం adopt చేస్తున్నాము. వాటిప్రకారము, ఒకస్త్రీ, ఒకహరిజన్, ముగ్గురు పంచాయితీబోర్డు ప్రసిడెంట్లు, ఇదివరకు జిల్లాబోర్డు ప్రసిడెంట్లుగా ఉన్నవారందరు వుండాలనుకొన్నాము.

SRI N. K. LINGAM:— మంత్రిగారు లేరని చెప్పుతున్నారు. కర్నూలు జిల్లాలో అటువంటి కేసులు ఉన్నాయి. అవి వారికి తెలుసునాయని అడుగుతున్నాను.

THE HON. SRI A. B. NAGESWARA RAO:— నాకు తెలియదండి.

SRI P. NARASIMHAPPA RAO:— ఇప్పుడు, ఆప్రకారంగా అయితే మీరు orders వేసేసరికి, పంచాయతీబోర్డులో లేనివారని కొంతమందిని వేశారు. అటువంటివారు వు ం టూ వు ం డ గా M. L. A. లను కొంతమందిని వేశారు ఆసెక్షన్ వీరిసెక్షనా లేక ఇదివరకు Cabinet లో పెట్టుకొన్నటువంటి సెక్షనే ఉన్నదా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO:— Cabinet లో పెట్టినటువంటి సెక్షనే యిది.

28th September 1956]

SRI P. SREERAMULU:— ఈ జిల్లాబోర్డుకు సలహా సంఘాలు నియమిస్తూ, ఈ సలహాసంఘాలు చేసినటువంటి తీర్మానాలను విధిగా ఖాతరు చేయవలసినటువంటి అవసరంలేదని కొన్ని సందర్భాలలో Special officers కు ఉత్తరువులు జారీ చేసినమాట నిజమేనా? ఆవిధంగా చేసినట్లయితే, ఈ సలహా సంఘాలను అవమాన పరచినట్లు కాదా?

THE HON. SRI A. B. NAGESWARA RAO :— వాటిని అవమాన పరచడమేమీ లేదు. ఈ విషయాన్నిగురించి Special Officers గా ఉన్నటువంటి జిల్లా కలెక్టర్లకు తాకీదులు పంపబడ్డాయి. అందులో అన్ని వివరాలు వ్రాశాము. జిల్లాబోర్డుయొక్క తీర్మానాలను ఏవిధంగాఅయితే అమలు పరుస్తారో అలాగే యీ Advisory Council యొక్క తీర్మానాలను అమలుపరచ వలసినదనిన్నీ, ఆర్థికంగాగాని లేక యితర కారణాలవల్లగాని అమలుపరచలేకపోతేతప్ప, తక్కిన అన్నింటినీకూడ జిల్లాబోర్డుల తీర్మానాలకు ఎంత weight ఇస్తారో వీటికికూడా అంత weight యివ్వాలని వారికి తాకీదులు పంపబడ్డాయి.

SRI N. P. CHENGALRAYA NAIDU :—అధ్యక్షా,మనప్రభుత్వము Special Officers కు అన్ని విషయాలుకూడ యీ Advisory Committee ముందు పెట్టవలసిన పని లేదని వుత్తరువు యిచ్చిందా? అంతేకాకుండా, వీరుయిచ్చిన advice అంతాకూడా తీసుకోవలసిన పనిలేదని Special Officers కు వుత్తరువులు ఇచ్చినట్లు నాకు నమ్మకంగా తెలుసును. ఇది కాదు అన్నట్లయితే, వారికిచ్చిన వుత్తరువులు యిక్కడ సభవారిముందు పెడతారా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :— వారికి సలహా పూర్వకంగా యీ Advisory Councils ఏర్పాటు చేశారు. వీటినిగురించి Special Officers యిచ్చిన instructions చెప్పుతున్నాను. ఈ Advisory Council యిచ్చిన తీర్మానాలను వీటి proceedings ను ఒక Minutes book లో కాపీచేసి ఆ proceedings అంతా గవర్నమెంటుకు పంపించాలని, ఒకవేళ గనుక ఆ Special Officers వీటినిగనుక ఏకారణాలవల్లనైనా అమలుపరచలేకపోయినట్లయితే వారికి తెలియజేయవలసిందని, ప్రభుత్వము దానిపైన సూచనలు యిస్తుందని తరువాత local administration reports బడ్జెట్‌లో కాకుండా, ఆ Special Officer యొక్క అభిప్రాయములలో రహస్యం కానివి అన్నీకూడ ఆ కమిటీముందు పెట్టవలసిందని తాకీదులు యివ్వబడినాయి.

SRI A. KALESWARA RAO :—Advisory Councils చేసే తీర్మానాలన్నీ అమలుజరిపేది Special Officer అయినప్పుడు, వారిదగ్గర ఉండే Personal

Assistants యిదివరకు Deputy Collector rank లో కొంచెము high level లో ఉండేవారు. ఇప్పుడు P. As. గా యీ పాత bandicoots సెక్రటరీలను తీసుకునివచ్చి పెట్టడమువల్ల, corruption, communalism adopt చేస్తూ పరిపాలన అంతా low level లో జరుగుతుందని ప్రభుత్వానికి తెలుసునా? అలాంటి వారు ఉంటే పరిపాలన సక్రమంగా జరగదని ప్రభుత్వానికి తెలుసునా?

THE HON. SRI A. B. NAGESWARA RAO:— Advisory Councils వచ్చినతరువాత ఈ Secretaries P. As గా రాలేదు. వారు అదివరకే వున్నారు. Councils చేసే తీర్మానాలన్నీ అమలు జరిపేది సెక్రటరీలుగావున్న P. As కాదు. అవి అమలుజరిపేది Special Officers.

Mr. SPEAKER:—The term "పాత bandicoot" is not a proper term.

SRI M. NAGI REDDI:— అధ్యక్షా, మంత్రిగారు సమాధానమిస్తూ "confidential" అంటే రహస్యమైన విషయాలు తప్ప తక్కినవిమాత్రమే Advisory Councils ముందు పెట్టుతామని అన్నారు. అలాంటప్పుడు రహస్యమైనవి ఏమిటో, కానివి ఏమిటో చెప్పి, ఏ ఏ విషయాలు Advisory Council ముందుకురావో తెలియజేస్తారా?

THE HON. SRI A. B. NAGESWARA RAO:— రహస్యమైన subjects అంటే, Special Officer గారి అభిప్రాయములో రహస్యమైనవి అన్న మాట. ఏ ఏ subjects రహస్యమైనవో వారికే తెలుసును.

SRI N. P. CHENGALRAYA NAIDU:—అధ్యక్షా, మంత్రిగారు వుత్తరువులు పంపించామని అన్నారు. ఆ వుత్తరువులను యిక్కడ సభముందు పెట్టమని కోరియున్నాను. దానికి మంత్రిగారు సమాధానమివ్వలేదు. Subjects అన్నీ కూడ Advisory Council ముందు పెట్టవలసిన అవసరములేదని ఉత్తరువులు యిచ్చారని నేను నమ్మకముగా చెబుతున్నాను. ఆ విధముగా యివ్వలేదని మంత్రిగారు ఖండితముగా చెప్పగలరా?

THE HON. SRI A. B. NAGESWARA RAO:—ఆ ఆర్డరులో యీ విధముగా వున్నది. చదువుతున్నాను వినండి.

"All those subjects which are not confidential may be placed before the District Board Advisory Council in addition to budjet and administration report, if the Special Officers have no objecion." అని ఉంది.

SRI K. SUBBA RAO:—అధ్యక్షా, సలహా సంఘాలు ఏర్పాటు చేసిన తరువాత, అందులోని సభ్యులు Special Officers యందు అగౌరవముగా ప్రవ

రిస్తున్నారని అనుకుంటున్నారు గనుక యిప్పటికైనా యీ సంఘాలలోనుంచి ఒకరిని అధ్యక్షునిగా ఏర్పాటుచేస్తూ పరిపాలన సాగించటానికి మంత్రిగారు యిప్పటికైనా ఆలోచన చేస్తారా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :— అలాంటి ఆలోచన ప్రస్తుతానికి లేదు. Merger అయిన తరువాత ప్రభుత్వము ఆలోచిస్తుంది.

Free permits to collect green manure from forests.

327
* 574 Q: SRI M. NAGI REDDI :—Will the Hon. the Minister, for Agriculture be pleased to state whether the Government have decided to issue free of fees to collect green manure from forests?

THE HON. SRI K. OBULA REDDI :—No sir. But, in the interests of the Grow More Food Campaign the Government have been granting year after the concession of free removal of green manure from the special green manure coupes laid out by the Forest Department in the proximity of villages.

లేదండి. అధికాహారోత్పత్తి దృష్ట్యా, గ్రామాల సమీపములో ఉన్న అటవీ శాఖవారి చేత కేటాయించబడిన పచ్చి ఎరువు కూపులనుండి ఎరువులను తెచ్చుకోటానికి అక్కడక్కడ ప్రభుత్వము సౌకర్యము కలుగ జేసింది.

SRI M. NAGI REDDI :—అడవులకు సమీపములో ఉన్న చోట్లలో పచ్చి ఎరువు ఉంటుంది, అది అడవులకు నష్ట పరిచేది గాని, అడ్డము వచ్చేది కాని కాదు. అవిగూడ చిన్న చిన్న చెట్లు. అంటే దుండిగ, తంగేడు మొదలైనవే. అలాంటి చిన్న చెట్లు తెచ్చుకుంటారు. ఎరువులను వృద్ధి చేయాలని ప్రభుత్వము వారు అనుకుంటున్నప్పుడు, అలాంటి ఎరువులనైనా తెచ్చుకోటానికి ప్రభుత్వము సౌకర్యము కలుగజేస్తుందా ?

THE HON. SRI K. OBULA REDDI :—అలాంటి సౌకర్యము కలుగజేసిందనే చెప్పాను.

Mr. SPEAKER :—That question has already been answered. Perhaps you have not followed it, Mr. Nagi Reddi.

SRI D. KONDAYYA CHOWDARY :—పచ్చి ఎరువులు అమ్మకము వల్ల గాని, దీనికి permits యివ్వడము వల్ల గాని, ప్రభుత్వానికి ఆదాయము ఎంత వస్తున్నది ?

THE HON. SRI K. OBULA REDDI :—ప్రత్యేక ప్రశ్న వేస్తే, చెప్పగలను.

[28th September 1956

SRI G. RAMI REDDI :— అధ్యక్షా, పచ్చి ఎరువుల కొరకు permits తీసుకునే విషయములో యింతవరకూ గ్రామాధికార్ల వద్దనుంచి, యీ రైతుకు యింత భూమి ఉన్నది, యిన్ని ఎకరాలు సాగవుతున్నది, యీయనకు యిన్నిబండ్ల ఎరువు కావాల్సిఉంటుంది అనే విధముగా ఒక సర్టిఫికేటు తీసుకుని, రేంజరువద్దకు పోయి పర్మిట్లుసంపాదించటానికి చాలా కాలహరణము, ధనవ్యయము అగుచున్నది. ఆ విధంగా కాకుండా ఒకేసారి నేరుగా రేంజరువద్ద పర్మిట్లు తెచ్చుకునేటట్లు ఉత్తరువులు యిస్తారా?

THE HON. SRI K. OBULA REDDI :— భూ విస్తీర్ణమును బట్టి పచ్చి ఎరువులు తెచ్చుకోవాలి అనే నిబంధన ఏమీలేదు. ఒక్కొక్క బండి ఎరువుకు యింత అని ఫీజుకట్టే ఏర్పాటు చేశాము. ఆ విధంగా ఫీజుకట్టువారికి ప్రత్యేకంగా చేసిన ఎరువు కూపులనుంచి ఎంతైనా విచ్చలవిడిగా తెచ్చుకోవచ్చు.

SRI V. VISWESWARA RAO :— ఫీజు వల్ల ఎక్కువ ఆదాయము రావడములేదని మంత్రిగారికి తెలుసుననుకుంటాను. అలాంటప్పుడు యీ కొద్ది fees కొరకు రైతులకు ఒత్తిడి చేయకుండా, fees లేకుండా ఎరువులు తెచ్చుకునే సౌకర్యము కలుగజేస్తారా?

THE HON. SRI K. OBULA REDDI :—రైతులు 0-4-0, 0-8-0, 0-12-0 fees కట్టవలసివస్తే, అది అంత పెద్దభారము, నష్టము కాదని ప్రభుత్వానికి తెలుసును.

SRI C. VENKATA SURYANARAYANA RAJU :— ఇదివరకు జమీందారీ పరియాలుగా ఉన్నప్పుడు యీ ఎరువులు ఉచితముగా తెచ్చుకోనిచ్చేవారు. ఇప్పుడు ఆ పరియాలు అన్నీ ప్రభుత్వ స్వాధీనములోకి వచ్చినప్పటికినీ, అక్కడ యథాప్రకారముగా ఫీజు లేకుండా తెచ్చుకోనిచ్చే ఏర్పాటు చేస్తారా?

TEE HON. SRI K. OBULA REDDI :— పూర్వము జమీందార్ల హయాములో పచ్చి ఎరువులు ఉచితముగా తెచ్చుకుంటే, ఉండవచ్చు. కాని ఆ ప్రాంతాలన్నీ యిప్పుడు రైతువారీ పరియాలు అయినవికనుక రైతువారీ నిబంధనలు వాటికి అన్వయింపజేస్తున్నాము గనుక, ఫీజు యివ్వక తప్పదు.

SRI PRAGADA KOTAYYA :— పచ్చి ఎరువుతో బాటు కట్టెలు కొట్టుకొనిపోయే సందర్భాలు కూడ ఉన్నవని ప్రభుత్వము గుర్తించిందా?

(No answer)

SRI M. NAGI REDDI :— రైతులు బండికి రూపాయి, అర్థరూపాయి యివ్వాలని అంటున్నారు. బాగానే ఉన్నది. అసలు యీ ఫీజు చెల్లించుకునేటప్పటి

కంటే, పర్మిట్లుతెచ్చుకునేటప్పుడే ఎక్కువగా బాధపడుతున్నారు. పైగా ఆ రేంజరు ఎక్కడో దూరములో ఉంటాడు. పైగా పోవటానికి, రావటానికి ఖర్చులు అవుతున్నవి. ఇదిగాక ఫీజువల్ల ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయము కూడా లేదుగనుక, యీ యిబ్బందులు పడడము, ఎక్కువ ఆదాయము లేకపోవడము, వీటి అన్నింటి కంటే యీ ఎరువులు ఉచితముగానే తెచ్చుకోనివ్వకూడదా ?

THE HON. SRI K. OBULA REDDI :— ఆ విషయము ఆలోచిస్తామండి.

SRI S. VEMAYYA :— పచ్చి ఎరువుల కోసము పర్మిట్లు యిచ్చే విధానములో, అవి ధరకు గాని, free గా గాని యివ్వటానికి ఒక్కొక్కరికి యింతే ఎరువు అనేది ఏమైనా limit ఉన్నదా ? పర్మిట్లు యిచ్చినవారికే ఎరువులు, లేని వారికి లేవు అనే విధానము ఏదైనా ఉన్నదా ?

THE HON. SRI K. OBULA REDDI :— అలాంటిది ఏమీ లేదు. నిర్నిబంధముగా అందరూ తెచ్చుకోవచ్చు.

Accommodation in Hyderabad for Government Offices.

328.

* 433 Q: SRI M. NAGI REDDI :—Will the Hon. the Chief Minister be pleased to state :

(a) the extent of accommodation available in Hyderabad for the Government Offices of the Andhra Pradesh; and

(b) where will the offices for which accommodation is not available in Hyderabad be located ?

THE HON. Dr. B. GOPALA REDDI :—

(a) Full details of the accommodation available at Hyderabad for the Government Offices of the reorganised Andhra State are not available. Steps are being taken to obtain the necessary information from the Government of Hyderabad.

(b) The matter is under the consideration of the Government.

SRI B. SANKARAIAH :—మొట్టమొదట కర్నూలు నుంచి అన్ని ఆఫీసులున్నూ హైదరాబాదు పోతాయని, అందరూ కూడా వెళ్ళుతారని పత్రికలలో పడ్డది. కాని యిటీవల అక్కడ హైదరాబాదులో ప్రభుత్వ సిబ్బంది కందరికీ తగినంత accommodation లేదనిన్నీ, అందువల్ల కొన్ని ఆఫీసులు పోవు అని ప్రకటించారు ఆ విధంగా కాకుండా ఆఫీసులన్నీ యిక్కడి నుంచి హైదరాబాదుకు వెంటనే తరలించటానికి, అందరికీ accommodation కలుగ చేయటానికి ప్రభుత్వము తగిన చర్య తీసుకుంటుందా ?

[28th September 1956

THE HON. Dr. B. GOPALA REDDI :—అందరికీ accommodation కలిగించటానికి కావలసిన ప్రయత్నము అంతా చేస్తున్నాము. అక్కడ వెళ్ళే వారికందరికీ accommodation ఎకవాతే చేయవలసిన ఎని యేమిటో గౌరవ సభ్యులే సూచించమని అంటున్నాను.

SRI D. KONDAIAH CHOWDARY :— శాసన సభ్యులకు వసతి సౌకర్యాలు కలిగించటానికి ఏ రకమైన ధోరణి ప్రభుత్వము అవలంభిస్తున్నారు ? వారు వసతులు కావాలంటే ఏ రకమైన application లు పెట్టుకోవాలి ? ఇంకను ప్రత్యేక సౌకర్యాలను కావాలంటు, కలుగజేస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :—శాసన సభ్యులకు పర్మనెంటుగా ఒక హాస్టలు కట్టించాలని ఒక నిర్ణయానికి ప్రభుత్వము వచ్చింది. తాత్కాలికంగా బంగళా ఏదైనతీసుకుని, అందులో నూరు మందికో, నూటయాభై మందికో వసతిసౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తున్నది.(Interruption) పర్మనెంటు హాస్టలు ఏర్పాటు చేసేటప్పుడు అందులో కొన్ని cottages, out-houses కొన్ని, single rooms కొన్ని ఉంటాయి. కాని అవి యిప్పుడే available గా వుండవు. అవి అన్నీ కలుగ జేయుటానికి సుమారు ఒక సంవత్సరము పట్టవచ్చు. ఈ లోపల ఒక బంగళా తీసుకుని అందులో నూరు మందికో నూట యాభై మందికో ఒక హాస్టలు మాదిరి ఏర్పాటు చేయాలని అనుకుంటున్నాము.

SRI A. KALESWARA RAO :—ఈ కార్యాలయాల headquarters తీసివేసి ఎక్కడైతే పెట్టుతున్నారో అక్కడ చూపబోయే దర్జాయీ కర్నూలులో గూడ కొన్ని కార్యాలయాలను ఏర్పాటుచేసి, దాని దర్జా కాపాడాలని యీమధ్య పత్రికలలో పడ్డది. ఆ విషయములో ప్రభుత్వము ఏదైనా ఒక నిర్ణయానికి వచ్చిందా ? లేక యింకా నిర్ణయము తీసుకోబోతున్నారా ? కర్నూలులో కూడా కొన్ని ఆఫీసులు ఉంచి, దానికి మర్యాద ఉండేటట్లు ఏదైనా చూస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :—కర్నూలు దర్జాను కాపాడటానికై, యిక్కడ కర్నూలులోనే కొన్ని ప్రత్యేక ఏర్పాటు జరగబోతున్నది. కర్నూలులో Medical College వగైరాలు ఏర్పాటు చేస్తున్నాము. ఇవిగాక అక్కడ హైదరాబాదులో accommodation ఏమాత్రము ఉంటుందో చూచుకుని దానినిబట్టి, యిక్కడ కొన్ని ఆఫీసులు పెట్టటానికి ఏర్పాటు చేయవలసి వుంటుంది. వీలుఅయినంత మట్టుకు అన్ని ఆఫీసులుకూ హైదరాబాదుకే తరలించాలని ప్రభుత్వము ఉద్దేశిస్తున్నది.

SRI N. C. SESHADRI :—Accommodation విషయములో యింకా పూర్తి నిర్ణయానికి ప్రభుత్వము రాలేదని మంత్రిగారు చెబుతున్నారు. పోనీ, క

సము మద్రాసులో ఉన్న అన్ని ఆఫీసులున్నూ అక్కడినుంచి మన రాష్ట్రము లోనికి తరలించటానికి ఏదైనా నిర్ణయానికి ప్రభుత్వము వచ్చిందా ? మద్రాసు ఆఫీసులన్నీ హైదరాబాదుకో, కర్నూలుకో తరలించటానికి ప్రభుత్వము ఏదైనా నిర్ణయానికి వచ్చిందా ?

THE HON. Dr. B. GOPALA REDDI :—ఈ ఆఫీసులన్నింటి విషయములో piecemeal గా కాకుండా ఒకేసారి నిర్ణయముచేస్తే మంచిదని అనుకున్నాము. హైదరాబాదులో ఎంతెంత accommodation దొరుకుతుందో యిప్పుడిప్పుడే తెలుస్తున్నది. అదికూడా final గా రేపు 30 వ తేదీన కాబోయే సమావేశములో తెలుస్తుందని అనుకుంటున్నాము. మద్రాసులోని ఆఫీసులన్నీ ఒకేసారి హైదరాబాదుకే తీసుకొని పోవడమా, లేకపోతే intermediary గా యిక్కడ కర్నూలుకు ఒక shift, కర్నూలు నుంచి హైదరాబాదుకు మరొక shift చేయించడమా అనే విషయము సాధ్యమైనంత త్వరలో నిర్ణయించగలమని అనుకుంటున్నాము.

SRI N. K. LINGAM:— హైదరాబాదులో accommodation లేదని అనుకుంటున్నారు. ఇప్పటివరకు మద్రాసులోఉన్న ఆఫీసుల కొరకు ఎంతోడబ్బు అద్దెలక్రింద ఖర్చు చేస్తున్నాము కాబట్టి యిక్కడ కర్నూలునుంచి Secretariat Offices అన్ని వెళ్ళిపోయినప్పుడు, రేపు నవంబరు ఒకటవ తేదీకే అవిఅన్నీ యిక్కడ కర్నూలులో accommodation ఉంటుంది గనుక, యిక్కడికి తరలించటానికి ప్రయత్నిస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI:— కర్నూలుకు Secretariat Offices అన్నీ Shift చేసినప్పుడు, యిక్కడ District Offices అన్నీ కొన్ని నంద్యాలకు, కొన్ని బనగానపల్లికి, కొన్ని ద్రోణాచలముకు మార్చిఉన్నాము. అవి అన్నియు యిక్కడకు మరల తీసుకుని రావటానికి first priority యివ్వాలి. ఇది గాక Medical College ఒకటి ఏర్పాటు చేస్తున్నాము. వీటి అన్నింటికి accommodation కావలసి ఉంటుంది. District Offices అన్నీ యిక్కడికి వచ్చిన తరువాత యింకా accommodation ఉంటే, అటుపిమ్మట మద్రాసు ఆఫీసులు ఏర్పాటు చేయాల్సిందే. అందువల్ల మద్రాసు ఆఫీసులు అన్నీ కర్నూలుకే మార్చటానికి వీలు ఉండదనుకుంటాను. Accommodation ఉంటుందో ఉండదో చూచుకునిగాని, వీటిని ఏర్పాటు చేయటానికి వీలుండదు.

SRI N. VENKIAH:— ఆఫీసులు అన్నింటికి తగినంత అవకాశములేదు. సభ్యులు కొన్నిసూచనలు ఇవ్వాలని కోరారు. హైకోర్టును హైదరాబాదుకు మార్చినపుడు ఇళ్ళు సిబ్బందికి చూపించవలసి ఉంటుంది. కాబట్టి తాత్కాలికముగా

హైకోర్టును గుంటూరులోనే ఉంచి తరువాత అవకాశము ఉన్నప్పుడు మార్చ డానికి ప్రయత్నం చేస్తారా?

THE HON. Dr. B. GOPALA REDDI:— అటువంటి ప్రయత్నం ఇప్పుడు ఏమీ ప్రభుత్వ ఆలోచనలో లేదు.

SRI M. NAGI REDDI :— అధ్యక్షా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వములు కూడా మనముందుకు తగినట్లుగా హైకోర్టును హైదరాబాదుకు తరలించాలని తీర్మానము చేసినారు. అది నిశ్చయము అయినది కాబట్టి అక్కడ హైకోర్టు బిల్డింగ్సు ఖాళీఅగుతవి కాబట్టి నవంబరు ఒకటినుంచి మద్రాసులో ఆఫీసులను తర లించడానికి ప్రయత్నం చేస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :— ఆఫీసు accommodation ఉంది. హైదరాబాదులో సిబ్బందికి 4, 5 వేలమందికి residential accommodation కావలసి ఉన్నది. ఆఫీసులకు ఏమాత్రం ఇబ్బంది లేదు. ఇవన్నీ సమగ్రంగా ఆలోచించాము.

SRI R. B. RAMAKRISHNA RAJU :— హైకోర్టుగాని, ఇతర గవర్నమెంటు డిపార్టుమెంటులుగాని ఒకచోటఉండవలెనని ప్రభుత్వ అభిప్రాయమా, లేకుంటే అక్కడ, అక్కడ ఉండడము ప్రభుత్వ అభిప్రాయమా ?

THE HON Dr. B. GOPALA REDDI :— ఒకచోట ఉండవలెననే ఉద్దేశముగాని వికేన్ద్రీకృతం చెయ్యడం ఉద్దేశంకాదు.

SRI P. VENKATASUBBAYYA :— ముఖ్యపట్టణం హైదరాబాదుకు పోయినతరువాత కర్నూలుఇళ్ళలో కేంద్రప్రభుత్వం కొన్ని ఆఫీసులను పెట్టే ఉద్దేశము ఉన్నట్లు paper లో పడింది వాస్తవమా?

THE HON. Dr. B. GOPALA REDDI :— నేను చూడలేదు.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—ఇప్పుడు గుంటూరు నుంచి హైకోర్టును ఎత్తివేయడం నిశ్చయము అయింది. పెద్ద buildings ఖాళీ అగుతవి. అక్కడ ఏఏ ఆఫీసులు పెడతారు.

THE HON. Dr. B. GOPALA REDDI :— సాధ్యమైనంత వరకు Status Quo restore చేస్తాము. అంతకుముందు ఏ వేవి ఉండేవో ఆ ఆఫీసులు పెడతారు. జిల్లాబోర్డు ఆఫీసునుంచి కలెక్టరు ఆఫీసు పోవలసివస్తుంది. జిల్లాబోర్డు ఆఫీసులు పెట్టడమా లేక Women's College కు కావాలని కోరుచున్నారు దానికి ఇవ్వాలా అన్నది ఆలోచించవలసిఉంది.

28th September 1956]

SRI P. SREERAMULU :— అసెంబ్లీ సభ్యులకు వసతులు చూపించుతారుగాని, భోజనసౌకర్యములు కర్నూలులో మాదిరిగానే, ప్రభుత్వం శ్రద్ధ చూపించకుండా, ఉంచుతారా? శాఖాహారులు తినడానికి యోగ్య మైనట్లుగా ఏర్పాటు చేస్తారా?

THE HON. Dr. B. GOPALA REDDI :— హైదరాబాదులో అన్ని వసతులు ఉన్నవని అనుకుంటాను. అయితే శాఖాహారులకు కొంచెం మసాలా ఉంటుంద.

Abolition of Nagari Subdivision

329.

*686 Q: SRI P. GOPALU REDDI :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state:

(a) whether the Government propose to abolish the Nagari sub-division in Chittoor district; and

(b) if so, what are the reasons therefor?

THE HON. SRI N. SANJEEVA REDDI :—

(a) The Nagari Special sub division was abolished on 30-6-56 after noon.

(b) It was abolished with a view to effect economy of expenditurel

Multi-purpose food for school children

330.

* 207 Q: SRI S. VEMAYYA :—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state whether multi-purpose food is being distributed to school children in the National Extension Service and Community Project areas in the State now?

THE HON. SRI K. VENKATA RAO :—Yes, Sir.

ఔనండి.

SRI S. VEMAYYA :—ఇప్పుడు ఏ ఏ సెంటర్లలో పంచిపెడుతున్నారు?

THE HON. SRI K. VENKATA RAO :—ఎందుకయ్యా అనవసరం. Much vitamin tablets అంటె Multipurpose Stores వంటిది. అన్నీ కలిపి అన్నమాట.

Roads in Agency areas

331.

* 852-H Q: SRI P. GUNNAYYA :—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state:

(a) the Agency areas in which roads have been laid and proposed to be laid for the improvement of transport facilities; and

(b) whether the Government propose to lay roads from Manda to Vella aad Mannamkola to Palakonda in the Agency area of Parvathipur taluk?

THE HON. SRI G. LATCHANNA :—

(a) A statement * is lāid on the Table of the House.

(b) The answer is in the negative.

(ఎ) టేబిల్ మీద statement పెట్టడమైనది.

(బి) Proposal లేదు.

State Forest Advisory Committee

332.

*674 Q: SRI VAVILALA GOPALAKRISHNAYYA:

SRI V. VISWESWARA RAO:—Will the Hon. the Minister for Agriculture be pleased to state:

(a) whether the Government have constituted the State Forest Advisory Committee as promised by the Minister at the Budget Session

(b) if so, who are the members and what are the functions; and

(c) if not, why not, and when it will be constituted?

THE HON. SRI K. OBULA REDDI:—

(a) Yes Sir.

(b) The constitution of the Committee is as follows;—

1. The Chief Minister ... Chairman.
2. The Minister in charge, Forests Vice-Chairman.
3. Secretary to Govt. Industries, Co-operation & Labour Dept. ... Member.
4. The Chief Conservator of Forests (A) Secretary.
5. The Conservators of Forests, Bellary and Kakinada Circles.
6. Two other Forest officers to be nominated by the Chief Conservator of Forests on each occasion-Official-members.
7. Eleven M. L. As. at the rate of one from each District.
8. Three other persons mostly non-officials who are interested in "Forests".

* Vide appendix II at page 404 infra.

NON-OFFICIAL MEMBERS

The nomination of the fourteen non-official members is under consideration.

The functions of the Committe are to discuss :—

(i) all forest problems especially matters affecting the public,, such as requirements of grazing, manure leaf, firewood and agricultural implements etc.

(ii) ways and means of improving the forest wealth of the Andhra State ; and

(iii) any other important Questions pertaining to fores

(c) Does not arise.

SRI V. VISWESWARA RAO :— 11 M. L. A. లు అన్నారు వారి పేర్లు చెబుతారా ?

THE HON. SRI K. OBULA REDDI :— తరువాత వేరే ప్రశ్న వేస్తే చెబుతాను.

SRI PILLALAMARRI VENKATESWARLU :— ఇప్పుడు వారి దగ్గర లేకపోతే ఇబ్బంది లేదుకాని ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చిందా ?

THE HON. SRI K. OBULA REDDI :— ప్రత్యేక ప్రశ్న వేస్తే చెబుతానని చెప్పాను.

Mr. SPEAKER : If the Minister is not in a position to give the names he may not give them. But if the Minister is in a position to give the names he may give them.

THE HON. SRI K. OBULA REDDI :— Who are the members అని అన్నారు గాని names అడగలేదు. ఔను నావద్ద లేవండి

SRI N. K. LINGAM :— ఈసభ్యులలో ఎంతమంది హరిజనులు ఉన్నారో చెప్పగలుగుతారా ?

THE HON. SRI K. OBULA REDDI :— నా తావున వివరాలు లేవు.

SRI S. VEMAYYA :— సలహా సంఘాలు రాష్ట్రసంఘాలు అన్నారు. జిల్లా సంఘాలుకూడా ఏర్పాటుచేస్తారా ? ఆలోచనలో ఉన్నదా ?

THE HON. SRI K. OBULA REDDI:— ఇంతవరకు అటువంటి ఆలోచన లేదు. తరువాత ఆలోచిస్తాము. అవసరంఉంటే ఏర్పాటు చెయ్యడానికి అభ్యంతరంలేదు.

[28th September 1956

SRI V. VISWESWARA RAO:—Advisory councilors పేర్ల గురించి ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చిందా ? రాకపోతే కారణం ఏమిటో?

THE HON. SRI K. OBULA REDDI :— వేరే ప్రశ్న వెయ్యండి.

SRI V. VISWESWARARAO :— రేంజి కమిటీలలో ఆ ప్రాంతపు M. L. A. లకు అవకాశం కలుగచేస్తారా !

THE HON. SRI K. OBULA REDDI :— ఆలోచిస్తాము.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—ఆ కమిటీ ఫంక్షన్స్ ఏమిటి ?

THE HON. SRI K. OBULA REDDI :—All forest problems especially matters affecting the public such as requirements of grazing, manure leaf, firewood, agricultural implements etc. Ways and means of improving forest wealth of Andhra and any other important question pertaining to forest.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—ఈ Advisory Committee meet అయిందా, అయితే green manure గురించి సలహాలిచ్చారా ?

THE HON. SRI K. OBULA REDDI :—ఇంకా constitute కాలేదండి.

Shifting of the Regional Inspector of Local Administratio n

333.

958 Q: SRI B. V. SIVAIAH :—Will the Hon. the Minister for Local Administration and Prohibition be pleased to state when the office of the Regional Inspector of Local Administration, Central Range, now temporarily located at Vijayawada will be shifted to Guntur as proposed originally?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—The office of the Regional Inspector of Local Administration Central Range, will be shifted away to Guntur as proposed, as and when suitable building at reasonable rent become available at Guntur.

SRI M. NAGI REDDI :—జిల్లా బోర్డు advisory committee సమావేశములో జిల్లా బోర్డు ఆఫీసును హైకోర్టు బిల్డింగ్సుకు మారుస్తున్నారు కాబట్టి extend అయిన జిల్లా బోర్డు ఆఫీసులో I. L .B. Office పెట్ట వచ్చును అని తీర్మానం చేశారు. అట్లు చేయడానికి ఆలోచిస్తారా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO:—ఆ తీర్మానము సంగతి ప్రభుత్వానికి ఇంకా తెలియదు. అయితే హైకోర్టు బిల్డింగు కాళీ ఆగుతుంది కాబట్టి దానిలో పెట్టే అవకాశము ఉంది.

SRI D. KONDAIAH CHOWDARY:—చిత్తూరులో ఉండే R. I. L. B. కడపకు మార్చారు. ఇప్పుడు బెజవాడలో ఉండేది గుంటూరుకు మారుస్తారా? మార్చక పోవడానికి కారణం building సరైనది కాకనా?

THE HON. SRI A. B. NAGESWARA RAO:— చిత్తూరు నుండి కడపకు administrative convenience గురించి గుంటూరు ఆఫీసు బెజవాడలో పెట్టడానికి గుంటూరులో buildings దొరకక పోవడం కారణం.

Flood Bank on Vinateyam river

334.

* 813 Q. SRI G. NARASIMHA MURTHY:—Will the Hon. the Deputy Chief Minister be pleased to state:

(a) whether the attention of the Government was invited by the concerned officials towards the necessity of forming a flood bank on the left side of Vinateyam River from Vakalaguruvu, hamlet of Tondavaram to Enugupalli; and

(b) if not; whether the Government will make an enquiry into the matter and form the said flood Bank?

THE HON. SRI N. SANJEEVA REDDI:—

(a) Yes.

(b) Does not arise.

SRI G. NAGESWARA RAO:— ఈ ఏటి గట్టు ఎప్పుడో పూర్వకాలం తెగిపోయింది. దానివల్ల ప్రతి సంవత్సరమూ, కొన్నివందల్ల కుటుంబాలు వరదల్లో బాధపడుతుంటాయి దానిని వెంటనే enquiry చేయించి కట్టడానికిపూనుకుంటారా?

Mr. SPEAKER:— It is already answered.

Exploration of ilmanite and monozite ores

335.

278 Q: SRI M. NAGI REDDI:—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state:

(a) whether it is a fact that a team belonging to the Atomic Research Department is exploring the existence of ilmanite and monozite ores in the sea coast of Andhra; and

(b) if so, the results thereof?

THE HON. SRI K. VENKATA RAO:—

(a) and (b):—A field party of the Department of Atomic Energy undertook in 1954 the work of estimating the resources of strategic minerals including ilmenite and monozite along the beach sands in certain parts of the State Further investigations are in progress.

Abolition of beggary

336.

*870 Q: SRI N. SRINIVASA RAO:— Will the Hon. the Deputy Chief Minister be pleased to state:

(a) whether the problem of abolition of beggary is under the consideration of the Government; and

(b) if not, whether this Government propose to consider this problem at least now?

THE HON. N. SANJEEVA REDDI:—

(a) & (b) Yes sir.

"The Madras prevention of Beggning Act, 1945 is in force in this State and the provisions of the Act to any Municipal or Local Board Area will be extended only if the Local Authority undertakes to start and maintain beggar homes under the Act. There is one Beggar Home in Nellore town and the Government are considering to start two more Beggar Homes in this State".

SRI S. VEMAYYA:— మునిసిపాలిటీ వాళ్ళు loan ఇస్తే నెల్లూరులో ఉండే శరణాలయాన్ని అభివృద్ధి చేస్తామని కోరారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టి లోనికి వచ్చిందా? వస్తే ఆ విధంగా loan ఇస్తారా?

THE HON. SRI N. SANJEEVA REDDI:—రు. 3000 ల వరకు grant గా మాత్రమే ఇస్తున్నాము. పెద్ద loan అడిగితే దానిని పరిశీలనచేసి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఇవ్వడానికి వీలుంటే ఇస్తాము.

SRI B. APPA RAO:— సింహాచలం క్షేత్రం దగ్గర trustees దగ్గరనుంచి సహాకారం వస్తుంది అని తెలుస్తోంది. ప్రభుత్వంవారు నిర్మాణం చేయడానికి పూను కుంటారా?

THE HON. SRI N. SANJEEVA REDDI:— అలాంటి సహాకారం బాగా వస్తే ఆలోచిస్తాము.

SRI G. RAMI REDDI:— భిక్షుక సమస్య విపరీతంగా ఉన్నది కాబట్టి ఒకచోటనే ఏర్పాటుచేయడంకంటె ఎక్కువగా భిక్షుకులు ఉండేచోట colonies

మాదిరి ఏర్పాటుచేసి వారిని సేద్యం కాని, మరి ఇతర వృత్తులలో ప్రవేశించడానికి వీలుగా ఏర్పాట్లు చేస్తారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :— చాలా మంచి సలహా; అది noble ideal కాని కొన్ని లక్షల రూపాయలు ఖర్చుఅవుతాయి. చాలామంచి సలహా అని మాత్రం అంగీకరిస్తున్నాము.

SRI G. RAMABRAHMAM :— భిక్షుకులలో దృఢకాయులుగా ఉన్న వారు బిచ్చము ఎత్తకుండా గవర్నమెంటువారు ban చేస్తారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :— చట్టాన్ని పరిశీలన చేసి చూడాలి, అవకాశం ఉంటే చేస్తాము.

SRI P. GUNNAYYA:— ఈ అల్ప విషయాలమీద లక్షలకొలది ఖర్చు చేస్తున్నారు. Bus stands దగ్గర రైళ్లలోను అనారోగ్యంతో ఉన్నవాళ్లు, కుష్టు రోగులు, అంటువ్యాధులతో బాధపడేవాళ్లు తిరుగుతూండడంవల్ల జబ్బులు వ్యాపిస్తాయి కాబట్టి అటువంటి బిచ్చగాళ్లను ఒకచోటవుంచి వైద్యసౌకర్యం కలిగించడానికి పూనుకుంటారా?

THE HON. SRI N. SANJEEVA REDDI:— వైద్యం గురించి వెంకట్రావుగారిని అడిగితే సమాధానం చెబుతారట. మిగిలిన విషయాలు తప్పకుండా ఆలోచిస్తాము.

SRI S. RANGANATHA MUDALIAR:— Will not banning beggary affect fundamental rights. (Laughter)

THE HON. SRI N. SANJEEVA REDDI :— Of course lawyers like Mr. Mudaliar will have to go into the question more thoroughly,

SRI M. NAGI REDDI:— రెండు Beggar Homes పెడతారని ఉప ముఖ్యమంత్రిగారు అన్నారు. ఎక్కడ పెడతారు? అందులో leprosy మున్నగు జబ్బులతో బాధపడేవాళ్లకు preference ఇచ్చే విషయం ఆలోచిస్తారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI:— ఎక్కడ పెట్టవలెనో ఇంకా నిశ్చయం చేయలేదు. Centre గా ఉంటుంది కాబట్టి బెజవాడలో ఒకటి; మరొకటి ఎక్కడ పెట్టాలో నిర్ణయం చేయలేదు. Buildings free గా దొరికితే కర్నూలులో పెట్టే అవకాశం పరిశీలిస్తాము. ఈ విషయంలో non-recurring expenditure చాలా అవుతుంది. వీలయినంత వరకు తప్పించడానికి ప్రయత్నిస్తున్నాము. ఏమైనా ఈ విషయంలో ఇంకా తుదినిర్ణయాలు చేయలేదు.

Parvatipuram Government Hospital

337.

* 700 Q: SRI P. GUNNAYYA:—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state:

(a) the number of in-patients that were admitted in the special ward of the Government Hospital at Parvatipuram from the 10th to 30th June 1956;

(b) the amount collected from them; and

(c) on what dates the receipt for collections were issued?

THE HON. SRI K. VENKATA RAO:—

(a) No patient had turned up during the period from 10 June, to 30th June, 1956 seeking admission in the special ward of the Government Hospital, Parvatipur.

(b) and (c) does not arise.

SRI P. GUNNAYYA:—జూన్ 10 వ తేదీనుంచి 30 వ తేదీవరకు కనీసం special wards రెండు వేల రూపాయిలు గవర్నమెంటుకు వచ్చింది.

Mr. SPEAKER:— మీ అభిప్రాయాలు కావు. కావలసింది ప్రశ్న అడగండి.

SRI P. GUNNAYYA:—ఆ డబ్బును ఆయన ప్రభుత్వానికి జమ కట్ట లేదు కాబట్టి ఆయనమీద action తీసుకుంటారా ?

THE HON. SRI K. VENKATA RAO:— గున్నయ్యగారు వ్రాత పూర్వకంగా ఇస్తే తగిన చర్య తీసుకుంటాను.

[Note:—An asterisk* at the commencent of a speech indicates revisions by the Member.]

II ADJOURNMENT MOTIONS RE:

1. Special officers of District Boards - their powers and duties.

Mr. SPEAKER:—Sri Chengalaraya Naidu wants to call attention of the Hon. Minister for Local Administration in respect of the instructions given to Special Officers and the powers and functions of the Advisory Committees.

I do not think there is any need inasmuch as the question has been answered at great length in the House to-day.

2. District Board Administration

Mr SPEAKER:—Sri Vavilala Gopalakrishnayya makes a request for a half-hour debate on question No. 326 which relates to district boards.

28th September 1956]

I do not think there is any need as the matter has been discussed sufficiently the other day.

SRI N. P. CHENGALRAYA NAIDU :— ఆ ఆర్డరు కాపీ ఒకటి సప్లయి చేయమని మనవిచేస్తున్నాను.

Mr. SPEAKER :—On the floor of the House the Minister made a statement. It cannot be in any way inferior to the written orders.

SRI D. KONDAIAH CHOWDARY :— ఈ special ఆఫీసర్స్కు Advisory Board విషయంలో, దీనిని extend చేసేటప్పుడు ముఖ్యమంత్రిగారికి ఒక విజ్ఞాపన చేశాము. అప్పుడు వారు ఏమి చెప్పారంటే ఈ Advisory Boards నుంచి ఈ Chairman ను గాని, Vice-Chairman ను గాని ఎన్నుకొని special ఆఫీసరుకు బదులు day to day administration నడపటానికి అవకాశం ఉండే టట్లుగా ఏదైనా ఒక G. O. ను జారీ చేస్తే బాగా ఉంటుందని వారుకూడా suggestion ఇచ్చారు. ఆ విషయం ప్రస్తావన చేయమన్నాను. అందువల్ల ఇది తేబడ్డది. దాని విషయంలో మంత్రిగారు ఏమైనా యోచిస్తున్నారా అని అడుగు తున్నాను ?

Mr. SPEAKER :—You are calling attention of the Chief Minister to that. All right.

(3) Amenities to the people in Nagarjunasagar Dam Site.

Mr. SPEAKER :—There is a motion by Sri M. Nagi Reddi. It says :

"I hereby draw the attention of the Government to provide huts, street lighting and drinking water facilities to the employees and merchants working at the Nagarjunasagar Dam Site."

He wants to call the attention of the Hon. Deputy Chief Minister.

THE HON. SRI N. SANJEEVA REDDI :—My attention has been called. All right.

If he wants anything more, better he puts it in writing.

SRI M. NAGI REDDI :—నీళ్లులేక ముఖ్యంగా బాధపడటమే జరుగు తుంది. ఉపముఖ్యమంత్రిగారు వ్రాసి వెంటనే information తెప్పించి facilities కలుగచేస్తారా ? ఆఫీసర్ల ఇండ్లవరకే facilities ఉన్నాయి.

Mr. SPEAKER :—That is contained in your written request.

III. BUSINESS OF THE HOUSE

SRI P. ANTHONY REDDI :—Sir, the Chief Minister said that he will have the session on Sunday also. I would request him not to do so, as it is a day of obligation to Christians. So it is better the session is not held on Sundays.

Mr. SPEAKER :—We will sit only for an hour or two on that day.

THE HON. Dr. B. GOPĀLA REDDI :—Church కు పోయివచ్చిన తర్వాతనే కూర్చొంటాము. మీకు church కు పోవడానికి ఏ time కావలెనో చెప్పండి. ఆ time అయిన తర్వాతనే కూర్చుంటాము. ఎన్నిగంటలకు పోతారు ?

Mr. SPEAKER :—I am sorry I did not bring it to the notice of the House that the Governor fixed only one day for both discussion and voting on the supplementary estimates of expenditure for 1956-57. If the Members are so particular, we shall meet again in the evening or we can sit till 2 P. M. and finish.

SRI PILALAMARRI VENKATESWARLU:—Yes, Sir, we shall sit till 2 P. M. and finish discussion as also voting.

IV SUPPLEMENTARY STATEMENT OF EXPENDITURE FOR 1956–57

SRI M. SATYANARAYANA RAJU :—అధ్యక్షా, ఈ supplemental demands చర్చకు తీసుకొనే ముందు ప్రభుత్వ దృష్టికి ఒకటి తీసుకు రాదలచాను. అదేమనగా, మన స్టేటు ఆర్థికంగా వెనుకబడి ఉంది అంటూ, కొన్ని కొన్ని విషయాలలో సమగ్రంగా ఆలోచించకుండా ఒక definite plan ముందు పెట్టుకొనకుండా కొన్ని కొన్ని అనవసర ఖర్చులను పెట్టడం, దుబారా ఖర్చులు పెట్టడంవల్ల ఆర్థికంగా లోటు వస్తోంది. ముఖ్యంగా veterinary college మన ఆంధ్ర State కు ఎంతో అవసరం. మూడు సంవత్సరాల నుంచి నేటివరకు అది ఎక్కడనో ఒకచోట స్థిరం చేయకుండా ఆలోచించడానికి ఇంత time పట్టడం, దానిక్రింద తాత్కాలిక arrangement చేయడంవల్ల ప్రయోజనం లేదు. సప్లిమెంటరీబడ్జెటులో రమారమి రెండులక్షల చిల్లర బాపట్లలో temporary buildings కోసం ఖర్చుపెట్టి తర్వాత ఏదో ఒక అభిప్రాయానికి వచ్చినట్లయితే, ఆ buildings అన్నీ ఇంకొక విధంగా ఉపయోగించడమవుతుంది గాని అది సరియైన వినియోగం కాదని నా యొక్క అభిప్రాయం. ఉదాహరణకు కర్నూలు కూడా temporary capital అంటూ రమారమి 15 లక్షలు పెట్టి ఒక hostel ను, ఇంకా ఏమేమో buildings ను కట్టుతున్నాం. మొత్తం 250 లక్షలు కూడా ఖర్చుచేశాం.

ఈ వేళ ఆంధ్రప్రదేశ్ ఏర్పరచుకొని Hyderabad కు వెళ్ళిపోతున్నాము. ఈ buildings అన్ని ఒక Medical College కి, Hostel కు ఉపయోగిస్తున్నాం అంటున్నారు. సరే, ఉపయోగించవచ్చును. అయితే Medical College, Hostel వల్ల return ఏమి వస్తుంది? దానికి వడ్డీ ఏమివస్తుంది. ఈ వడ్డీవల్ల వచ్చే ఆదాయం సరిపోతుందా? అన్న question ఆలోచించుకోవలసి ఉంటుంది. అందువల్ల యిది మనకు తగినట్లుగా ఉపయోగముకాదు. వడ్డీ డబ్బులు కూడా గిట్టనప్పుడు ఆర్థికంగా మనం ఇంకా వెనక్కు పోవలసివుంటుంది. అదేవిధంగా Local Development Works ఉన్నాయి. ఇందులో కొత్తపనులకు డబ్బు sanction కానందువల్ల works stop చేయమన్నారు. కాని నెలవారీగా మాత్రం District Planning Committee ల మీటింగులు, district development కమిటీ మీటింగులు జరుగుతూనేఉన్నాయి. అక్కడ చూస్తే agenda ఏమీలేదు. పనులు ఏమి లేవు నెలవారీగా మీటింగులు జరగడంవల్ల T. A. ఖర్చులు మాత్రం కావడం జరుగుతుంది. ఈ విధంగా దుబారా ఖర్చు జరుగుతోంది. ఇవి అన్ని ప్రభుత్వం సమగ్రంగా ఆలోచించి saving చేయడానికి ప్రయత్నం చేయవలసిఉంటుంది. కాబట్టి ప్రభుత్వమునకు ఆ దృష్టి లేనందుకు చాల విచారిస్తున్నాను. తరువాత district administration లో ఈ village ఆఫీసర్లను 1st July నుంచి రైత్వారి, జమీందారి area లలో వున్నవారిని సమానం చేయటానికి ప్రభుత్వం సంకల్పించింది. గాని ఏదైనా ఒక బిల్లు పెట్టేటప్పుడు గాని tax వేసేటప్పుడు గాని, తతిమ్మా ఏ విషయంలో చూచినా retrospective effect తో అమలుచేయడం జరుగుతుంది. గాని village officer లకు వేతనములు ఎక్కువ ఇచ్చేటప్పుడు మాత్రం ఆవిధానం అవలంబించకపోవడం శోచనీయం. ఎప్పుడైతే గవర్నమెంటు అధీనం చేసుకొన్నదో గవర్నమెంటు ఆదేశానుసారంగా, వారి rules ప్రకారంగా, వారి పనికూడ పెరిగి, ఆనాటినుంచి అది విచారించకుండా retrospective effect కూడ యివ్వడం చాల మంచిదని నేను చెప్పుకున్నాను. ఇరిగేషన్ విషయంలో మన తుంగభద్ర project పూర్తయింది. అయినప్పటికి దానియొక్క నీటిని సకాలంలో వినియోగించుకోలేకపోయాము. ఇప్పుడు యింతకాలం అయిన తర్వాత దానికి రమారమి 4 లక్షల రూపాయలు యిచ్చి ప్రత్యేకంగా ఒక కాల్వ త్రవ్వి ఆ నీటిని పారుదల చేయటానికి ప్రయత్నం చేస్తే ఆ నీటి యొక్క వినియోగం యింకా ఆలస్యం అవుతుంది. దానివల్ల ఆ కాల్వక్రింద allot చేసినటువంటి భూభాగాం యింతవరకు కూడా ఫలితం ఇవ్వకపోవడంవల్ల, project కట్టిన వడ్డీలో దాని నిష్పత్తి ప్రకారంగా మనకు ఆర్థిక return రాకపోవడంవల్ల అది అంతా మనకు నష్టంగా ఉంటుంది. ఈ విషయం కూడా యింతకుముందే ఆలోచించి project కట్టేలోపల ఆ కాల్వకూడా పూర్తి

Sri M. Satyanarayana Raju]   [28th September 1956

అయినట్లయితే అక్కడ lands ను irrigate చేస్తూ దాని ఫలితం పొందివుండును. కాని ఇది చాల ఆలస్యం చేసినందువల్ల యీ నష్టాన్ని మనం భరించవలసి వచ్చింది.

(At this stage Mr. Deputy speaker occupied the Chair)

తర్వాత Medicine విషయం. Medical College యిక్కడ పెట్టడం సంతోషం. ఈ రాయలసీమ జిల్లాలలో వున్నటువంటి విద్యార్థులకు చాలా అవకాశం వుంటుంది. అయినప్పటికి యీ Medical College ని ఏ ఉద్దేశంతో పెట్టుతున్నారో దానికి proportionate గా ఇక్కడ ఉన్న General Hospital ని కూడా పెంచవలసి ఉంటుంది. కారణం ఈ Medical College Students కు Practical Training కావలసి వుంటుంది. కాబట్టి ఈ Hospital ను అభివృద్ధి చేస్తేనేకాని students కు దానియొక్క ఉపయోగం కనబడదు. కాని యీ Hospital విషయంలో అభివృద్ధి సూచనలు ఏమియు యిందులో లేకపోవడం విచారకరం.

తర్వాత గత సెషన్ లో మన ఆయుర్వేదం విషయంలో అయితేనేమి, Allopathy విషయంలో కూడా కొన్ని Bills pass చేశాం. అవికూడా అమలులోకి వస్తాయి. కానీ మద్రాసులో Government College of Indian Medicine అని ఒకటి ఉన్నది. ఆ lines లో నే మన ఆంధ్రరాష్ట్రంలో లేదు. కావున మన Students ను అక్కడకో, హైదరాబాదుకో పంపవలసి వుంటుంది. కాబట్టి యీ ప్రదేశంలో అలాంటి School ను పెట్టి మన Students కు కూడా అటువంటి Training యివ్వవలసిందని నా మనవి. తర్వాత ఆయుర్వేదం విషయంలో మనమంతా కలసి దానివిషయమై Bill pass చేసుకున్నప్పటికి దా ని యొ క్క శిక్షణ విషయమై ఏమీ Supplementary Budget లో లేకపోవడం విచారకరం. తర్వాత పశువైద్య కాలేజీని నేను మనవి చేసినట్లుగా ఎక్కడో ఒకచోట త్వరగా దగ్గరగా ఉండేటట్లుగా చేయకపోవడం విచారకరం. మనకు ఒక కాలేజీకూడా చాలదు, ఎందుచేతనంటే మన వ్యవసాయాభివృద్ధికి పశువులు ముఖ్యం. పశువుల ఆరోగ్యం ప్రజల ఆరోగ్యం ఎంతముఖ్యమో అంతముఖ్యమే. అలాగే యీ కాలేజీలు ఒక్కొక్క Universityలో ఒక్కొక్క Veterinary College వుండాలి. Veterinary graduates కూడ యీనాడు మనకు అధికంగా కావలసిఉంది కాబట్టి ఆ ప్రకారంగా వాటిని వెంటనే అధికం చేయమని నేను కోరుతున్నాను. పశువైద్యంలో చాలా వెనుకబడివున్నాం. అధమం ఒకజిల్లాకు ఒక Hospital కూడా లేదు. ప్రారంభదశలో ఒక్కొక్కజిల్లాకు ఒక్కొక్క Hospital ను ప్రారంభించవలసిందని నేను కోరుతున్నాను.

తర్వాత రహదారుల విషయమై గత Budget లో గాని ఈ Budget లో గాని ఒక్క Agency ప్రాంతాలలో తప్ప తతిమ్మాచోట్ల ఒక్క రోడ్డు కూడా వేయుటకు సంకల్పించినట్లు లేదు. కాని Budget లో ఏదో మూడు వంతెనలను మాత్రము తూర్పు గోదావరి జిల్లాలో ప్రారంభించుతూన్నట్లు సూచించారు. ఇందులో ఏదో ఒక్క Road నంద్యాల నుంచి నందికొట్కూరు వరకు వేస్తున్నట్లు చెప్పారు ఇది చాల స్వల్పం. ఈ విధంగా వేసినట్లయితే మన రహదారి communications ఏవీ అభివృద్ధి కావు. రాకపోకలు సరిగాలేకపోతే వ్యవహార రీత్యాఏమి, తతిమ్మా వ్యవసాయపు తాలూకు పరికరాలు నడుపుకొనే విషయంలో నేమి అన్ని విషయాలలోను యిబ్బందులు వుంటాయి. Irrigation కు ఎంత ప్రాముఖ్యత యిచ్చుకొను చున్నామో రహదారులకు కూడా అంత ప్రాముఖ్యత యివ్వ వలసి యుంటుందని నామనవి.

తర్వాత విద్యుచ్ఛక్తి సరఫరా అంటు గ్రామాదులకు చేయుచున్నారు. కాని కొన్ని కొన్ని పెద్ద గ్రామాలను, తాలూకా Head Quarters ను కూడా విడిచి పెట్టడం జరుగుతోంది. అధమ పక్షం యీ Taluk Head Quarters ని ముందు వారి దృష్టిలో వుంచునికొ priority యిస్తూ Electric Supply ని త్వరగా చేయ వలసిందని కోరుతూ నేను నా వుపన్యాసమును ముగిస్తాను.

SRI A. KALESWARA RAO:— గౌరవనీయులైన ఉపాధ్యక్షా, Supplementary demands ను పెట్టినారు. వాటిని మనమంతా అంగీకరిస్తాం. అంగీకరించవలెను. దాంట్లో ఏమీలేదు. కాని మూడు విషయాలనుమాత్రం యీ House దృష్టిలోనికి తీసుకొని రా దలచాను. ఒకటి Veterinary College విషయం. ఇందులో మన గవర్నమెంటువారు ఏమీ శ్రద్ధ పూనకుండ Central Government వారు మనకు డబ్బు యిస్తామన్న దానిని ఉపయోగ పరచుకోకుండా ఏదో మామూలుగా బాపట్లలో అతుకులబొంతగా తాత్కాలిక పశువైద్య కళాశాల పెట్టడం చాలా శోచనీయంగా వున్నది. దీని విషయమై చాలా రోజులనుంచి ఆందోళన జరుగుతున్నది. Department వారు కూడా ఒకటి వ్రాశారు. స్థలాలు చూచారు. బాపట్ల తగినస్థలం కాదని అది యిసుకపఱ్ఱ అని, అక్కడ యీ పశువుల వైద్య కళాశాల పెట్టడం బాగాలేదని నిర్ణయించారు అని అనుకొన్నారు. అదే report లో పెద్దలైన, కిసాన్ నాయకులైన Prof. Ranga గారు కూడా అక్కడికంటే యింక ఎక్కడనైనా పెట్టితే బాగుంటుందని ప్రకటించారు. కాబట్టి ప్రజాభిప్రాయము, Department అభిప్రాయముగూడ బాపట్లలో యీ పశువైద్య కళాశాల వుండటం అనుచితమని యిదివరకే స్పష్టీకరింపబడిన తర్వాతగూడ

A. Kaleswara Rao] [28th September 1956

ప్రభుత్వము వారు, Central Government వారు యిస్తామన్న డబ్బును కూడ పరిగణించకుండా ఏమీ నిర్ణయం తీసుకోకుండా పోవటం బాగా లేదు. నేను ఒకసారి మా వైపున ఉన్నటువంటి ప్రజాభిప్రాయాన్ని వ్యక్తపరచడానికి అర్హులైనటువంటి ప్రముఖులు ఇచ్చినటువంటి Memoranda లను ప్రధాన మంత్రిగారికి పంపిస్తే ఆలోచిస్తామన్నారు. ఆలోచించటం ఎప్పుడు? ఇక వస్తున్నది ఆంధ్రప్రదేశ్. ఏమనిఅంటే పశువైద్య కళాశాల గుంటూరుజిల్లాలో పెట్టవలసింది, అందుకు తాడేపల్లివైపున కావలసినంత స్థలంఉన్నది. అక్కడ కావలసిన పచ్చికబయళ్లు కొండలు అవియున్నవి. కృష్ణలంకలో కూడ కావలసినంత గడ్డిఉన్నది. అక్కడికి లాం దగ్గరగా యున్నది. గుంటూరుజిల్లా పశువులే అన్ని జిల్లాల పశువులకంటే శ్రేష్ఠమని హిందూదేశమంతా ప్రసిద్ధి. అదే తగినటువంటి చోటు. నిజంగా ఆఫీసరుకూడ విశాఖపట్టణమా లేక విజయవాడ దగ్గరా అనేటటువంటి ఒక ప్రశ్న వేసి వదలిపెట్టారు. విశాఖపట్టణంకంటే తాడేపల్లే మధ్యస్థలంగా వుంది. ఒంగోలు పశువులంటే చాల ప్రశస్థమైనవి. ఇవతల హైదరాబాదులోని, తెలంగాణా వైపునుంచి కూడా పశువులు రావడానికి విద్యార్థులు కూడా వచ్చి experiments చేయాల్సి ఉంటుంది అనే విషయం కూడా చూడాలి. గనుక యిది చాల వీలైనటువంటి చోటంటూ ఒక ఆందోళన ప్రభుత్వానికి ఒక విన్నపముద్వారా పంపిస్తే ఆ విషయాన్ని ఆలోచిస్తామన్నారు. దానికి ఏమీ చేయకుండా Supplementary Demands లో బాపట్లలో Temporary గా కొంత ఖర్చు పెట్టడం, తర్వాత అక్కడనుంచి తీసివేయడం, ఆ buildings ఊరికే పోవడం, తర్వాత ఎక్కడో పెట్టుదామని అనుకోవడం అంతా మనకున్నటువంటి కర్నూలు History మాదిరిగే అంటూ చెప్పాల్సివచ్చింది. అయితే కర్నూలుది వేరే సంగతి. ఎందుకంటే మనం రాజధానిని కోరుకున్నాం. రాజధానితో ఎప్పుడో విశాలాంధ్ర వస్తుందని కర్నూలును అశ్రద్ధ చేయకూడదు. అది న్యాయంగానే చేశాం. కర్నూలు యొక్క దర్జాముందైనా కాపాడవలసిందే. ఇక్కడ ఉన్నటువంటి buildings మీద కొంతడబ్బు ఖర్చుపెట్టినందులకు ఎవరుకూడ విచారపడవలసిందిలేదు. దాన్ని గురించి చింతించ వలసిందిలేదు. కాని యిటువంటి విషయంలో బాపట్లలో డబ్బు వృథాగా ఖర్చు పెట్టి రేపు ప్రొద్దున అక్కడనుంచి పీకిపారవేయడం బాగాలేదు గనుక వెంటనే యిప్పుడైన ఒక order వేసేసి తగినస్థలంలో శంకుస్థాపన చేయవచ్చును. స్థలం కావాల్సినంత మీ క్రిందనే తాడేపల్లిదగ్గర వున్నది. మీకు పచ్చిక బయళ్లు వున్నవి. కొండలు వున్నవి. అసలు ఆ Laum లో మీకు పశు Farm; Experimental Farm అన్నీ వున్నాయి. కాబట్టి వెంటనే అందులకు పూనుకోవాల్సిందని ప్రభుత్వాన్ని నేను గట్టిగా కోరుతున్నాను.

Irrigation Schemes పెడుతున్నారు. బాగానే వుంది. ఇప్పుడు బస్తీలలోనూ, పల్లెటూళ్ళలోనూ మురుగు కాలువలున్నాయి. బెజవాడలో నేను Municipal Chairman గా నున్నప్పుడు, ఆ తరువాత కూడా నీరు ఎట్లా పోతుందో అట్లా కాల్వలను వేయించాను. దీని ఫలితంగా యిండ్లలలో కాపురములు చేయలేకుండా దోమల బాధ ఎక్కువ అయింది. మురుగు కాల్వలు సరిగా వుండడం వ్యవసాయ దారులకు చాలా అవసరం. కొత్తవి నిర్మించకపోగా ఉన్నవాటిని బాగు చెయ్యరు. బెజవాడలో బుడమేరు స్కీము వున్నది. Drainage scheme అన్నారు, diversion scheme అని కట్టలు కట్టుతామన్నారు. దానికి రిజర్వాయిర్ కావాలి. ఎన్నాళ్ళనుంచో రిజర్వాయిర్ కట్టాలను కొంటున్నారు. పెద్ద ఆందోళన జరుగుతోంది. దానికి ఇదివరకే శంకుస్థాపన చేయవలసి యుండెను. ఇంత వరకు చేయలేదు. ఎప్పటికి కడతారో తెలియదు. కొల్లేరు స్కీమును సమగ్రంగా అమలు పరచాలి. ఒక్కొక్కటి చేస్తుంటే బాగుంటుంది. మురుగు కాల్వల విషయం చారిత్రాత్మికంగా శతాబ్దాల తరబడి వస్తూనే వుంది. ఒక ప్రత్యేక సిబ్బందిని పెట్టి మురుగు కాలవలను బాగు చేయించాలి. ఈ విషమై ప్రభుత్వం వారు తగు శ్రద్ధ వహించాలని కోరుతున్నాను.

కర్నూలులో Medical College పెడుతున్నందుకు సంతోషిస్తున్నాను. దానితోపాటు ఒక Ayurveda Section ఎందుకు పెట్టకూడదు? కొంత డబ్బు ఎట్లాగూ ఖర్చు అవుతుంది. కొంతమంది విద్యార్థులు ఆయుర్వేదం చదువు కొంటారు. ఇరువురికి కొన్ని subjects common గా వుంటాయి. Common experiments వుంటాయి. Biology, Botany, Atonomy, Physiology, Chemistry మొదలైన subjects common గా వుంటాయి. Professors విద్యార్థులకు బాగా చెబుతారు. ఫార్మకోటియా మాత్రం తేడా ఉంటుంది. అమెరికా మందుల పేర్లు కొంతమంది చదివితే; ఇండియా మందులను ఇంకొక wing లోని వారు చదువుతారు. ఆ wing వారు జింజర్ అని చదువుకుంటే, అయుర్వేదం నేర్చుకొనేవారు శొంటి, పిప్పళ్లు అని చదువుతారు. ఈ సమయంలోనే ఒక ఆయుర్వేదం చెప్పే wing ఏర్పాటు చేయడం చాలా తేలిక. ప్రభుత్వానికి డబ్బు కలిసివస్తుంది.

కర్నూలులో General Hospital ను బాగా అభివృద్ధి చేయాలి. విశాఖ పట్టణంలో బాగా అభివృద్ధి చేశారు. రాయలసీమకు, చిత్తూరు, నెల్లూరు ప్రాంతాలకు కర్నూలు బాగా వుంటుంది. దీనిని ఒక పెద్ద centre గా చేయాలి. కర్నూలు కళాశాలలో Ayurvedic wing ఏర్పాటుచేయాలి.

Hospital ను కూడా వృద్ధిచేయాలి. కళాశాలలో ఒక Ayurveda wing ఏర్పాటుచేయాలి. కొన్ని ఖర్చులు ఖర్చుఅయినాసరే కొన్ని experiments చేయాలి.

Sri A. Kaleswara Rao] [28th September 1956

ఆయుర్వేదానికి ఒక కమిటీని appoint చేశారు. ఇంకా కమిటీలు వేస్తున్నాము, వేస్తున్నాము అంటూనేవున్నారు. ప్రకాశంగారు ఒక కమిటీని రిపోర్టు యివ్వమన్నారు. కొత్తవాటి recognition కు ఇప్పటి ప్రభుత్వంవారు ఇంకొక కమిటీని వేశారు. ఈ కమిటీలో ఎవరో ఒకరిని nominate చేస్తారు. ఇప్పుడుమనం వైద్యానికి, ఒకకోటి రూపాయలు కేటాయించి, ఆయుర్వేదానికి ఎంతఖర్చు చేస్తున్నాము? దీనికోసం డబ్బు ఖర్చుచేసి పనిచేస్తే బిల్లులను pass చేయవచ్చు. ఇక్కడనుంచి మద్రాసు పోయి ఆయుర్వేదం చదవమన్నారు. అక్కడ integrade అన్నారు. అక్కడ వారికి ఆయుర్వేదం చదవడానికి సిగ్గుగానున్నది. Self-respect కు లోపంగా వున్నది.

మన దేశంలో ఆయుర్వేద వైద్యమందు చాలా నమ్మకంగలవారున్నారు. దానివల్ల 100 కి 80 మంది ప్రజలకు లాభం కల్గుతోంది. ఆయుర్వేద వైద్యం వలన అనేకవిధాలైన జబ్బులను తొలగించవచ్చును. Heart, lungs, digestion మొదలగునవి పాడైనచో ఆయుర్వేదం వలన permanent cure కలుగచేయవచ్చును. ఇంగ్లీషు మందులు చేయలేని పని ఆయుర్వేదం చేయగలదని నేను స్పష్టంగా చెప్పగలను. అటువంటి ఆయుర్వేదానికిగాను ప్రభుత్వంవారు ఎంతఖర్చు పెడుతున్నారు ?

హైద్రాబాద్‌లో ఒక కాలేజీ వుంది. వారు మనకంటె బాగానే వున్నారు. అక్కడవున్న ఆయుర్వేద యునానికాలేజీ గోపాలరెడ్డిగారి ఆధ్వర్యం క్రిందకు వస్తుంది. ఈ మూడు విషయాలను ప్రభుత్వంవారికి అనేకసార్లు మనవిచేశాను. ప్రభుత్వంవారు యిప్పుడైనా దీనిని serious గా ఆలోచించాలని కోరుతూ విరమిస్తున్నాను.

SRI G. NAGESWARA RAO:—అధ్యక్షా! కేంద్ర కనీసవేతనాల సంఘం కొన్ని శిఫార్సులు చేసినది. ఆ శిఫార్సులు వచ్చినతరువాత ఆ కమిటీలో 4గురు కొత్తసభ్యులను appoint చేశారు. వీరిలో ఒకరు Revenue Board Secretary గారు, 2 వ వారు వ్యవసాయశాఖ డైరెక్టరుగారు, మిగతా యిద్దరూ అనధికార సభ్యులు. ఒకరు వి. వి. రమణగారు, రెండవవారు వెంకటయ్యగారు. ఇందులో రమణగారిని యజమానుల తరఫున, వెంకటయ్యగారిని వ్యవసాయ కూలీలతరఫున appoint చేశారు. ఇప్పుడు కమిటీలో 11 మంది సభ్యులున్నారు. కార్మికులతో పాటు వ్యవసాయ కూలీలకుగూడ పనిగంటలు, విశ్రాంతివేళలు నిర్ణయించాలని కేంద్ర కమిటీ శిఫార్సులు వచ్చినతరువాత ఈ కమిటీ పునర్నిర్మాణం జరిగింది ఈ కమిటీ వ్యవసాయ కూలీల కనీస కోర్కెలనూ, వారి కష్టసుఖాలను తెలుసు

కొని పనిచేస్తోంది. ఈ వ్యవసాయ కూలీఉద్యమం 1942 వ సం॥ నుంచి అన్ని జిల్లాలలోనూ పనిచేస్తోంది. దానికి ఒక కార్యవర్గం వుంది. ప్రతి జిల్లాలోనూ జిల్లా కార్యవర్గాలూ, తాలూకాలలో తాలూకా కార్యవర్గాలూ వున్నాయి. 10 సంవత్సరాల నుంచి ఆంధ్రరాష్ట్రము వారికి సంబంధంలేని ముగ్గురు సభ్యులను మంత్రిగారు వేసుకున్నారు. వారి గ్రూపు రాజకీయాల వల్లనో, లేక వారి పలుకుబడిని వృద్ధిచేసుకొనుటకో ఈ ముగ్గురు సభ్యులను నియమించుకొన్నట్లు తెలుస్తోంది. ఆ సభ్యులు వ్యవసాయకూలీల గురించి ఎప్పుడూ పనిచేయలేదు. కమిటీ ఈ విధంగా వుంటే వ్యవసాయ కూలీలకు పనికివచ్చే నిర్ణయాలేమీ చేయలేదు. 1942 వ సం॥ నుంచీ వ్యవసాయోద్యమంలో పనిచేస్తూ ఆరితేరిన యిద్దరు ప్రతినిధులనైనా తీసుకుంటే న్యాయంగా వుంటుందని మనవిచేస్తున్నాను. పక్ష రాజకీయాలకోసం పక్షపాతంగా వ్యవహరిస్తే ప్రజలకు చాలా అన్యాయం కల్గుతుందని మనవిచేస్తున్నాను. అట్లు కాకుండా వ్యవసాయ కూలీల పరిస్థితులను తెలుసుకొని పనిచేసేవారిని కమిటీలో నియమించాలని కోరుతున్నాను. ఈ కమిటీ ఏర్పడి 1½ సం॥లు అయినది. ఇప్పటికి ఒక్కసారి మాత్రమే సమావేశమైనది. అయినప్పటీ ఒక్క నిర్ణయంకూడా చేయలేక పోయింది. వ్యవసాయ కనీస వేతనాల సంఘ సిఫార్సుల ప్రకారం రోజుకు 1-8-0 కూలి రేటు ప్రకారం 14 గ్రామాలలో అమలు జరపడానికి ప్రయత్నం చేస్తామన్నారు 1953 లో ఒకసారి ప్రయత్నంచేసారు. వాటిని impliment చేయుటకు యింతవరకు ప్రయత్నం జరగలేదు. ఈ 14 గ్రామాలల్లోను పరిస్థితులు ఎట్లా వున్నాయో అవి పరిశీలన జరగలేదు.

అయితే Revenue Department కు అప్పజెప్పామని చెప్పారు. Revenue Department కూడా ఆ 14 గ్రామాలలో enquiry చేయడంగాని రు. 1-8-0 రేటును అమలు జరుపుతామా ? లేదా? 14 గ్రామాలు వ్యవసాయ గ్రామాలు కాదా ? అనేటట్లు పరిశీలన ఇంతవరకు చేయలేదు. ఆంధ్రరాష్ట్రంలో డెల్టా ప్రాంతాలున్నాయి. ఈ రు. 1-8-0 రేటును డెల్టా ప్రాంతాలలో అమలు జరపడం చాల తేలిక అవుతుంది. అమలు జరపాలనే ఉద్దేశ్యంతో రెవెన్యూ డిపార్టుమెంటు పనిచేస్తున్నట్లు కనపడడంలేదు. డెల్టాప్రాంతాలలో ముందు అమలు జరుపుదాము. ఇది ఎంతవరకు అమలు జరుగుతుందోచూసి క్రొత్త ప్రాంతాలకు అమలు జరుపుదామని మేము ఎన్నోసార్లు సలహాలు చెప్పాము. వ్యవసాయ కూలీల గురించి, కనీసవేతనాన్నిగురించి రు. 1-8-0 రేటునుగురించి ప్రభుత్వం ఇంతవరకు ఏమిశ్రద్ధ తీసుకోలేదు. ప్రస్తుతం రు. 1-8-0 రేటును డెల్టాప్రాంతాలలో అమలు జరపడానికి ప్రయత్నిస్తే ప్రభుత్వానికి కూడా చాల తేలిక అవుతుంది.

Sri G. Nageswara Rao] [28th September 1956

దానివల్ల మనకు కొంతఅనుభవంకూడా ఏర్పడుతుంది. అందుచేత రు. 1-8-0 రేటును డెల్టా ప్రాంతాలలో అమలుజరగపాలి. పని గంటలు, విశ్రాంతి వేళలు నిర్ణయించడంలో వ్యవసాయకూలీల యొక్క ప్రతినిధులను కూడా తీసుకొని కమిటీని పునర్నిర్మించాలి. ఈ కమిటీలో రాష్ట్రవ్యవసాయ కూలీసంఘంతరపు ప్రతినిధులనే తీసుకోవాలి. లేకపోతే ఏదో స్వంత కమిటీలాగే function అవుతుందితప్ప వ్యవసాయకూలీల కమిటీగా function అవదని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

SRI M. VENKATA RAJU :— ఉపాధ్యక్షా, Supplementary demands కు support చేయాలి. తప్పదు. ఎందువల్లనంటే పార్టీ గవర్నమెంటు గనుక. ప్రభుత్వ విధానాన్ని ప్రభుత్వమును నడిపించేవారి యొక్క పద్ధతులను సరిచేయించడానికి ఇది ఒక్కటే అవకాశం. 1922 వ సంవత్సరంలో council ను boycott చేసేటప్పుడు ఒకపాట పాడేవాళ్లము "నీవు వెళ్లి councij లో ఎన్ని అరిచినా నీమాట వినేవాడు ఎవడూలేడు, నీవు Assembly కి ఎందుకు వెళ్లాలి" అని. "కంఠశోష, నీవు అరవబోవుటయేకాని కదలడు కొంకింతయైన గజనేరు వెంకయ్యా" అని ఆపాట. ఇక్కడ అట్లాగేవుంది. పోయిన Budget Session లో అనేక విషయాలగురించి మంత్రులకు విన్నవించాము. ఆ కంఠశోష ఏమైందో అనేకవిధాలుగా జరిగిన అన్యాయాల గురించి చెప్పితే, వాటిని ఇంతవరకు విచారణకూడా చేయలేదు. మనకు ఒక సిద్ధాంతమంటూ లేదు. ఒకనీతి అంటూ కనబడలేదు. ఇప్పుడు మన అవసరాల కోసము ఒకపని చేస్తూ ఇంకోచోట మన అవసరంకోసం ఇంకోపనిచేస్తే ఈ పనికి ఆపనికి ఎంతో వ్యత్యాసం ఉండడంవల్ల పరిహాసానికి పాత్రులమవుతున్నాం. మొన్న నేను Speaker గారికి ఒక notice ఇస్తే Supplementary demands మీద మాట్లాడవచ్చు దానిని తీసేశామన్నారు. మార్కెటింగ్ కమిటీ elections 14వ తారీఖున nomination అయితే 12వ తారీఖునే telegram ద్వారా Postpone చేశారు. ఆ విషయాన్ని ఇక్కడకు తీసుకువస్తే emotion వల్ల ఈ motion జరిగింది అన్నారు. ఆముదమో లేక ఇంకేమాత్రలో వేసుకుంటే motions అవుతాయి గాని ఇక్కడ రోజూ అనేక motions వస్తుంటే, వాటన్నిటికి emotion ఎందుకు వస్తుందో, emotion వల్ల motion ఎల్లా అవుతుందో నా కర్థంకాలేదు. Elections సక్రమంగా జరగవని postpone చేశామన్నారు. ఎందుకు సక్రమంగా జరగవో నాకర్థం కావటంలేదు.

ఇప్పుడు పొగాకు season కాదు. ఇప్పుడు నారు వేస్తారు. నాటు వేసే సమయం వేరు. పొగాకు season, జిల్లాల్లో దాదాపుగా నవంబరులో మొద

లేదుతుంది. ఇది మంచి తీరికగాఉండే సమయం. ఇంతకంటె మంచిసమయం ఇంకొకటిలేదు. ఎన్నికలు వాయిదా వేయాలని చాలమంది కోరారన్నారు. ఎవరైనా కోరారేమో మాకు తెలియదు. కాని వారిజిల్లాలో శివయ్యగారు ముఖ్యులుగా ఉన్నారు వారు postpone చెయ్యమనలేదు. కాంగ్రెసు కమిటీవారు cantest చెయ్యడం న్యాయంకాదని చెప్పారేగా postpone చెయ్యవలసిందని వారు కోరలేదు. ఆ పత్రికలో వారి ప్రకటనకూడా చూశాము. కాంగ్రెసు సంఘాలలో జిల్లా కాంగ్రెసుసంఘం, రాష్ట్రకాంగ్రెసు సంఘంకంటె మెజారిటీ అభిప్రాయాలు వ్యక్తపరచే సంఘాలు ప్రజాభిప్రాయము వ్యక్తపరచే సంఘాలు ఇంకొకటిలేవు. వారు elections కావాలని కోరారు. ఏదో ఉద్దేశ్యం పెట్టుకొని వాటిని postpone చేయడం దానికి ఏవో కారణాలు చెప్పడం న్యాయంకాదు. Democracy మీద మన ప్రభుత్వానికి నమ్మకం ఉన్నట్లు లేదు.అందువల్ల ఎన్నికలను postpone చేస్తూఉంటారు. మనం ఏ Province నుంచి వచ్చామో ఆ రాష్ట్రంవారు ఇదివరకే elections జరిపారు. కాని మనం ఇంతవరకు జిల్లాబోర్డు ఎన్నికలను జరపలేదు. దానికి కారణం మన అశక్తతా? లేక ఎన్నికలమీద నమ్మకం లేక పోవడమా? లేక Special Officers చేతే పరిపాలన చేయించుకోవాలని కోరిక ఉండడమా? ఈ విషయాలను ఆలోచించాల్సి ఉన్నది. అట్లు ఆలోచిస్తే ప్రజాస్వామికం అనేపేరుతో మనం ఇక్కడకూర్చొని, ప్రజాస్వామికంమీద నమ్మకంలేక Special Officers చేతే పరిపాలన చేయించుకోవాలనే కోరిక ఉన్నట్లుగా వ్యక్తమౌతోంది. అంతకుతప్ప వేరే కారణాలు కనబడడంలేదు. అదేవిధంగా ప్రతి విషయంలోను కాంగ్రెసుకుగాని, కాంగ్రెసు తరఫున ఉండే ప్రభుత్వానికిగాని ప్రతిష్ఠతెచ్చేది నాకేమి కన్పించడంలేదు. ఇవన్నీ చెప్పాలంటే 2, 3 గంటలు పడుతుంది. అంతఎక్కువ time తీసుకోవడం నాకు న్యాయంకాదు.

Mr. DEPUTY SPEAKER:— ఇంకా మాట్లాడవలసిన సభ్యులు చాల మంది ఉన్నారు.

SRI M. VENKATA RAJU:—చిన్న విషయాలు మనవి చేస్తున్నాను. పంచాయితీ elections జరుగుతున్నాయి, ఆ elections జరిగేటప్పుడు అధికారులు వాళ్ళకు ఉండే అధికారాలను abuse చేయకుండా ఉండేటట్లుగా ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తే బాగుండేది. అంతే కాకుండా అధికారులకు ఇచ్చే instructions లో కూడా చాల అన్యాయమైనవి కొన్ని ఇచ్చారు. Elections కు వెళ్ళే Polling Officer కు క్రొత్తగా ఓటర్ల list లో 100 పేర్లు చేర్చారు. వీళ్ళ దగ్గర కూడా ఓటు తీసుకోండి అని order వెడుతుంది. మిగతా candidates కు కూడా తెలియదు. వారు nomination దాఖలు చేసేటప్పుడు ఉన్న ఓటర్ల list వేరు.

ఇప్పుడున్న ఓటర్ల list వేరు. సరిగ్గా Polling సమయానికి 100, 150, 200 ఓట్లు అదనంగా వస్తాయి. దానితో మొత్తం ఓటింగ్ అంతా తల క్రిందులవుతుంది. దాంతో మొత్తము election అంతా తల్లక్రిందులు అయిపోతూఉండేది. ఈ extra votes సంపాదించడానికి చెప్పడానికి వీలులేనటువంటి అవినీతిపనులు ఎన్నో చేశారు. అంతకంటే ఘోరమైంది ఆరవ ward లో majority ఎక్కువగా ఉంటే ఆరవ ward నుంచి 50 పేర్లు తీసుకువచ్చి నాల్గవ ward లో వేయించు కోవడం, అవి తాశీల్దారు వ్రాస్తే, పంచాయితీ ఆఫీసరుగారు దానిమీద ముద్ర వేసి పంపిస్తారు. ఇంతకంటె ఘోరము ఏమున్నదో మీరే ఆలోచించండి. వారు ఏ పార్టీ వారైనప్పటికినీ, ఇటువంటి కుతంత్రాలవల్ల మనకు అప్రతిష్ఠ వస్తున్నదని గమనించినట్లు లేదు. అన్నిటికంటె ఇంకొక విచిత్రమైన ఏర్పాటు చూస్తున్నాము. Election లో ఓడిపోతామని అనుకొనేవాళ్లు, ఏవో కారణాలు పెట్టుకొని ముందు ఒక writ petition వేయడము, అది పోగానె, మళ్లీ మంత్రిగారికి ఈవిధంగా wards చాలా అన్యాయంగా ఉన్నాయి, వీటిని చీల్చవలసిందని ఒక petition పెట్టడము, 14 వ తేది election fix చేసిఉంటె, elections postponed అని 13 వ తారీఖున telegram రావడం జరుగుతుంది ఇది మరీ అన్యాయంగా ఉన్నది.

THE HON. SRI A. B. NAGESWARA RAO :— ఒకసారి election date publish చేసినతరువాత, postpone చేయడానికి ఎవరికి అధికారములేదు, కోర్టులకుతప్ప.

SRI M. VENKATA RAJU :— ఈ విధంగా జరిగిన సందర్భాలు చాలా ఉన్నాయి. అటువంటి పంచాయితీబోర్డులు ఉన్నాయి. ఒకవేళ wards విషయంలో ఎవరికైనా అన్యాయం జరిగిఉంటె, elections అయినతరువాత మళ్లీ wards సరిచేయవచ్చు ప్రభుత్వంవారు. మేము మొట్టమొదటే ప్రధాన మంత్రిగారికి, ఈ మంత్రిగారికి, I. L. B. గారికికూడ, ఈవిధంగా, elections అయినతరువాత, అన్నిచోట్ల temporary Presidents ను appoint చేస్తున్నారని తెలుస్తున్నది. temporary Presidents వల్ల చాలా అన్యాయాలు జరుగుతాయి, కనుక temporary Presidents ను appoint చేయకూడదు అని విన్నవించుకొంటూ ఉత్తరము వ్రాశాము. ఆ విధంగా కొన్నిచోట్ల అన్యాయాలు జరిగాయి. బాపట్ల తాలూకాలో అన్నవరం అనే గ్రామంలో minority గా ఉంటే వారిని temporary President గా వేశారు. ఆయన ఫలానప్పుడు meeting జరుగుతుందని notice ఇచ్చారు. కాని majority ఉన్న అయిదుగురు సభ్యులు అక్కడికి వెళ్ళితే meeting లేదు. అప్పుడు వాళ్లు కూర్చొని ఒక ఆడ member ను ఎన్నుకొన్నారు. అట్లాగె, ప్రెసిడెంటు Election కు notice వచ్చింది. ఆ meeting చోటికి ఆ ప్రెసి

28th September 1956] [Sri M. Venkata Raju

డెంటు రాలేదు. వెంటనే వారొకరిని ఎన్నుకొన్నారు. వీరొకరిని ఎన్నుకొన్నారు. అయ్యా, ఇట్లా అన్యాయం జరిగింది అంటే, కోర్టుకు వెళ్లండి అని గవర్నమెంటు వారు అంటున్నారు. ఇట్లా జరుగుతుందని ముందుగా తెలుసు. ఈ విధంగా జరుగుతుందని తెలిసే, వారికి మేము మనవి చేశాము. దానికి, ఏదో rule ఉన్నది. Time bar అయినటువంటి వాటికి వేయము, time లోపల జరిగినటువంటి వాటికి వేస్తామని అంటున్నారు. న్యాయము జరగడానికి, అన్యాయం జరగకుండా ఉండడానికి, మీ ఉద్యోగస్తులను పెట్టుకొని జరిపించండి అంటే, కాదు temporary President ను వేస్తామని అంటున్నారు. Temporray Presidents గా వేయడానికి, majority ఉన్నవారియొక్క ఇదివరకు ప్రసిడెంటుగా ఉన్నవారియొక్క జాబితా ఒకటి నాగేశ్వరరావు పంతులుగారు వ్రాశారు. పోనీ ఆ ప్రకారంగా జరుగుతుందా అంటే, ఆవిధంగా జరగకుండా, majority లో ఉన్నవారిని వేయకుండా, minority లో ఉన్నవారిని వేయడం చాలా ఘోరమైన విషయము. పొన్నూరు చాలా major పంచాయతీ గ్రామం. అక్కడ majority లో ఉన్నవారు అంతకు ముందు అధ్యక్షులుగా ఉన్నటువంటి వారిని temporary President గా వేయకుండా కుతంత్రాన్నే ప్రధానంగా పెట్టుకొన్న ఇంకొక ఆయనకు order వేయించారు. అయ్యా ఈ విధంగా అన్యాయం జరిగిందని చెప్పితే, ఆయనను remove చేయడానికి వీలులేదు, ఏదైనా ఉంటే మీరు notice ఇవ్వాలన్నారు. పోనీ ఇది నిజమేనేమో అనుకుంటే, మంత్రిగారు ఒకచోట ఒక temporary President ను appoint చేసి వెంటనే మళ్లీ, పెద్దపెద్దవాళ్లు చెప్పగానే, ఆ appointment ను cancel చేశారు. అక్కడైతేనేమో నోటీసు ఇవ్వాలన్నారు. ఇక్కడమట్టుకు notice అక్కరలేకుండా చేశారు. కనుక ప్రభుత్వానికి నేనొక మనవిచేస్తున్నాను. మంచో, చెడ్డో ఒక పద్ధతి పెట్టండి. మీరు పెట్టిన విధానం abuse కాకుండా, దాన్ని ఉద్యోగస్తులు ఇష్టమువచ్చినట్లు ఉపయోగించుకోకుండా చేయండి. అయితే నాకు బాగాతెలుసు. ఈ కాంగ్రెసులోనే గ్రూపులు ఉన్నాయని, Parties ఉన్నాయని. మనపేరు కాంగ్రెసుగా లేదు. ప్రజా పార్టీవారు, ఇతర పార్టీలవారు అందరు కలిసినందువలన మన పేరు ఇంకొకరకంగా ఉన్నది. అభిమానం ఉండవలసిందే, ఏ పార్టీవారు ఆ పార్టీ వారికి చేసుకోవచ్చు. దానికి నేను కాదనను, అయితే ఆ చేసే పనులలో కూడ ఒక పద్ధతి ఉంటే బాగుంటుంది; ఆక్షేపణ లేకుండా ఉంటుంది. మీరు ప్రభుత్వములో ఉంటున్నవారు, మంత్రులుగా ఉంటున్నవారు, ఇది ముఖ్యంగా గమనించవలసి యుంటుంది. ఇందాక కమిటీలు వేసే విషయములో చాలా అన్యాయాలు జరుగుతున్నాయనేవిషయం వచ్చింది. అది నిజమే. ఏ విషయాలకు సంబం

Sri M. Venkata Raju] [28 th September 1956

ధించి కమిటీలు వేస్తున్నారో, ఆ విషయాలలో experts యొక్క opinion తీసుకోవడం గాని, కలెక్టర్లు ఇచ్చిన opinion తీసుకోవడంగాని కన్పడడంలేదు. ఆ విషయాలకు సంబంధించి, అందులో experts ను ఎవరిని వేయడంలేదు. ఉదాహరణకు దేవాలయాల Advisory Committee ఉన్నదనుకోండి. అందులో ఎక్కడైనా దేవునిమీద భక్తివిశ్వాసాలున్నవారినిగాని, దానధర్మములు చేసేవారిని గాని వేస్తే బాగుంటుంది. అదేవిధంగా Forest Department Advisory Committee ఉన్నది. దాంట్లో ఎవరినో వేశారు. వారి పేరు చెప్పమంటె మంత్రిగారు చెప్పలేదు. అట్లాగే వ్యవసాయానికి సంబంధించిన కమిటీలలో వ్యవసాయము, సాగు తెలియనటువంటి వారిని, ఆ కమిటీలలో వేయడం జరుగుతున్నది. అన్నిటికంటెముఖ్యంగా ప్రభుత్వం వారు ఒక order వేయడం, మళ్లీ రేపు దాన్ని రద్దుచేయడమనేది చాలా అన్యాయంగా ఉన్నది. ఈ విధంగా మా జిల్లాలో లంకభూముల వ్యవహారములో ప్రభుత్వము ఎవరో ఒకరికి orders వేయడము, మరి వారము తరువాత ఆ orders రద్దుచేసి ఇంకొకరికి వేయడము జరుగుతుంది. ఒకచోటేమో ఒకదానిని పది సొసైటీలకు పంచడము, ఇంకొకచోటేమో పదిమందికి పంచింది ఒకరు ఖర్చుపెట్టడము ఈ విధమైన వ్యవహారాలు అక్కడ జరుగుతున్నాయి. అన్నిటికంటె ముఖ్యంగా ఏ ప్రాంతములో సాగుభూమి ఉన్నదో, ఆ గ్రామంవారికి అది ఇవ్వకుండా, పోనీ rules ప్రకారం, 5 మైళ్ళ area లో ఉన్నవారికి ఇవ్వకుండా, బయట 20, 30 మైళ్ళదూరములోఉన్నవారికి ఇస్తున్నారు. ఇప్పుడు కాశేశ్వరరావుగారు చెప్పారు, బాపట్లలో college అంటే, అక్కడ అంతా ఇసుకపర్ర అన్నారు. ఇసుకపర్రలో కాకపోతే, రేగడభూమిలో గాని, కొండప్రదేశంలో గాని పెట్టినందువల్ల జబ్బులు రాకుండా ఉంటాయా ? ఇసుకపర్రలో ఒకజబ్బు ఉంటే, రేగడభూమిలో ఇంకొక జబ్బు ఉంటుంది. కనుక భూమినిబట్టి Veterinary College ని నిర్ణయించడం ఏమి న్యాయమో నాకు అర్థంకావడంలేదు. ప్రజాభిప్రాయమని చెప్పారు. ఊరికే తీర్మానాలు చేయడం గాని, మెమొరాండాలు ఇవ్వడం గాని జరిగిందంటే చాలదు. ఆ దృష్టితోచూడడంన్యాయంకాదు. Agricultural College ఉన్నచోటే, Veterinary College కూడ ఉంటే, ఆ course ను, ఈ course ను 1½ సంవత్సరం వరకు combined గా ఇవ్వడానికి వీలుగా ఉంటుంది.

అమెరికానుంచి కొంత మంది experts వచ్చారు. వారు కూడా యిదే అభిప్రాయము వ్రాశారు. విదేశాలలో గూడ Agricultural College, Veterinary College, యీ రెండూ separate గా లేవని అంటున్నారు. కలిసే ఉన్నవట. మనము కూడా అదే ప్రకారము ఒకేచోట యీ రెండు చేర్చి ఉంచాలి గాని, వేరు వేరుగా ఉంచడము మంచిది కాదు. ఉంచేటట్లయితే బాపట్లలోనా, లేకపోతే

28th September 1956] [Sri M. Venkata Raju

యింకొక చోటనా, ఆ ఊరిలోనా, యీ ఊరిలోనా, విజయవాడలోనా, కాక కృష్ణ ఒడ్డునా, గోదావరి ఒడ్డునా అనేది కాదు యిక్కడ విషయము. ఈ రెండు కోర్సులకున్నూ దాదాపు 1½ సంవత్సరము యించుమించుగా అవసరము ఉంటుంది గనుక, ఎక్కడనో ఒక చోట ఉండాలంటున్నారు కాబట్టి, యిప్పుడు Agricultural College బాపట్లలో ఎలాగూ పెట్టారు గనుక, Veterinary College గూడ అక్కడనే పెట్టండి. Experts opinion గూడ ఒకే చోట ఉంచమని అన్నారు. అయితే డిపార్టుమెంటు వారు బాపట్లలో ఉంచకూడదని వ్రాశారని తెలుస్తున్నది. ఆ విధంగా ఎందుకు వ్రాశారో నాకు అర్థము కావడము లేదు. బహుశ అక్కడ ఎక్కడ చూచినా ఇసుక పర్రలు ఉన్నవని కాబోలు. ఇసుక పర్రగా ఉండడము మంచిదేగదా. వేసవి కాలములో ఎంతో చల్లగా ఉంటుందని ఆలోచించినట్లు లేదు. విద్యార్థులకు గూడ వేసవికాలములో విశ్రాంతి తీర్చుకోటానికి సాయంకాలపు వేళలయందు చాలా చల్లగాను, హాయిగా ఉంటుంది. అట్లా గాకుండా విజయవాడ అని అంటే, వేసవి కాలములో ఎండ వేడిమి, వడగాడ్పులు అధికముగా ఉంటాయి. పాపము కాశేశ్వరరావుగారు బెజవాడ అని అన్నారని కాబోలు, వేసవి కాలములో జబ్బులు ఉన్నవారికి రక్తముచుక్కలు పడుతాయనే సంగతి ఆలోచించినట్లు లేదు. ఎక్కడ పెట్టినా, ఆ ప్రదేశము యొక్క వాతావరణము అన్ని విధాలా సుఖముగా ఉండాలిగాని, బెజవాడ అంటే, చలికాలములో విపరీతమైన చలి, వేసవికాలములో విపరీతమైన ఎండలు. ఈ రెండు భరించలేనంతగా ఉంటాయి. నేను బాపట్ల నియోజక వర్గమునుంచి వచ్చానన్ని చెప్పడము లేదు. బాబట్ల అనవద్దు, విజయవాడ అనవద్దు, మరొక చోట అని అనవద్దు. మెంబర్లు మా జిల్లాలో పెట్టమని అంటే, మా జిల్లాలో పెట్టమని అంటారు. ఇప్పటికే మనము వ్యక్తిగత భేదాభిప్రాయాలు పెట్టుకుని రాష్ట్రాన్ని ఆర్థికంగా బలము లేకుండా పాడుచేసుకున్నాము. ఈ విధంగా కాకుండాఈ courses ను గురించి స్థలమును గురించి experts' opinion కు పంపండి. వాళ్ళు ఎట్లాచెబితే అట్లా, అంతేకాని, Obula Reddi గారు మంత్రి అయితే నేనుకొన్ని ఆర్డర్లు వేయించుకోవచ్చునని కొందరు, లేదు గోపాలరెడ్డిగారు ఉంటే, నేను ఆర్డరు నా యిష్టము వచ్చినట్లు వేయించుకో గలను అని కొందరు ఈ విధంగా చేయకుండా, యిప్పుడు ఉన్న ఆర్డరును రద్దుచేయించటానికి ప్రయత్నించవద్దని నా కోరిక. ఈ విషయమును గురించి నేను ఒక పర్యాయము ముఖ్యమంత్రిగారిని అడిగితే, ఆంధ్ర యూనివర్సిటీలో Agricultural College ఉన్నది గాబట్టి, వెంకటేశ్వర యూనివర్సిటీలో Veterinary College పెట్టితే బాగా ఉంటుందని అన్నారు. గోపాలరెడ్డిగారు నెల్లూరు జిల్లావారు కాబట్టి కాబోలు, నెల్లూరు జిల్లా

వెంకటేశ్వర యూనివర్సిటీకి affiliate అయి యున్నది కాబట్టి, బహుశ దానిని నెల్లూరులో పెట్టాలనికాబోలు ఆ విధంగా చెప్పిఉంటారని అనుకోవలసి వస్తుంది. డిపార్టుమెంటువారుకూడ నెల్లూరులో పెట్టవచ్చునని వ్రాశారు. అందుకనే కాబోలు నెల్లూరుసంగతి ఎత్తకుండా, వెంకటేశ్వర యూనివర్సిటీ అని అన్నారు. పాపము! అందుకు మేము కాదనడములేదు. అందువల్ల నేను చెప్పేది ఆ యూనివర్సిటీ అని కాదు, యీ యూనివర్సిటీ అని కాదు, ఆ ఊరు అని కాదు, ఈ ఊరు అనికాదు, ఏదీ వద్దు, ఎవరూ చెప్పవద్దు. Experts' opinion తీసుకుని పెట్టించండి. బాపట్ల అనగానే, వెంకట్రాజుగారు జ్ఞాపకము వస్తారుకాబోలు. నేను చెప్పినట్లు చేయవద్దు. Experts నిర్ణయముopinion ప్రకారము చేయండి. అంతే నేను కోరేదల్లా. Experts' opinion కు అందరూ బద్ధులు అవుతారు. అంతేకాని వర్గాలను బట్టి, వ్యక్తులనుబట్టి, పార్టీనిబట్టి, ప్రభుత్వములో influence ఉన్నవారు చెప్పినట్లు చేయవద్దు. అట్లాచేస్తే, వారి వారి బలాబలములను బట్టి, అక్కడికి యీ రెండూ travel చేస్తాయి. దీనికి ఒక సిద్ధాంతముకూడ ఉన్నది అదేమిటంటే, ఒకరు ఒకటి చెబితే, అదికాదని చెప్పే సిద్ధాంతమే. అదా, ఇదా అనేది ఆలోచించాలి. దేనికైనా మంచి-చెడుగులు ఆలోచించి ఏర్పాటుచేస్తే మంచిది.

మరొక విషయముకూడ చెబుతాను. మన ప్రాంతానికి వస్తే, మన పార్టీ బలపడుతుంది అనే ఆలోచన కూడదు. అలాంటి పొరబాటుభావాలు తెస్తున్నందువల్లనే నేను చెప్పవలసి వచ్చింది. అలాచేస్తే, యీ ప్రభుత్వముగాని, దీని పరిపాలనగాని ఒక్క నిమిషమైనా ఉండలేదు. ఇప్పటికి ఒక సంవత్సరముగా జరిగిన పరిపాలన అంతాచూస్తే నాకు భారతములో ధృతరాష్ట్రుని కథ జ్ఞాపకము వస్తున్నది. ధృతరాష్ట్రునికి కళ్లులేవు, చెవులులేవు. చూడలేడు, వినలేడు. ఈ రెండూ చేయలేడు. అదే నేను ముఖ్యమంత్రిగారికి చెబుతున్నాను. కౌరవుల బిడ్డలైనా, పాండవుల బిడ్డలైనా యిరువురిని ఒకే విధముగా చూడాలి. భేదముగా చూడకూడదు. తన కుమారులమీద దయచూపించి, యితరుల పిల్లలమీద నిర్దయ చూపించకూడదు. ద్రౌపది వస్త్రాపహరణమునకు ప్రయత్నించినందువల్లనే భారత యుద్ధము జరిగింది. ద్రోణాచార్యులుబోటివారు ఎవరైనా ఒకరిద్దరు ఉండవచ్చు. అలాంటప్పుడు కూడ వారు ఆ మహాయుద్ధములో భస్మీపటలము అయిపోయినారు. అందువల్ల ప్రాంతీయ దురభిమానాలు, వ్యక్తిగత ద్వేషాలు పెట్టుకోకుండా, మనము చేసేదానివల్ల మనము యిచ్చే ఆర్డర్లవల్ల న్యాయము జరగాలి. ఎవరికీ అన్యాయము చేయకూడదు. ప్రజలయందు సద్భావము చూపాలి. ప్రజారాజ్యము కాబట్టి ప్రజల మన్ననకొరకు ప్రయత్నించాలని మనవిచేస్తూ యింతటితో విరమిస్తున్నాను.

28th September 1956]

THE HON. Dr. B. GOPALA REDDI:— అధ్యక్షా, వెంకటరాజు గారు చెప్పినదానిలో నాలుగైదు విషయాలను యీ సప్లిమెంటరి డిమాండ్లను గురించిన్నీ తక్కినవి general administration ను గురించిన్నీ చెప్పారు. Veterinary College విషయములో ప్రభుత్వము చేసినదానితో సభ్యులందరు ఏకీభవిస్తున్నారు. దానితో సంబంధములేని విషయములతో వ్యతిరేకించారు. కాబట్టి supplementary demands ను ఆమోదించటానికి అభ్యంతరము ఏమిటో నాకు అర్థము కాలేదు. Veterinary Cellege కొరకు మేము temparary buildings మాత్రమే కట్టాము. ఆ విషయములో వెంకటరాజుగారు అనుకునేదంతా ఊహాగానమేగాని మరేమికాదు. ఏదైనా అభ్యంతరము ఉంటే మొట్టమొదట మాట్లాడినటువంటి కాశేశ్వరరావుగారికి, సత్యనారాయణరాజుగారికి ఉన్నదిగాని, వెంకట్రాజుగారికి ఆక్షేపణలేదు. కాశేశ్వరరావుగారు చెప్పినదానికి నేను యిప్పుడే సమాధానము చెబితే మంచిదని అనుకుంటాను. ఇకపోతే యీ కాలేజీ తిరుపతి యూనివర్సిటీలో ఉండాలా, లేక ఆంధ్ర యూనివర్సిటీలో ఉండాలా, కృష్ణాతీరములో ఉండాలా, బాపట్లలో ఉండాలా అనేదానికంటే, హైదరాబాదులో ఒక కాలేజీ ఎలాగూ ఉన్నదికాబట్టి, దీనిని యిప్పుడు abolish చేయటానికి వీలుఉన్నది. హైదరాబాదు కాలేజీని improve చేయాలంటే దానికి కావలసిన పరికరాలు ఎన్నో supply చేయవలసి యున్నది. అక్కడ ఒక కాలేజీ పెట్టుకుని, మరల ఆంధ్ర ప్రాంతములో మరొకటి అవసరమవునా, కాదా అనే విషయము మనము చూచుకోవాల్సి ఉంటుంది. రెండు కాలేజీలకు డబ్బు యివ్వటానికి కేంద్రమువారు సిద్ధముగా లేరు. ఒక కాలేజీకి అంటే యిస్తారుగాని, రెండింటికి యివ్వరు. పోయిన సంవత్సరమే ఒక కాలేజీ start చేసి, temparary buildings కట్టించాము. ఆ ఖర్చు పెద్దదుబారా ఏమీకాదు. కాబట్టి మనకు ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత, యీ కాలేజీని హైదరాబాదులో ఉంచడమా, లేకపోతే బాపట్లలో ఉంచడమా అనేది, అక్కడికి పోయిన తరువాత ఆలోచించుకో వచ్చును. (Interruption) మనము రెండు కాలేజీలను భరించుకోగలమా అన్న విషయము ఆలోచించుకోవలసి యుంటుంది. Composite Madras State కు అంతటికీ ఒకటే కాలేజీ ఉన్నది. అంతపెద్ద State కు ఒకటే కాలేజీ ఉన్నప్పుడు, మన ఆంధ్రప్రదేశ్ అంతకంటే చిన్నది అయినప్పుడు, మనకు రెండు కాలేజీలు అవసరము లేదనుకుంటాను. మనకు మూడుకోట్ల జనాభా ఉంటే, మద్రాసు State కు అయిదుకోట్లు జనాభా ఉన్నాకూడ, వాళ్ళకు ఒకటేకాలేజీ ఉన్నది. కాబట్టి హైదరాబాదులో ఉన్న కాలేజీనిబట్టి రెండా, ఒకటా అనేది ఆలోచించుకోవలసి ఉంటుంది. హైదరాబాదులో దానిని abolish చేయటానికి ప్రస్తుతము వీలుండదు. ఇప్పుడు తాత్కాలి

Dr. B. Gopala Reddi] [28th September 1956

కంగా buildings కొరకు supplementary demands పెట్టాము, దానికి వెంక ట్రామాగారికి ఆక్షేపణ లేదనుకుంటాను. తక్కిన విషయాలు ఏమైనాఉంటే తరువాత చూచుకోవచ్చును.

THE HON. SRI A. B. NAGESWARA RAO :— అధ్యక్షా, వెంకట్రామాగారు యీ Supplementary demands ను గురించి మాట్లాడుతూ పంచాయితీబోర్డు elections విషయము మాట్లాడారు. ఆ విషయమునుగురించి నేను clarify చేయదలచుకున్నాను. వారు చెప్పినదానిలో election date notify అయేటప్పటికి ఒక ఓటర్సు లిస్టు, తీరా elections వచ్చేరోజుకు మరొక ఓటర్సు లిస్టు ఉన్నదని అన్నారు. ఈ విషయము నిజమే. దానికి కారణము లేకపోలేదు. ఒకరు ఓటరుగా చేరటానికి అభ్యంతరము పెట్టటానికి అవకాశము లేదు. Election Commission Rules ప్రకారము Voters list లో ఎప్పుడుపడితే అప్పుడు ప్రతివారు ఓటరుగా చేరవచ్చు. Registration Officer list ను తయారు చేసినవారముగోజులు అయినతరువాత రూల్సుప్రకారము దానిని confirm చేసి, దానిని పంచాయితీదార్లకు పంపించి, తరువాత దానిని publish చేస్తే అది అప్పుడు amended voters list క్రిందకు వస్తుంది. అప్పుడే అది అమలు జరుపబడుతుంది. కాబట్టి యిటువంటి మార్పులు జరుగుతున్నమాట నిజమే. Election కార్యక్రమము అంతా రూల్సుప్రకారమే జరుగుతుందని మనవి చేస్తున్నాను.

రెండవ విషయము temporary President ను appoint చేసేటప్పుడు ఒక ఊరిలో ఒక విధముగాను, యింకొక ఊరిలో మరొక విధముగాను చేశారని అన్నారు. నిజమే. మొట్టమొదట temporary President ను appoint చేసేటప్పుడు, Local Board subordinates కొద్దిగా తప్పుచేశారని తెలిసింది. అదిగూడ నోటీసు యివ్వకుండా చేశారని తెలిస్తే, ఆ విషయము Law department ను consult చేస్తే, show couse notice యివ్వకుండా remove చేయటానికి వీలులేదని Law department చెప్పినతరువాత, show cause notice యిచ్చినతరువాతనే appoint చేయడము జరిగింది. ఇదిగాక వాళ్ళుయిష్టము వచ్చినట్లుగా ఇకమీదట చేయకుండా తగిన instructions, suggestions యిచ్చి, వాటిప్రకారము జరుపమని ఉత్తరువులు యిచ్చాము. ఇంకను ఎక్కడైనా ఏదైనా Local Board subordinates తప్పుచేస్తే ఆ విషయము ప్రభుత్వము notice కు తీసుకునివస్తే, ప్రభుత్వము తప్పకుండా చర్య తీసుకుని సవరిస్తుంది.

ఇదిగాక మరొక విషయమును గురించి చెప్పారు. Election dates notify అయినతరువాతకూడ ప్రభుత్వంనుంచి ఆర్డర్లు వచ్చినవని చెప్పారు. ఆ విషయము సరియైనది కాదని అంటున్నాను. అలాంటి irregularities, తప్పులు ఏమైనాఉంటే,

అవి ప్రభుత్వము నోటీసుకు తీసుకువస్తే, ఆ విషయములు సవరించటానికి తప్పకుండా చర్య తీసుకోటానికి ప్రభుత్వము సిద్ధముగా ఉన్నదని నేను వారికి మనవి చేస్తున్నాను.

SRI P. SURYANARAYANA :— ఉపాధ్యక్షా, మాది శ్రీకాకుళం జిల్లా. ఆఖరుపడిన జిల్లా. దానికి 5 సంవత్సరాల క్రింతం జిల్లా హెడ్ క్వార్టర్సుగా డిక్లేరు చేసారు. పేరుకు శ్రీకాకుళం జిల్లాయేగాని నేటివరకు భవనాలు లేక కొన్ని ఆఫీసులు ఇంక అక్కడకు రానేలేదు. గవర్నమెంటు ఆఫ్ ఇండియావారు పోలీసు వారిగురించి 29 లక్షలు ఇచ్చారు. దానితో జిల్లా సూపరింటెండెంటు ఆఫీసు సిబ్బందికి ఇళ్లు కట్టించాలని ఎన్నిసార్లుచెప్పినా శ్రద్ధవహించలేదు. జిల్లాకలక్టరు ఆఫీసుకు 8 లక్షలు ఇచ్చి బిల్డింగు కట్టడానికి మన చీఫుమినిస్టరుగారే పునాది వేశారు. పని జరుగుతూఉంది. మొన్న మన ముఖ్యమంత్రిగారికి చూపించినాము. గాని ఎస్టిమేట్లు తగ్గించినట్లు వింటున్నాము. అలాచెయ్యకుండా కలక్టరు ఆఫీసును అక్కడకు తీసుకువెళితే ప్రస్తుతముఉన్న ఆఫీసు మరికొన్నిటికి ఉపయోగపడుతుంది ఇప్పటివరకు T. D. C. ఆఫీసు అద్దెకొంపలోనే ఉంటున్నది. ఇక్కడ కలక్టరు ఆఫీసు తయారుఅయితే ఆ ఆఫీసులను శ్రీకాకుళం తీసుకురావడానికి అవకాశం కలుగుతుంది. సెంట్రలుగవర్నమెంటు ఇచ్చిన 29 లక్షలతో పోలీసు ఆఫీసు కట్టిస్తే జిల్లా కలక్టరు, D. S. P. ఒకేచోట ఉండవచ్చును. ఈ విషయం ప్రభుత్వానికి జ్ఞాపకం చేస్తున్నాను.

కళింగపట్నం శ్రీకాకుళానికి 18 మైళ్ల దూరములో ఉంది. వంశధారనది ఒడ్డున ఉన్నందున ఈ సంవత్సరం వరదలకు కళింగపట్నం, ఊరవిల్లి, గార కొట్టుకు పోయి నదీగర్భములోకి వెళ్లిపోతున్నవి. అక్కడ ఒక పురాతనమైన దేవాలయము ఉన్నది. ఈ దేవాలయము మునిగిపోతే పునర్నిర్మాణం చెయ్యడానికి అవకాశము ఉండదు. గ్రామంపోతే మళ్లీ కట్టుకోవచ్చును. ఈ విషయం ముఖ్యమంత్రిగారు చూచేఉన్నారు. కాబట్టి సెంటరుతో సంప్రతింపులు జరిపి గ్రాంటుతెప్పించి, జిల్లా బోర్డుడబ్బు కొంత ఖర్చుచేసి అక్కడ పని చేయించవలెనని మనవిచేస్తున్నాను.

మాకు కాలేజిని ముఖ్యమంత్రిగారే ఇచ్చారు. ఎన్నిసార్లుచెప్పినా ప్రభుత్వం దఖలు పుచ్చుకొనలేదు. మూడునాలుగుచోట్ల తాటాకుల పాకలలో ఉన్నది. దీనికి ప్రభుత్వం Building కట్టించాలని మనివి చేస్తున్నాను.

కళింగపట్నం ఇదివరకు చిన్న ఓడలరేవు. ఎగుమతి దిగుమతులు జరుగుతూ ఉండేవి. అక్కడ పోర్టు ఆఫీసు ఉంది. మన ప్రభుత్వంకూడా చిన్న రేవులక్రింద

ప్రకటించారు. ఇది ముఖ్యమైన రేవుపట్టణంకాబట్టి దానిని అభివృద్ధి చెయ్యవలెనని చెప్పుతున్నాను.

SRI V. GOPALAKRISHNA :— అధ్యక్షా, గవర్నమెంటు ప్రతిపాదించిన supplementary expenditure ను నేను బలపరుస్తూ కొన్ని సూచనలు చేస్తున్నాను. మంతెన వెంకటరాజుగారు చెప్పినట్టు రెండు గ్రూపులలో ఉన్న ప్రజాపార్టీవారిని రెండు గ్రూపులవారు sandwich చేస్తూ ముక్కుపట్టుకొని పనులు చేయించుకొంటున్నారని చెప్పడానికి ఉద్యుక్తుడను అయినాను.

Mr. DEPUTY SPEAKER :— బడ్జటును గురించి చెప్పండి ఎవరో పార్టీలవారు ఇద్దరు sandwich చేసారంటే కష్టం వస్తుంది.

SRI V. GOPALAKRISHNA :— జిల్లాలలో రోడ్లు improvement చేస్తేనేగాని అధికోత్పత్తిచేసే పంటలు సకాలములో బస్తీలకు తీసుకొనిరాకపోతే ప్రయోజనము లేదు. వ్యాపారము అభివృద్ధి చెందదు. జిల్లాబోర్డు రోడ్లుగాని, హైవేసు రోడ్లుగాని అతిహీనస్థితిలో ఉన్నవి. ఉదాహరణకు లక్ష్మీనరసాపురంనుంచి పిఠాపురం మూడు మైళ్లు ఉన్నరోడ్డు 5, 6 అడుగుల లోతు గోతులతో ఉన్నది. రెండు బస్తాల అమోనియం పిండి తీసుకువెళ్లడానికి 2 బస్తాలకు 1-8-0 అద్దె పుచ్చుకుంటున్నారు అంటే రోడ్లు ఏ స్థితిలో ఉన్నవో తెలుస్తుంది. ప్రభుత్వానికి ఎంత గౌరవముగా ఉంటుందో తెలియదు. ఈ రోడ్డుమీద ఒక్క పాగా తాలూకాలో చెరుకువల్ల Sugar Cane Cess Fund క్రిందను మరో 6, 7 లక్షలు వసూలు అగుసుంది. ఈ Fund రహదార్ల అభివృద్ధికి, Sugar Cane research కోసము ప్రత్యేకము వసూలుచేసి జనరలు Funds క్రింద ఉపయోగించుకొంటున్నారు. ఇతర విధములుగా ఖర్చుపెట్టుకొనడము విచారకరమైన విషయము. ఈ విషయముపై ప్రభుత్వము శ్రద్ధవహించి కొంత proportion అయినా రోడ్లకు వినియోగించి రోడ్లను బాగుచేయించవలెనని ప్రార్థిస్తున్నాను. కమ్యూనిటీ ప్రాజక్టువారి సహకారముతో పనిచెయ్యవలెననే విషయము ఒకటుంది. జిల్లా బోర్డువారి ధనాభావంవల్ల ప్రజలు 25% డబ్బుఇవ్వడానికి ఉత్సాహముగా ఉన్నప్పటికి ఈ Cess Fund లో నుంచి కొంతైన ఖర్చుచెయ్యకపోవడము విచారకరము. మావద్ద వసూలు చేసిన 6 లక్షలలో కొంతైనా ఖర్చు చెయ్యవలెను. మన agriculture మంత్రిగారు ఇందు విషయమై ఆర్డర్లువేసి కృషిచెయ్యవలెనని కోరుతున్నాను. పిఠాపురం constituency లో రోడ్లు ఏ విధముగా ఉన్నవో మంత్రులు వచ్చిచూస్తే తెలుస్తుంది. వారినికుర్చీలో కూర్చోపెట్టి తీసుకువెళితే అవసరం వచ్చిన

చోట వారిచేత car తోయిస్తే ప్రజల బాధలు తెలుస్తవి. ఇప్పుడు నేను చెప్పిన దానిని పురస్కరించుకొని రహదార్ల అభివృద్ధికి కృషిచేస్తారని ఆశిస్తున్నాను.

మాది ఎక్కువగా జమీందారీ ప్రాంతము. Abolition అయినా నీటివనర్లు పంపకముచేసి అజమాయిషీ జరుగుతూ ఉన్నది. అప్పుడు ఉన్న జమీందారీ ఉద్యోగస్తులను గవర్నమెంటు సర్వీసులోకి తీసుకొని వారిని ఆ ప్రాంతములోనే ఉంచినారు. వీరు ప్రభుత్వ జీతం తీసుకొని జమీందారీ influence తో పనిచేస్తున్నారు. ఆ జమీందారుకు అనుగుణముగా ఉండే పాతపంథాన నడుస్తున్నారు. ఉదహరణకు లంకలు, పొరంబోకులు జమీందార్లు grow more food క్రింద అమ్మి పార వేశారు. ఈనాడు ప్రక్కన ఉన్న రైతులు కలుపుకిందకి అర్జీ పెట్టుకుంటే సరైన information సేకరించకుండా ఆ పాయింటు ఇదివరకే settle అయిపోయింది అంటారు. పార్టీ కక్షలవల్ల పిటిషన్లు పెడుతున్నారంటారు. ఇది మునసబు కరణాలతో కాకుండా ట్రాన్సుఫరు చెయ్యవలెను. ఏలేటి నదిలో మాకు నీరు వస్తుంది. ఈ పరిస్థితులలో లంకలు పెరిగిపోయి నీరుకూడా తక్కువ వస్తుంది. దీనికి P. W. D. అజమాయిషీ; రివెన్యూ డిపార్టుమెంటు క్రింద నీటి పంపకం; ఒకరు ఒకవైపు, మరొకరు మరొకవైపు అజమాయిషీచేయడం మూలంగా నీటి పంపకం సరిగ్గా జరుగకుండా జమీందారుల క్రింద ఉంటేనే బాగుంటుందేమో అనుకునేట్లు ఉన్నది ప్రభుత్వ పోకడ. మా జమీందారీలో మాత్రమే కాదు. ప్రతి జమీందారీలోను ఇదే handicap ఉంటున్నది. జమీందారుల తరపున ఉండే ఉద్యోగస్థులను integrate చేసే సందర్భంలో వారిని ఆ ప్రాంతంలోనే హెచ్చుగాఉండునట్లు కాకుండా ఇతరప్రాంతాలకు బదిలీచేసి ఇతర ప్రాంతాలలో నుండేవారిని ఈ ప్రాంతాలకు బదిలీచేస్తే ఇబ్బందులు లేకుండా ఉంటాయి. ఇంక Local Administration Department లో జరిగే అవకతవకలు సంగతి. మంతెన వెంకట్రాజుగారు చెప్పారు— వారు చెప్పినదానిలో కొన్నింటితో ఏకీభవిస్తున్నాను. కొన్నింటితో ఏకీభవించడంలేదు. పంచాయితీల ఎన్నికల విషయంలో మెజారిటీ పార్టీ తరపున కాకుండా మైనారిటీ పార్టీ తరపున వేశారని చెప్పారు. మెజారిటీ వారెవరో, మైనారిటీ వారెవరో గవర్నమెంటు ఉద్యోగస్థునికి ఏమి తెలుస్తుంది? ఆయన బుద్ధికి తోచిన విధంగా వేశారు. కొన్నిసందర్భాలలో గవర్నమెంటు ఉద్యోగస్థులు ఖచ్చితమైన వర్గదృష్టిని అవలంబించి చేసిన పనులున్నాయి. ఈ విధంగా చేయకుండాఉంటే ప్రభుత్వానికి ఈ అప్రతిష్ఠ వచ్చిఉండేదికాదు. ఉదాహరణ ఒకటి చెబుతున్నాను. మైనరు పంచాయితీలలో చేతులు ఎత్తే ఎలక్షన్లు ఉన్నాయి. నంగితొత్తు అనే గ్రామంలో ఒక వార్డులో ఎలక్షను జరుగుతుంటే,

Sri V. Gopalakrishna] [28th September 1956

మరొక వార్డులో candidate గా నిలబడిన ఆసామీ ఈ వార్డులోనికి agent గా రాగానే అక్కడ కూర్చున్న 3 వ ఫారం fail అయిన ఎలక్షను ఉద్యోగి నీవు ఒక చోట candidate వి కాబట్టి ఇక్కడ agent గా ఉండడానికి వీలులేదని నిరాకరించాడు. ఇది ఏ రూల్సులోను. తనకు తానుగా రూల్సు సృష్టించుకున్నాడు. ఈ విధంగా చేస్తున్నారని అంటే గవర్నమెంటు మాకు రిపోర్టు చేయండి అంటారు; లేదా కోర్టుకు వెళ్లండి అంటారు కోర్టులకు వెళ్ళి అక్కడ ఎవరో ఒకరు గెలిస్తే వారిచేత పరిపాలన జరిపించడానికా మీరు పంచాయితీ ఎలక్షన్లు జరిపిస్తున్నది ? సక్రమమైన పద్ధతిలో ఎలక్షన్లు జరిపించి పరిపాలన సాగించడానికి రహస్య బాలటు తీసి ఈ రకంగా చేశామ్ము అని అంటున్నారు. పకీరు గుండపాలెంలో ఎలక్షన్లు జరుగుతున్నపుడు ఒకవైపు ఏజెంటును దూరంగా కూర్చోబెట్టారు. ఏజెంటును రూల్సు ప్రకారం ఎలక్షను ఉద్యోగి ప్రక్కన కూర్చోబెట్టుకోవాలి. Mark చేసిన సంగతి వారికి తెలియాలి; ఎవరికి ఎన్ని ఓట్లు వచ్చాయి అనే సమాచారం ఇవ్వాలి. రూల్సు ఈ రకంగా ఉన్నప్పటికి ఏజెంటును కనుచూపుమేరలో కూర్చోబెట్టారు. ఒంటిగంటకు పంచాయితీ ఆఫీసరు వచ్చి చూసి ఇది అన్యాయం అని చెప్పి దగ్గరగా కూర్చోబెట్టాడు. ఈ ఎలక్షను జరపడంలో అన్యాయం జరిగిందని written గా పెటీషన్ పెట్టినా ఇంత వరకు దానిని గురించి ఎటువంటి enqiry జరుపలేదు. సరిఅయిన పద్ధతులలో ఎలక్షన్లు జరిపించడంలేదని రిపోర్టు వ్రాసిన ఎలక్షన్లు జరిపిస్తున్నారంటే ఇతర గ్రామాలలో ఉండే ప్రజలకు ఈ ఉద్యోగస్థుల మీద ఎటువంటి నమ్మకం ఉంటుందనే సంగతి ఆలోచించాలి, మరొక గ్రామంలో 29 వ తారీఖున ఎలక్షను జరుగ బోతోంది. ఒక వార్డులోనే ముగ్గురు మెంబర్లకు జరగ వలసి యున్నది. ముగ్గురు మెంబర్లు చేతులు ఎత్తి ఎన్నుకోవలసిన వాళ్ళే, ముగ్గురుకి కూడా పోలింగు స్టేషను ఒకచై ఉండాలి, రెండింటికి ఒక చోట, మూడవ వానికి ఒకటిన్నర ఫర్లాంగుల దూరంలో మరొక చోట పోలింగు స్టేషన్ పెట్టినారు. అక్కడ వోటు చేసి ఇక్కడకు తిరిగి వచ్చి ఫలానా వానికి వోటు చేస్తున్నాననీ తిరిగి చెప్పవలెనా ? ఇటువంటి రూల్సును తమకు తాముగా సృష్టించుకునే ఉద్యోగుల చేతనే ఎలక్షన్లు నడిపించ దలుచుకుంటే జిల్లా బోర్డులకు కూడా ఎంతో సులభంగానే ఎన్నికలు జరిపించ వచ్చునే ? అధ్యక్షా, ఎలక్షను కమిషన్ వారికి తెలియదేమో కాని పంచాయితీ బోర్డు staff దేశం మొత్తం మీదనే లిస్టులో ఎలక్షన్లు జరిగిన లిస్టును ఇచ్చే స్తోమతను కలిగి యున్నారు. చెప్పుకుంటే సిగ్గు. ఇటువంటి పనులు చేసే ఉద్యోగస్థులు ఉంటుంటే పగడ్ బందీ అయిన Policy పెట్టుకొని నిర్దుష్టమైన కార్యక్రమాన్ని అమలు చేయించడానికి సిద్ధంగా ఉన్న కాంగ్రెసుకు ప్రతిష్ఠ వస్తుందో, అప్రతిష్ఠ

వస్తుందో ఆలోచించండి, మంత్రులు, శాసన సభ్యులు laws అనువదించే ఉద్యోగులలో ఉండే కుంటితనాన్ని ఈనాటికైనా గమనించి అవునా, కాదా అని స్థిరపరుచుకుని తగ్గశిక్ష విధించి కట్టుదిట్టం చేస్తేనే కాని ఈ అక్రమాలు పోవు. అంతవరకు ఈ group systems ఇట్లాగే ఉంటాయి. మాలో మేము తిట్టుకోడం, opposition వారిదృష్టిలో హాస్యాస్పదం కావడంజరుగుతూనే ఉంటుంది, ఒకటిన్నర సంవత్సరాలనుంచి మేము వస్తున్నాము; ఏదోచెబుతున్నాము, ఈ తంతు జరుగుతూనే ఉన్నది. ఒక్కసారిఅయినా మంత్రివర్గసభ్యులలో ఎవరయినా నా డిపార్టుమెంటుకు సంబంధించి ఫలానా అంశాలు సభలో చెప్పారు; ఫలానా అంశాల విషయంలో విచారణచేశాము; చర్య తీసుకొనవలసిన సందర్భాలలో చర్య తీసుకొన్నాము; పర్యవసానం ఇది; లేదా, మీరు చెప్పినది సత్యానికి దూరంగాఉన్నది-అని చెప్పి ఉన్నారా ? లేదు. ఇది democratic విధానంకాదు. అందరికి బాధ్యతవహించి కొంతమంది ప్రభుత్వం నడిపించడమన్నది చెప్పడానికైతే ఉన్నది కాని implementation లో లేదు. నేను మంత్రివర్గంవారిని ఒక విషయం కోరుతున్నాను, మేము ఏదో పార్టీ దృక్పథంతోనో, ఆఫీసర్లు మా చెప్పుచేతల్లో లేరనో అనుకోకుండా మేము చెప్పినది సబబుగావుంటే చర్య తీసుకోవలసియున్నది. అలాకాకుండా ఉన్నంతవరకు వర్గవిభేధాలతో చెలగాటం ఆడుతున్నంతవరకు ఎంత నిర్దుష్టంగా పాలసీవున్నా, ఎంత నెహౄగారు చెప్పినా శాశ్వతమైన ప్రజాప్రభుత్వం ఏర్పడదని తమద్వారా మంత్రివర్గంవారికి విజ్ఞప్తిచేస్తున్నాను.

SRI P. NARASIMHAPPA RAO:— ఉపాధ్యక్షా, ఈ సప్లిమెంటరీ బడ్జెటు డిమాండ్లపై ఇంతవరకు చాలమంది సోదరులు మాట్లాడారు, నాకువున్న ఆనందం ఇంకా హెచ్చు ఆనందంగా అయినది. ఏక్ నిరంజన్; దోసుఖ; తీన్ గడబిడ్ అన్నారు. మూడుపార్టీలు కలిసి ఐక్య కాంగ్రెసుఅని పేరుపెట్టుకుని ఈవిధంగా ఉంటున్నందుకు అందులోనుంచి మేము బయట పడినందుకు మాకు చాలా ఆనందం కలిగినది. కమిటీల విషయమై వెంకట్రాజుగారు చెప్పారు. ముఖ్య మంత్రిగారు కమిటీల విషయమై పట్టుదల తీసుకోరని నేను అనుకుంటున్నాను. మంత్రివర్గంమీద అంతా వదలిఉంటారు. కాని బాధ్యత వహించవలసినది ముఖ్య మంత్రిగారే, మైనార్టీ వర్గాలకుకూడా కమిటీలలో ప్రాతినిధ్యం ఇవ్వాలనేముక్క మొదటనుంచి వారికి తెలుసును. అన్ని పార్టీలవారికి representation ఇస్తున్నాము అంటున్నారు. అనుభవం ఉన్నవారినే వేస్తున్నారా అంటే అప్రకారంగా లేదు, Oils Seeds Committee member గా ఢిల్లీకి పి. పుండరీకాక్షాచారిని పంపినారు. ఆయిల్ విషయమై ఆయనకు ఏమి తెలుసు ? ఆ business గురించి మాత్రం ఏమి తెలుసు? ఏ అనుభవంచూసి పంపించారు? ఏకారణాలవల్ల ఈ ప్రకారంగా

Sri P. Narasimhappa Rao] [28th September 1956

పంపించినారు? రైతు అనుకుందామా అంటే రైతుకాదు. మీఇష్టం వచ్చినవాళ్లను పంపించినాము అని అంటే అర్థంఉంటుంది. ఫారెస్టు కమిటీలో మీ ఇష్టంవచ్చిన వాళ్లను వేయడం కోసమే పేర్లను బయట్నపెట్టడంలేదు. Forestsకు దగ్గర ఉన్న వాళ్ళను అనుభవం ఉన్నవాళ్లనచూసి వేస్తున్నారా? లేదు. పంచుకోడానికి వేసు కుంటున్నారు. N. E. S. Blocks మీరు పంపకం చేసుకున్నారు. ఇదివరలో ఇది వరకు ఉన్న block areas అనుసరించి మిగతావి వేస్తాముఅని అన్నారు. ఆ ప్రకా రమే మీరు వేశారాఅంటే లేదు. ఒక్కొక్కమంత్రి రెండు రెండు ముక్కలు చొప్పున తీసుకుని వారి ఇష్టంవచ్చినట్లు వారు వేసుకున్నారు. మొదట అనుకున్న పద్ధతిలో ఇవ్వలేదు. వెంకట్రావుగారిని రెండుసార్లు అడిగితే block areas ను అనుసరించి ఉన్నచోట continuation గా ఇస్తాము అని చెప్పారు. కాని క్రిందటి 22వ తారీఖున వోటింగు వేసుకుని జున్నముక్కలు పంచుకున్నట్లు మంత్రులు ఒక్కొక్కచోట, ఒక్కొక్కఊరు వేసుకున్నారు. దీనిని selfishness అనాలో ఏమనాలో తెలియదు. మాజిల్లాలో చూపిస్తాను. మీరు ఒక policy నిశ్చయించు కుంటే ఆప్రకారం నడవండి.

అంతేగాని individual గ మా తాలుకా area లో మేము బాగుచేసు కొంటామంటే సబబా? మొట్టమొదటగా నేను ముఖ్యమంత్రిగారిని మాకు ఒక మూడుమాసాలు ఇవ్వండి. కావలిసిన పనిచేసి మా area ను బాగుచేసుకొంటామని అడిగాను. ఆప్రకారం దయఉంచి ఇవ్వండి. Individual గ చేసుకొనడం మంచిది కాదని ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను. మద్రాసులో మన command లో లేని గవర్నమెంటుకు, ఇప్పటిదానికి ఏమీ తేడా లేదు. అంకెలుమాత్రం కనిపిస్తున్నవి. మాజిల్లాలో ఇదివరకు వారు ఏమి చేసినారంటే, సర్కారు జిల్లాల వారు అంకెలువేసేవారు. ఈడబ్బు తీసుకొనివెళ్లి అరవదేశంలో ఖర్చుపెట్టేవారు. ఇప్పుడు మాజిల్లా backward జిల్లా అని తెలుసును. అంకెలుమాత్రం మా జిల్లాకు కనబడుతున్నాయి. కాని ఇప్పుడు ఖర్చుచేయడంమటుకు అన్నిటిలోకి పూర్తిగా మా జిల్లాలో తక్కువ ఖర్చు చేశారు. Srikakulam కలెక్టరు ఆఫీసు కోర్టుక్రింద మీరు కొంత డబ్బు కేటాయించారు, ఆడబ్బు ఇప్పుడు తగ్గించివేశారు.

THE HON. Dr. B. GOPALA REDDI :— అధ్యక్షా, శ్రీకాకుళం కలెక్టరు ఆఫీసు Building కు మొదట 8 లక్షల రూపాయలు, తర్వాత ఈ సంవత్సరం Budget లో 6 లక్షల రూపాయలు చూపించాము. కాని పదేపదే Planning Commission వారు, Government of India వారుకూడ non-plan expenditure ను cut down చేయవలె, deficit ఎక్కువ అయిపోతున్నది, advance

ఇచ్చుటకు వీలులేదు అని తాఖీదులు యిస్తున్నపుడు, మేము ఏమి చేశామంటే, 3 లక్షలు ఈ సంవత్సరం ఖర్చుపెట్టండి. తతిమ్మాది పై సంవత్సరం ఖర్చుపెట్టండి అని చెప్పామేగాని యింకేమి చేయలేదు. కలెక్టరు ఆఫీసు బిల్డింగు non-plan expenditure. Plan లో ఉండేదికాదు. ఆర్థిక పరిస్థితులు తెలుసుకోకుండా, శ్రీకాకుళాన్ని మేము ఉపేక్ష చేస్తున్నా మనుకోవడం న్యాయంకాదు. 8 లక్షల Building పని జరుగుతుంది. ఈ సంవత్సరం మూడులక్షలు ఖర్చవుతుంది. పై సంవత్సరం కొదమది అంతా provide చేస్తాం. Srikakulam కలెక్టరు ఆఫీసు విషయంలో మీరు బెంగ పెట్టుకోవద్దు అని నా మనవి.

SRI P. NARSIMHAPPA RAO :—ముఖ్య మంత్రిగారు చెప్పింది మేము ఒప్పుకొన్నాము. తప్పకుండా పని జరుగుతుందని మాకు నమ్మకం వుంది. అయినప్పటికి వారు foundation వేశారు. ఎంత త్వరగా అయితే అంత బాగా ఉంటుందని మా కోరిక. కాని మిగతా మంత్రులంతా యీ సంవత్సరం తగ్గించ డానికోసం కోరినందువల్ల వారు ఒప్పుకొని వుంటారని నేననుకుంటాను. తొందరగా కట్టుతామని వచ్చిన వారికి నిలబడడానికి కూడ అవకాశం లేకుండా ఉన్నది. సుమారు bifurcation అయి, నాలుగైదు ఏండ్లు అయినది. ఆ తర్వాత విశాఖ పట్టణం తీసుకువెళ్ళి పెట్టారు. మీకైములోనే పెట్టారు. ఇంతవరకు ఆఫీసులు లేవు. దేనిని గురించి అయినా Vizag కు పోవలెనంటే మాకు చాల కష్టంగా ఉంది. ఎందుచేత అంటే బరంపురం లగాయితు Vizag వరకు 150 మైళ్ళు వరకు ఉంది. అందువల్ల తొందరగా మా జిల్లా ఆఫీసును పూర్తి చేస్తారని కోరుతున్నాను. ఇక irrigation works ఉన్నాయి. మాకు ఏమో పని కన్పించడం లేదు. ఇది వరకు ఎంతకాలం నుంచో చెప్పాం. మేము వచ్చిన లగాయితు కూడ మారోదన శుష్కదండగ అనిపిస్తుంది. అరణ్యరోదనే గాని మేము చెప్పేమాట ఎవరు వినేది లేదు. నందికొండకు ఎంత కాలమై foundation వేసి వున్నారు? ఎన్నిసార్లు estimate లు వేశారు? ఇంతకాలం నుంచి ఏమి చేశారు. ఏమైన గ్రాంటు చేస్తారా అంటే ఏమిలేదు రేపు హైదరాబాదు వెళ్ళిపోతే యింకా క్రిందికి వెళ్ళిపోతామేమోననిపిస్తున్నది. మీ time లో కొంతవరకైనా ప్రారంభిస్తే బాగా ఉంటుంది. అవసరం లేని పని ఎందుకు చేయించడం? ఇదివరకు కాల్వలు ఉన్నవాటికే ఇపుడు నారాయణపురం ఆనకట్ట కట్టించారు. ఇదివరకే అది పారుతోంది. కొత్తగా చేసింది ఏమి కనబడదే? నందికొండ project కొరకు ఎంత కాలము నుంచి మేము agitate చేస్తున్నాం. Investigation ఎన్ని సార్లు చేశారు? Estimate లు ఎన్నిసార్లు తయారై వచ్చాయి. ఇంతవరకు మీరు ఏమి action తీసు కొన్నారు. దానికి token grant క్రింద 100 రూ. అయినా allot చేశారా? చేయ

లేదు. Budjet లో కనుపించదు. మాకు ఏమి అవుతోందోనని ఆందోళన. ఇది అంతా శుష్కదండగ అనిపిస్తుంది. ఇప్పటికైనా మా రోదన అరణ్య రోదన కాకుండా విని కొంతపని చేస్తారని నానునవి. Veterinary hospitals ఉన్నాయి. Agriculture మంత్రిగారిని అడిగితే వాటినిగురించి వేరే ప్రశ్న వేస్తే చెప్పుతానని అన్నారు. ఇప్పుడు శ్రీకాకుళం తాలూకా head-quarters లో Veterinary hospital లేదు, పెట్టండి. ఒక టూరింగు doctor ఉంటాడు. Village వెంట తిరుగుతూ ఉంటాడు. Head-quarters కు రమారమి 50 మైళ్ళదూరం తాలూకా ఏరియాఉంది. ఇంతదూరం కూడ పశువులను తోలుకొనివచ్చినా 2,3 రోజులు జబ్బుతోనే పడి ఉంటున్నాయి. Head-quarters లో హాస్పిటలు ఉంచమని చెప్పాము. దానినిగురించి మంత్రిగారు ఏమీ చేయలేదు. ప్రతి తాలూకా head quarters లో ఒక Veterinary Hospital, doctor కూడ అవసరముగా ఉండాలని చెప్పాము. దానికి ఇంతవరకు ఏమీ అవకాశంలేదు. ఇది మాకోసం చెప్పడంలేదు. మన తాలూకా ప్రజలు, మన ఆంధ్రరాష్ట్రం అనే అభిమానంతోనైనా, పని చేస్తారా అంటే, ఇంతవరకు ఏమి చేయకుండా ఉన్నారు. ఇక doctor ను ఆపివేశారు. 3 మాసాలకు ఒక డాక్టరును వేస్తారు. Lady doctor first sanction అయి అయిదుపండ్లు అయింది. Lady-doctor ను temporary touring క్రింద పంపుతున్నారు. ఆలాగే యిద్దరిని తీసుకొనివస్తే బాగా ఉండేది. Head quarters లో గవర్నమెంటు అనుపత్రి ఉన్న దగ్గర రోజుకు రెండు, మూడువందల patient లు వస్తూ ఉంటారు. Doctors లేకుంటే ఏమి అవుతుంది? మనుష్యులు లేరంటారు. తక్కిన అన్నిటి దగ్గర మనుష్యులు ఉన్నారంటారా? District Boards లను గురించి ఇదివరకు నాగేశ్వర రావుగారు ఏమన్నారంటే మాకు complaint ఇస్తే తప్పకుండా action తీసుకొంటా మన్నారు, ఇదివరకు తోటి సోదర M. L. A. Simma Jagannatham గారు Complaint ఇచ్చారు, ఏమి action తీసుకొన్నారో తెలియదు.

THE HON. SRI A. B. NAGESWARA RAO:—వారు కోరినప్రకారం P. A. గారిని transfer చేస్తున్నామండి.

SRI P. NARASIMHAPPA RAO:— అయ్యా, ఈ ముక్క ఆరు మాసాలనుంచి అంటున్నారు. ఇదిమట్టుకు మీరందరు జ్ఞాపకం ఉంచుకోండి. ఇక village ఆఫీసర్లు ఉన్నారు. ఎవరికైనా village ఆఫీసర్లు చాల అవసరం. వాండ్లకు ఇచ్చే జీతం ఎంత? ఈ గవర్నమెంటు వచ్చిన తర్వాత వారికి ఏమిచేశారు? వారి జీతములను ఏమైనా improve చేశారా? జమీందారీలు తీసుకొని 5, 6 ఏండ్లు అయింది. వాళ్ళచేత హెచ్చుపని చేయిస్తున్నారే గాని వారికి యింతవరకు ఒక

దమ్మిడీ హెచ్చు ఇవ్వటంలేదు. Estates తీసుకొని ఎన్నాళ్ళు అయింది? ఇస్తామన్నారు. ఇస్తామంటున్నారు. కాని ఇంతవరకు ఇవ్వలేదు. దానిని గురించి కూడ కొంచెం హెచ్చుగ ఆలోచిస్తారని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

SRI P. VENKATA SUBBAYYA :— అధ్యక్ష మహాశయా, ఈ దినం House లో పెట్టిన Supplementary Demands ను చూచినట్లయితే ఒకటిరెండు మా నియోజకవర్గంలో చేయవలసినటువంటి పనులు జరుగలేదని చెప్పవలసియున్నది.

THE HON. Dr. B. GOPALA REDDI :— ఆ నియోజకవర్గానికి సంబంధించిన ఒకటిరెండు విషయాలు మాత్రమే జరుగలేదు. మిగిలినవి అన్ని జరిగిపోయినాయికదా? ఫరవాలేదు.

SRI P. VENKATA SUBBAYYA :— ముఖ్యంగా అనేక దినముల నుంచి ఆందోళన చేస్తున్నటువంటి Cuddapah to Renigunta Highways Roap చాల ముఖ్యమైనది. మొన్న Chief Minister గారు కూడ ఆ ప్రాంతంలో పర్యటించినప్పుడు ఆ చెయ్యేరు నదిలో ఎద్దులుకట్టనిదే గాని వారి car బయటికి రాలేకపోయింది. ఆ రోడ్డు చాల అధ్వాన్నంగా ఉంది. అది Dt. Board పరిపాలనలో ఉంది. దానిని highways లో చేర్పించి బాగుచేయవలెనని ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోనుంచి ఆందోళన చేస్తున్నాము. Chief Minister గారు ఒక పర్యటన సమయంలో ఒక సభలో కూడ 12 మైళ్లు రేణిగుంటవైపునుంచి, కోడూరు వరకు, మొట్టమొదటిదశగా highways లో చేర్చడానికి నిర్ణయం జరిగిందని చెప్పారు. కాని అది కార్యరూపం ధరించనందుకు చాలా చింతిస్తున్నాను. తరువాత ఈచెయ్యేటికి పైన causeway ఒకటి sanction అయింది. 5 లక్షలు మంజూరు అయిందని వారు ఒక సభలో సెలవు ఇచ్చినపుడు ప్రజలందరు కూడ సంతోషించారు. అయితే అదికూడ కార్యరూపము దాల్చలేదు. ఈ Supplementary Demand లో అయినా token grant క్రింద చూపిస్తారేమోనని ఆశపడ్డాంగాని అది అందులోకూడ కనబడలేదు. మా రోదన అంతా ఇప్పుడు P. N. Apparao గారు చెప్పినట్లు అరణ్యరోదనగానే నిలిచిపోయినందుకు చాల చింతిల్లుచున్నాము. గనుక ముఖ్యమైన ఈ రెండు విషయాలు మా నియోజకవర్గంలో ప్రజలకు గాని, ఉద్యోగులకు గాని, మంత్రుల పర్యటనకుగాని చాల ముఖ్యం కాబట్టి అందరికి అందుబాటులో ఉండే ఈరోడ్డు తయారు కావడానికి ముఖ్యమంత్రిగారు ప్రయత్నంచేస్తారని ఆశిస్తున్నాను. తర్వాత electricity విషయంలో మా రాజంపేట నుంచి కోడూరు వరకు sanction అయింది. ఇప్పుడు విద్యుత్ప్రసారం జరుగుతూనే ఉంది. అయితే దారిలో

Sri P. Venkatasubbayya] [28th September 1956

ఉంకే Pullampeta కు ఈ సంవత్సరం sanction అయిందన్నారు. గాని ఎక్కడ కూడ అమలు జరుగలేదు. ఈ Supplementary Demands లోని electric demand లో వస్తుందని ఆశించాము. కాని అది రాలేదు. తర్వాత కోడూరునుంచి చిట్వేలి, ఓబిలి ఫిర్కాలకు electricity sanction చేయవలెనని మేము చాలకాలం క్రిందట ఒక మెమొరాండం ఇచ్చాము. దానిపైన పరిశోధన జరిగింది. అది త్వరలోనే sanction అవుతుందని, లచ్చన్నగారు ఈ సభాసమావేశంలో సెల విచ్చారు. కాని అది ఈ demands లో చూపనందుకు చింతిస్తున్నాము. ముఖ్యంగా ఈ మూడు విషయాలు చాల త్వరలో – ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడకముందే మంజూరు చేయించాలని ప్రభుత్వ దృష్టికి తీసుకొనివస్తూ, శెలవుతీసుకొంటున్నాను.

SRI PRAGADA KOTAIAH :—ఉపాధ్యక్షా, ఒకటి రెండువిషయాలను ముఖ్యమంత్రిగారి దృష్టికి తెచ్చేదానికి నేను యీ అవకాశాన్ని వినియోగించు కొంటున్నాను. ఈ పరిపాలనా సామర్థ్యము పెంచేదానికోసం ఏదైనా ప్రత్యేక మైనటువంటి కృషి జరుగుతుందేమోనని ఆశించాం. కానీ దానిని గురించి మన ప్రభుత్వము అట్టి శ్రద్ధ వహిస్తున్నట్లు కనుపించడంలేదు. క్రిందిస్థాయిలో జిల్లా అధికారులకు గానీ, అలాగే Departmental Heads కు గానీ కాగితాలేమైనా వ్రాసి పంపిస్తూ ఉంటే వాటిమీద పనులు జరగకపోగా చాలా విపరీతమైన కాల యాపన జరిగి చివరికి ఆ కాగితాలు ఎక్కడున్నాయో locate చేయడం కూడా చాలా కష్టంగా ఉన్నది. ఎందుకంటే ఒక్కొక్క సమస్యను పరిశీలించి నిర్ణయం చేయవలసివచ్చేటప్పుడు ఒకటి, రెండు, మూడు Departments మధ్య కూడా తిరుగవలసిన అవసరం కన్పిస్తున్నది. అలాంటిసందర్భాల గురించి నేను ఒకటిరెండు సారులు ప్రభుత్వానికి ప్రత్యేకంగా ఒక విజ్ఞప్తిని కూడా చేశాను. జిల్లా స్థాయిలో Periodical Conferences పెట్టి ఒకరు, ఇద్దరు లేదా మూడునాలుగు Department లు కలిసి పరిశీలనచేసి నిర్ణయించవలసిన విషయాలు, Periodical Conference లో కూర్చొని చర్చించి నిర్ణయాలు చేస్తే కొంచెం త్వరగా పనులు జరగటానికి అవకాశం వుంటుందని మనవిచేశాను. కానీ ఆ విషయంలో ప్రభుత్వం ఏమీ శ్రద్ధ తీసుకొన్నట్లుగా కనుపించడంలేదు. పోతే మొన్న మన ప్రశ్నల కాలంలో ఒక విషయం వారి దృష్టికి తీసుకొని వచ్చినప్పుడు వారు దానికి సరిఅయినటువంటి సమాధానం చెప్పడానికి పూనుకో లేదు. Dearness allowance కు cost of living Index కు చాలా సంబంధం ఉన్నది. ఇప్పుడు మనకు ఏలూరులో cost of living index ఉన్నది. కానీ ఇక్కడ ఆంధ్రదేశంలో నున్నటువంటి యీ టొబాకో కంపెనీగానీ యింకా యితర కంపెనీలుగానీ dearness allowance నంతా cost of living index ప్రాతిపదికగా

తీసుకొని ఎప్పటికప్పుడు మారుస్తూనే ఉన్నాయి. కానీ ఈ cost of living indexను తీసుకొనేటప్పుడు మద్రాసులో నున్నటువంటి అంకెలను ఆధారం చేసుకొని ఇప్పుడు చీరాలలోను, చీరాలేమిటి మొత్తం ఆంధ్రదేశంలో I.L.T.D. Company దాదాపు 30 వేలమందికి ఉద్యోగం కల్పిస్తున్నది. మద్రాసు cost of living index ను ఆధారం చేసుకొంటున్నది. కానీ ఏలూరు cost of living index ను ఆధారం చేసుకోవడంలేదు. దీనిని గురించి ప్రభుత్వానికి అనేకసారులు అక్కడ వున్నటువంటి Staff Union, Workers Union కూడా Represent చేయడం జరిగింది. నేనుకూడా ప్రభుత్వానికి ఒకటి రెండుసారులు వ్రాశాను. దానికి మళ్ళీ తిరిగి సమాధానం రావడముకూడా జరుగలేదు. కాబట్టి ప్రభుత్వం ఆంధ్రదేశములో నున్నటువంటి ఈ Factory లు అన్నికూడా Dearness allowance ను ఇవ్వడంలో ఏ cost of living index ను ఆధారం చేసుకోవాలనే టటువంటి విషయంలో స్పష్టమైన ఉత్తరువులను చేయడంవల్ల ప్రభుత్వానికేమీ నష్టముండకపోగా కార్మికులకు కొంత ప్రయోజనం జరుగడానికి అవకాశం ఉంటుంది. ఈ విషయాన్ని మన ప్రభుత్వం పరిశీలన చేయాలనికూడా నేను కోరుతున్నాను. పోతే యిప్పుడు కార్మికులకు provident fund అనే స్కీమును అమలుపరిచారు. ఇది ఒక ఐదు ప్రధానమైన పరిశ్రమలకే అంటే Iron Sugar, Cement, Textiles మరి Tobacco ఇలాంటివిపరిమితం చేశారు. కానీ మిగత పరిశ్రమలకు దీనిని వర్తింప చేయలేదు. కాని గత రెండు సంవత్సరములుగా ఆందోళన చేసినమీదట 10 వేలమంది కార్మికులకు పని చెప్పు తున్నటువంటి ప్రతి concern, అది ఏ పరిశ్రమకు సంబంధించినది అయినా provident fund అమలు పరచాలన్నారు. బహుశా ఆంధ్రదేశంలో ఒక I.L.T.D. కంపెనీని మినహాయిస్తే 10 వేలమంది కార్మికులకు పని చెపుతున్న కంపెనీ ఏదికూడా లేకపోవచ్చు. అందువల్ల కార్మికులకు యీ Provident Fund Scheme ఏ పరిశ్రమలలో ఉన్నా అమలుపరచడం సాధ్యంకాదు. అందువలన మన ఆంధ్ర దేశంలోఉన్న factories లో దాదాపు నాలుగైదు లక్షల మంది ఉన్నారు. ఈ 4-5 లక్షలమందికి కూడా ఈ Provident Fund Scheme సౌకర్యం కల్గించాలంటే అది ఆ పరిశ్రమ, యీ పరిశ్రమ అనే పేరుతోటి కాకుండా అన్ని పరిశ్రమలకు వర్తించేటట్లు అవసరమైతే వారు గత నాలుగైదు సంవత్సరాలుగా ఈ concenrs లాభంమీద పనిచేస్తున్నదా లేదా అని ఏదైనా ఒక బేసిస్ తీసుకొని కనీసం హెచ్చు మంది కార్మికులకి యీ సౌకర్యం కలిగేటట్లు చూడాలి. తరువాత కార్మికులకు యజమానులకు వస్తున్న వివాదాలలో సాధ్యమైనంత వరకు రాయబారాల ద్వారా; సంప్రదింపులద్వారా పరిష్కారం కావాలి అనేది మన ఆంధ్రప్రభుత్వం యొక్క ఆలోచన, ఇండియా ప్రభుత్వంయొక్క ఆలోచనకూడా. మన సాంప్ర

దాయం కూడా దానిని అంగీకరిస్తుంది. దానిని కాదని చెప్పడానికి అవకాశం లేదు. కానీ సంప్రదింపులద్వారా పరిష్కారం కావడానికి అవకాశం లేనప్పుడు ఆ వివాదాన్ని ప్రభుత్వం ముందుకు తీసుకొని వచ్చినప్పుడు దాన్ని Tribunal కు పంపేడానికి ప్రభుత్వం సంసిద్ధంగా ఉండాలి. కానీ చాలా సందర్భాలలో ఏదో బలమైన యూనియన్ Strike notice లను ఇవ్వడానికి సంసిద్ధపడి గడబిడ చేయడానికి సంసిద్ధ పడినటువంటి సందర్భాలలో మాత్రమే Tribunal కు పంపించడానికి సంసిద్ధ పడుతున్నారు తప్ప, కోరినకోర్కె సమంజసంగా ఉన్నదా? ఉంటే management అంగీకరించనప్పుడు ఎందుకు మనం Tribunal కు పంపించకూడదు. అన్నటువంటి సానుభూతిలో మాత్రం మన అంధ్రప్రభుత్వం కార్మికుల కోర్కెలను ప్రస్తుతం పరిశీలించడంలేదు. ఈ విషయాన్ని గురించి కూడా మన Labour Department, I. C. L. Department ప్రత్యేకంగా పరిశీలన చేయవలసిన ఆవశ్యకత ఉందని నేను చెప్పుతున్నాను. అనేక కార్మికులకు కొంత నిరుత్సాహం, నిరాశకూడా ప్రభుత్వం ధోరణిపట్ల కలుగుతున్నది. ఇది సరిఅయిన విధానం కాదేమోనని నేను తెలియచేస్తున్నాను.

పోతే ఆహారధాన్యాల విషయం మన శాసనసభలో చాలాసార్లు చర్చింపబడ్డాయి. ఈ ఆహారధాన్యాల ధరలు ఏదో మనం Fair price shops పెడితే తగ్గుతుందనే ఆలోచనలోనే మనప్రభుత్వం ఇప్పుడు ఉన్నట్లున్నది, కానీ అసలు ఆహారధాన్యాల ధరలు ఎందుకు విపరీతంగా పెరిగినాయి అన్న విషయాన్ని గురించి ప్రభుత్వం కొంచెం ఓపికతోటి, శ్రద్ధతోటికూడా పరిశీలన చేయాలని నేను మనవి చేస్తున్నాను. ఇదేదో. రైతులకు 30 రూపాయలు వస్తుందనుకోవడం చాలా భ్రమ. కానీ చిన్న రైతులంతా కూడా 5 ఎకరాలు, 10 ఎకరాలు, 15 ఎకరాలు, పాతిక ఎకరాలున్న రైతులుసహా తమ ధాన్యాలంతటినీ కూడా చాల మట్టుకు కళ్లం కాలంలోనే అమ్మిఉంటారు. లేదా 16, 17, 18 ఈమధ్య అమ్మి ఉంటారు. ఈవేళ ధాన్యం నిలవ చేసిందంతా కూడా పెద్దపెద్ద భూస్వాములు, వందల ఎకరాలు ఉన్నవారు, మామూలుగా బ్యాంకుల దగ్గరకు వెళ్ళి Loans తెచ్చి యీ యావత్తు ధాన్యాన్ని కూడా వారు ఈవేళ దాచివేసిఉన్నారు. మరి ఈ వేళ మన పెద్ద భూస్వాములతోబాటు పెద్దపెద్ద మిల్లర్లుకూడా అదేపనిచేశారు. కాబట్టి వారు దాచిపెట్టినటువంటి ధాన్యం, వారు కొన్న రేటుమీద వారికి కావాల్సిన వడ్డీ, న్యాయమైన లాభాన్నిచ్చి విడుదల చేయడానికిగనుక ప్రభుత్వం పూనుకొంటే వెంటనే ఆహారధాన్యాల ధరలు పడిపోవడానికి అవకాశం ఉన్నది. ఇప్పటికి రెండుసంవత్సరాలనాడు హైద్రాబాదులో కొన్నటువంటి బియ్యాన్ని యీవేళ Fair Price Shops ల

ద్వారా శేరు బియ్యాన్ని 0-7-6 కో లేకపోతే ½ రూపాయకో అమ్మించడం ద్వారా ఆహారధాన్యాల ధరలు పడిపోతాయని ఆశించడంలో బహుశా అర్థం లేదేమోనని నేను మనవి చేస్తున్నాను. ఈవేళ గిడ్డంగులలో భూస్వాములు. మిల్లరులు దాచిపెట్టిన ధాన్యాన్ని వారికి కావలసినటువంటి ధరలు కాకుండా వారు కొన్నటువంటి ధరలమీద న్యాయమైనటువంటి వడ్డీ న్యాయమైనటువంటి లాభాలనిచ్చి అవి బయటకుగనుక వచ్చేటట్లు చేసినట్లయితే ధాన్యం ధరలు తగ్గి పేదసాదలకు అట్టే బాధలేకుండాపోతుంది. ఈ విషయానికి మన రాష్ట్రప్రభుత్వానికి సంపూర్ణమైనటువంటి అవకాశం లేకపోతే ఉన్న పరిస్థితులనుకూడా కేంద్ర ప్రభుత్వానికి నచ్చచెప్పి అవసరమైన అధికారాన్ని అయినా తీసుకొని ఈ పని సాధించాలనే విషయం మనవి చేస్తున్నాను. పోతే గృహపరిశ్రమల విషయాల్లో ఒకటి రెండు విషయాలు, అనవసర మైనటువంటి జోక్యం మామూలుగా Secretariat లో జరుగుతూన్నది.

ఇటువంటి విషయాలు కొన్ని Secretariat లో జరుగుతున్నాయి. అదృష్టవశాత్తూ, ఇక్కడ ముఖ్య మంత్రిగారున్నారు. కాబట్టి వారి దృష్టికి తీసుకువస్తాను.

చల్లపల్లిలో Backward classes వున్నారు. వారికి ఇండ్ల స్థలాలు కావాలని 4 సం॥ ల నుంచి కోరుతున్నారు. Composite State లో వుండగా backward classes కు grants యివ్వడానికి అవకాశం లేకపోతే ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా వారికి యిండ్ల స్థలాలు grants కూడా యివ్వాలని శ్రీ రాజగోపాలాచారిగారు మరొక G O. pass చేశారు. తరువాత Land Aquisition Act ప్రకారం తీసుకోవలసిన చర్యలన్నీ కూడా తీసుకున్నారు. ఆ భూములను survey చేసి పేద వారికి యివ్వబోతున్న సమయంలో భూస్వామి వచ్చి ఒక petition పెట్టారు. చట్ట ప్రకారం petition పెట్టుటకు అది సమయం కాదు. Technical గా ఆలోచించినప్పటికీ ప్రభుత్వం కూడా వారు ఆ petition ఊరకనే త్రోసివేసి తమ కార్యక్రమం ప్రకారం proceed అవ్వవలసినది. ఆ భూస్వామి బలవంతుడు కావడంవల్ల, లేకపోతే అతడు గ్రూపుకు సంబంధించినవాడు కావడంవల్ల అసంబద్ధంగా తీసుకువచ్చి ఏదో petition పెట్టినంత మాత్రంచేత యావత్తు proceedingsను కూడా మళ్లా revise చేయడానికి ఆయా శాఖలకు సంబంధించిన మంత్రులు సిద్ధపడుతున్నారంటే రాజకీయాలలోనూ, వ్యక్తిగత వ్యవహారాలలోనూ ఎంతవరకు వెడుతున్నారో అనే విషయాన్ని అధ్యక్షులద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకు వస్తున్నాను. చల్లపల్లి Backward Classes కు యిచ్చే lands కు సంబంధించిన

Sri Pragada Kotaiah] [28th September 1956

file ను తెప్పించిచూచినట్లయితే మంత్రులు ఎంతవరకు జోక్యం కలుగజేసుకున్నారో స్పష్టంగా బోధపడుతుంది. ఇట్లాంటివి జరగకుండా చేయాలని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. దురదృష్టవశాత్తుగాని, అదృష్టవశాత్తుగాని సాధారణ ప్రజలమధ్య అభిప్రాయభేదాలు యేర్పడినప్పుడు అట్టి సమస్యలలో మంత్రులుగాని, ప్రభుత్వంగాని అనవసరంగా కల్పించుకొని వైషమ్యాలు పెంచడానికి ప్రయత్నించడం మంచిదికాదు. 1948, 49, 50 సం॥రాలలో మనదేశములో జరిగిన చారిత్రాత్మక సంఘటనల అనంతరం మనం మనుష్యులను సన్నిహితులుగా చేసుకోవాలని ప్రయత్నిస్తున్నపుడు ప్రజలు గుణపాఠం నేర్పిన విషయం మనకందరకూ తెలుసును. మనకు అధికారం కావాలని కోరికవున్నప్పుడు సక్రను పద్ధతిలో సంపాదించుటకు ప్రయత్నంచేస్తే ఎవ్వరికీ, ఎట్లాంటి అభ్యంతరమూ వుండదు. కాని దానినిగురించి ప్రజాసమస్యలలోనికి దిగి వారిని ఛిన్నాభిన్నం చేయడానికి ప్రయత్నించడం మంచిదికాదని మనవిచేస్తున్నాను. ఈ విషయం శాసనసభలో యిదివరకు ఒకసారి చెప్పాను. అప్పుడు దానికి సంబంధించిన మంత్రిగారు గుర్తించినట్లు లేదు. ఇప్పుడు ముఖ్యమంత్రిగారైనా గుర్తించాలని మనవి చేస్తున్నాను.

Budjet లో provideచేసిన విషయాలుకూడా కొన్ని జరుగుటలేదు. మేము కొన్ని సూచనలుచేస్తూ వుంటాము. అది అమలు జరుగుటలేదని బాధపడుతూంటాము. కాని Budget లో హామీనిచ్చి, token grants, full grants provide చేసిన విషయాలుకూడా జరుగుటలేదు. ఎందువల్ల జరుగుటలేదో అర్థంకాకుండా వుంది.

చీరాలలోని హాస్పటలును అభివృద్ధి చేయాలని దాదాపు 5,6 సం॥ల నుండి ఆందోళనయున్నది. జనాభా విపరీతంగా పెరిగిపోతున్నారు. ఆ Hospital ను అభివృద్ధిచేయుటకు క్రిందటి సంవత్సరం Budget లోనూ, ఈ సంవత్సరం Budget లోనూకూడా token grants కు provide చేశారు.

దానిని గురించి నేను ప్రభుత్వానికి ఉత్తరాలు వ్రాశాను. budget లో provide చేశారు. దానికి అవసరమైన చర్యలన్నీ తీసుకొని అభివృద్ధి చేయుమని కోరినాము. Finance Department లో డబ్బు లేదనడంవలన ప్రారంభించలేదో మరి ఏ కారణం వల్లనో కాని పనిమాత్రం జరగలేదు.

చీరాలలో Fire Stations పెట్టాలని మొన్నటి Budget లో provide చేశారు. కాని యింతవరకు దానికిసంబంధించినకార్యక్రమం ప్రారంభించబడలేదు. ఇట్టి చిన్నచిన్న లోపాలు ఎందుకు జరుగుతున్నాయో అర్థమగుటలేదు. శాసన సభ్యులు కోరినప్పుడైనా యిట్లాంటి పనులు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

Textile Policy ని గురించి మన ప్రభుత్వంవారు చేనేత పారిశ్రామికులతో ఏకీభవించినందులకు ప్రత్యేకమైన కృతజ్ఞత తెలియజేస్తున్నాను. మనదేశం మొత్తం మీద 35 వేల పవర్ మగ్గాలను పెట్టాలని ఇండియాప్రభుత్వంవారు ఆలోచించారు. వారు చెప్పిన విధంగా ఒక్కొక్క పవర్ మగ్గము రోజుకు 30 గజాల బట్ట నేసినట్లయితే 5 చేమగ్గాలు పోవడానికి అవకాశంవుంది. ఆ విధంగా దేశంలో 1,70 వేల మగ్గాలు పెట్టినట్లయితే చేమగ్గాల మీద ఆధారపడినవారు; ఒక్కొక్క మగ్గానికి 5 గురు చొప్పున చూచినప్పటికిన్నీ 10 లక్షల మంది నిరుద్యోగులు ఏర్పడే పరిస్థితి కల్గుతోంది. భారతదేశంలో విశేషంగా వున్న చేనేతపారిశ్రామికుల ప్రాధాన్యాన్ని గమనించి వారి అభిప్రాయాలను గుర్తించి, Power Looms భారతదేశంలో ప్రవేశపెట్టకూడదనే అభిప్రాయానికి వచ్చినందుకు నేను హర్షిస్తున్నాను. ఈ అభిప్రాయాన్ని కేంద్రప్రభుత్వానికి వెంటనే తెలియజేసి యావద్భారతదేశానికి మార్గదర్శకం కావాలని ప్రత్యేక విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పుడు మనం విశాలాంధ్రను సాధించుకొని "ఆంధ్రప్రదేశ్" గా ఏర్పడుతున్నాము. ఇప్పుడు మన రాష్ట్రంలో 4 లక్షల చేమగ్గాలుంటే రేపు తెలంగాణాలో చేరిన తరువాత మనకు 5 లక్షల చేమగ్గాలవుతాయి. ఇది ఆంధ్రప్రదేశ్ లో ఒక పెద్ద పరిశ్రమ అవుతుంది. దీనికంతటకూ నాయకత్వం వహించవలసింది మన రాష్ట్రమే కనుక ఈ విషయంలో చేసిన నిర్ణయాలను ఇండియా ప్రభుత్వానికి వెంటనే పంపాలి.

ఈ చేమగ్గాల registration వ్యవహారంలో లంచగొండితనం పెరిగిపోయింది. చేనేత పారిశ్రామికులు స్వేచ్ఛగా మగ్గాలు పెట్టి నడిపించుకోడానికి వీలులేకపోతోంది. ప్రభుత్వానికి మగ్గాల లెఖ్కలు కావాలంటే ఆంధ్రరాష్ట్ర చేనేత సహకార సంఘం ద్వారా కావలసిన వివరాలను సేకరించవచ్చును. ఈ విషయంలో తగు నిర్ణయం తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

కుటీర పరిశ్రమల విషయంలో All India Khadi and Village Industries Board వారు దాదాపు 14 పరిశ్రమలకు ప్రత్యేకమైన సహాయం ఇస్తున్నప్పటికీ ఒక Statutory Board లేకపోవుటవలన, సహకారశాఖగాని, Industries Department వారు గాని తగినంతగా సహకారం ఇవ్వకపోవుటవలన వివిధరకాల కుటీర పరిశ్రమలన్నీ కూడా సహకార ప్రాతిపదిక మీద పనిచేయుట కవకాశం కల్గడం లేదు. ఈనాడు చేనేత సహకార సంఘానికి ఒక కేంద్ర సంఘాన్ని పెట్టినట్లుగా ఈ గృహపరిశ్రమ లన్నింటినీ ఒక స్థాయిలోకి తీసుకొని వచ్చుటకుగాను ఒక సహకార సంఘాన్ని యేర్పరచి గృహపరిశ్రమలు సహకార ప్రాతిపదికమీద పనిచేయించుటకు మన రాష్ట్రప్రభుత్వం పూనుకోవాలని కోరుతూ శలవు తీసుకొంటున్నాను.

MOHAMED TAHSEEL :— ఉపాధ్యక్షా, భద్రాచలం agency లో irrigation facilities లేవు 1,2 వుంటే అవి అధ్వాన్నపరిస్థితిలో వున్నాయి. దుమ్ముగూడెం సమీపంలో నల్లపల్లి చెరువు వుంది. దాని ఆయకట్టు 410 ఎకరాలు. అక్కడకూడా పంటకాలవలు లేకపోవుటవలన నీరు సక్రమంగా సరఫరాకావడం లేదు. క్రింది పొలాలకు నీరు రావాలంటే పైనున్న పొలాలన్నీ నిండినతరువాత రావలసివున్నది. క్రింద రైతులు వారం, పదిరోజులు పడిగాపులు పడవలసిన ఇబ్బంది కల్గుతోంది. చెరువుయొక్క నిడివి పెంచినట్లయితే 1000 ఎకరాలు భూమి వరకు సాగగుటకు అవకాశముంటుంది. ఈ నాడు ఆ చెరువుక్రింద అధికార పూర్వకంగా కాకపోయినా అనధికారపూర్వకంగా కూడా 1000 ఎకరాలు సాగగుచున్నది. ప్రభుత్వం water rates వసూలు చేస్తున్నారు. అందువల్ల మిగతా భూమికంతకూ సరియైన సమయంలో నీరు అందజేయుటకు అవకాశం కలుగ చేయాలని కోరుతున్నాను.

ఈ చెరువుకు ప్రక్కగా ఇంకొక చెరువు వుంది. దానినుండి పడమరగా నీరు రావాలంటే ఒక highways road అడ్డంగావుంది. అక్కడ ఒక తూము పెట్టినట్లయితే 3,400 ఎకరాల భూమి సాగవడానికి అవకాశముంది. తూము కట్టుకోడానికి రైతాంగం సిద్ధంగావున్నారు. స్వయంగా పనిచేస్తామంటే దానికి Highways Department చాలాకాలంనుండి అంగీకరించడంలేదు. అందువల్ల చాలాభూమి సాగుగాక రైతులు చాలా బాధ పడుతున్నారు.

Agency ప్రాంతాలలో అనేక జబ్బులు వస్తూవుంటాయి. ఈ విషయం ప్రభుత్వానికి తెలుసు. అక్కడవున్న కొద్ది hospitals లో కూడా Doctors లేరు. కూనవరం dispensary లో 4 మాసాలనుంచి డాక్టరుగారు లేరు. ఈ కారణంవల్ల అనేకమంది పిల్లలు, గర్భిణీస్త్రీలు అకాలమరణానికి గురైనారు. ఈ విషయం ప్రభుత్వంవారిదృష్టి కనేకసార్లు తీసుకువచ్చాను. ఒకడాక్టరును అక్కడకు post చేయకపోవడం చాల విచారకరమైన విషయం. ఇప్పటికైనా వెంటనే డాక్టరును పంపవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. Agency ప్రాంతాలలో పిచ్చి కుక్కలు, నక్కలు విస్తారంగా వుంటాయి. అవి ప్రజలను కరవడం, ప్రజలు బాధపడి, చనిపోవడంకూడ జరుగుతోంది. హాస్పటలుకువెళ్లి మందేదైనా యివ్వమని అడిగితే 8 నుండి 10 రు॥ల వరకు charge వసూలు చేస్తున్నారు. అట్టి పిచ్చికుక్కలబారి పడినవారికి ఉచితంగా వైద్యం చేయించాలని మనవిచేస్తున్నాను. భద్రాచలం, వెంకటాపురం రోడ్డులో 1922 వ సం॥ రం అల్లూరి సీతారామరాజు పితూరీ time లో కట్టిన రోడ్డుపైన వంతెనలున్నాయి. అవి

1953 లోని గోదావరి వరదల తరువాత సుమారు 10 వంతెనలు పడి పోయినాయి. ఇప్పటికి 3 సం॥లు అయినది. ఇప్పటికింకా అవి బాగుచేయుటలేదు. ప్రయాణసౌకర్యాలు చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. వీటివిషయమై ప్రభుత్వం వారు శ్రద్ధవహించకపోవడం చాలా విచారకరమైన విషయం. కాబట్టి ప్రభుత్వం వారు వీటన్నింటినీ పరిశీలించి, శ్రద్ధవహించి బాగుచేయుటకు ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

భద్రాచలానికి, వెంకటాపురానికి 60 మైళ్ళ దూరం ఉంది. అక్కడ ఒక వైద్యశాల వుంది. అక్కడ ఒక Touring Doctor కూడా వున్నాడు. అతడు ఏ రెండు నెలలకో ఒకసారి రావడం జరుగుతోంది. కాబట్టి కూనవరంలో ఒక branch ఏర్పాటు చేసినట్లయితే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

వెంకటాపురం తాలూకాలో ఉన్నటువంటి కోయల దగ్గర పుల్లరి వసూలు చేస్తున్నారు. ఇప్పుడున్న పుల్లరి హెచ్చు చేయడంవల్ల ప్రజలు నానాబాధ పడుతున్నారు. Forest అధికారులు వెంటనే పుల్లరి కడతారా ? లేకపోతే మీ పశువులను pound దొడ్లో పెడతామని నిర్బంధించి వాళ్ళ దగ్గర పుల్లరి వసూలు చేస్తున్నారు. ఈ విషయమై నేను ముఖ్య మంత్రి గారికి రెండు సార్లు విజ్ఞప్తి చేశాను. కాని దానిని గురించి వారేమి ఆలోచించినట్లు కన్పించడం లేదు. (Interruption) పైసా కూడా రెండు, మూడు వేలకంటే ఎక్కువ రాదు మిగతా రాష్ట్రాలలో ఉన్నటువంటి గిరిజనులందరికి మాఫీ ఇచ్చి ఒక్క తాలూకాలో ఉన్నటువంటి ప్రజలకు మాఫీ ఇవ్వకపోవడం చాల అన్యాయము. 2, 3 వేలలో పోయేదేమి లేదు. మనం అనేక ఖర్చులు చేస్తున్నాము. మిగతా చోట్ల గిరిజను లందరికి మాఫీ ఇచ్చారు. వెంకటాపురం తాలూకాలో మాత్రం ఇవ్వలేదు.

THE HON. Dr. B. GOPALA REDDI :—ఎవరికీ మాఫీ లేకుండా చేస్తే మీకు తృప్తేనా ?

SRI MOHAMED TAHSEEL :— ఆ విధంగా చేస్తే గిరిజన సంక్షేమ శాఖా అని వాళ్ళకేదో పెద్ద ఉపకారం చేస్తున్నామని, వాళ్ళందరిని ఆర్థికంగా ముందుకు తీసుకు వెడతామని చెప్పిన దానికి పూర్తిగా విరుద్ధ మని అను కొంటాను, అందుచేత దాని విషయంలో పరిశీలించాలని మనవి చేస్తున్నాను.

Buildings విషయంలో ముఖ్యమంత్రిగారు ఒక సభ్యునకు సమాధానం చెపుతూ కేంద్ర ప్రభుత్వం buildings విషయమై పెద్దగా డబ్బు ఖర్చు చేయవద్దని తాకీదులు చేసినట్లు చెప్పారు. బాగానే ఉంది. ఏజెన్సీలో Upper Godavary

Division లో District forest office ఉన్నది. దాని తాలుకా Head Quarters అన్ని 10 సంవత్సరాల వరకు కూనవరంలోనే ఉన్నాయి. ఏ కారణం చేతనో దానిని తీసుకు వెళ్ళి రాజమండ్రిలో పెట్టారు. దానిని మరల రాజమండ్రినుంచి ఏజెన్సీ ప్రాంతానికి మార్చాలని చాల సార్లు విజ్ఞప్తి చేస్తే, దానిని భద్రాచలం మారుస్తాము. అక్కడ buildings కడతామన్నారు. ఈ రోజు వరకు అక్కడ buildings కట్ట లేదు. ఆ ఏజెన్సీలోని ప్రజలందరు, భద్రాచలం లగాయతు, రాజమండ్రి వెళ్లాలంటే, సుమారు 100, 150 మైళ్ళు వెళ్ళవలసి వస్తోంది. అందుచేత వెంటనే భద్రాచలంలో ఆ ఆఫీసులు పెట్టే ఏర్పాటు చేసినా సరే, లేకపోతే ఆఫీసులు భద్రాచలంలో పెట్టేవరకు కూనవరానికి shift చేస్తే బాగా ఉంటుందేమోనని మనవి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

SRI N. C. SESHADRI:—అధ్యక్షా, ముఖ్య మంత్రిగారిచే ప్రతిపాదించ బడినటువంటి Supplementary Demands నన్నిటిని నేను బలపరుస్తున్నాను. Supplementary Demands లో electricity కి సంబంధించినంతవరకు 16 లక్షల రూపాయలు ఇస్తున్నారు. 5,38,000 రూపాయలు rural extention కు 10 లక్షల రూపాయలు గోస్తనీ water works కు. అక్కమాంబ textiles కు Weaving Company కి, ఆదోని Spinnig Mills వీటన్నిటికీ ఇస్తున్నారు. Rural electrification by priority ఇస్తామని చెపుతూ ఉంటారు. ఈ రాdemands లో చూసేటప్పటికి percentage of returns వస్తుందనేటటువంటి ఉద్దేశ్యంతో ఎక్కువ డబ్బు industrial purpose కే ఇస్తూ, rural electrification scheme ను neglect చేస్తోందని నేను భావిస్తున్నాను. ఉదహారణకు రాయదుర్గం తాలుకాకు సంబంధించినటువంటి 3 స్కీములు దాదాపు 2 సంవత్సరాలుగా ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. percentage of returns సరిగ్గా లేదని, ఎక్కువగా రావడానికిగాను additional loans canvas చేయండి అని 2,3 మారులు వాపసు పంపించారు.

మరల సమగ్రమైనటువంటి రూపంలో సరైన percentage వచ్చినప్పటికి కూడా 1½ సంవత్సరం నుంచి ఏవిధమైనటువంటి పరిశీలన లేకుండా మేము జాబులు వ్రాసినప్పటికి పరిశీలనలో ఉన్నది, పరిశీలనలో ఉన్నది అని అంటున్నారు, ఆంధ్రప్రదేశ్ form అయ్యేలోగా ఆ scheme sanction అవుతుందో లేదో కూడా చాల అనుమానాస్పదంగా ఉన్నది. ఈ విషయాలను నేను ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాను. అయితే ఈ నెలలోనే 8 తారీఖున meeting పెట్టుకొంటాము. అందులో sanction చేస్తామని చెప్పారు. కాని ఆ meeingను కూడా postpone చేశారు. అయితే ఆంధ్రప్రదేశ్ కు వెళ్లేలోగా ఈ schemeను sanction

28th September 1956] [Sri N. C. Seshadri

చేస్తాము. లేకుంటే మాదగ్గర డబ్బు ఉన్నది, లేదు అనే విషయాలనైనా తేల్చక పోవడం చాల విచారకర మైనటువంటి విషయం.

'Loans and advances by the State Government' అనే దానిలో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడేటప్పుడు బళ్లారి జిల్లాబోర్డుకు సంబంధించి నటువంటి లావాదేవీలు తేల్చవలసి ఉన్నది. రాష్ట్రంఏర్పడి ఇప్పటికి 3 ఏండ్లు అయినది. బళ్లారి జిల్లాలోని ఆలూరు, ఆదోని తాలూకాలు ఇటు కర్నూలులోను, రాయదుర్గం తాలూకా అనంతపురం జిల్లాలోను చేర్చడం సంభవించింది. అయితే ఈ 3 సంవత్సరాల నుంచి Elementary School teachers Provident Fund అంతాకూడా Mysore Stateలో నిలిచిపోయింది. Elementary school teachers retire అయిన తరువాత రు 1000, రు 2000 provident fundవస్తే దానితో వారేదైన చిన్న వ్యాపారమో లేక ఇంకేదైన పనులో చేసుకోడానికి వీలులేకుండా 2 ఏండ్లనుంచి ఆందోళన చేస్తున్నా ప్రభుత్వమేమి శ్రద్ధతీసుకోకుండా ఉన్నది. మైసూరు ప్రభుత్వాన్ని addrees చేసినాము. వాళ్లేమి చేయడంలేదనేది చాల విచారకరమైనటువంటి విషయం.

ఈ బళ్ళారిజిల్లా బోర్డు వ్యవహారములో అక్కడ ఉండేటటువంటి మనకు రావలసిన deposits అన్నీ తీసుకొన్నా 5, 6 లక్షలు మనకు రావు అని నా అభిప్రాయము. ఈ 5, 6 లక్షలు అటు అనంతపురము జిల్లాబోర్డుకు, ఇటు కర్నూలు జిల్లాబోర్డుకు loan పూర్వకంగానైనా ఇచ్చి, Elementary School Teachers యొక్క provident fund కు గాను వినియోగింపబడితే ఎంతో బాగుంటుంది. తరువాత School Committees విషయంలో, కణేకల్ School Committee విషయము మీకు ప్రత్యేకంగా మనవి చేశాను. కణేకల్ స్కూలువిషయంలో ఇప్పటికి 2½ సంవత్సరాల క్రితమే బళ్ళారి జిల్లాబోర్డువారు 25 వేల రూపాయలు కట్టారు. ఈ విషయంలో మేము ప్రభుత్వాన్ని అభ్యర్థించేది ఏమిటంటె ఆ 25 వేల రూపాయలు credit క్రింద అయినా అనంతపురము జిల్లాబోర్డుకు ఇచ్చినట్లయితే, దానిద్వారా మేము ఒక building కట్టుకొంటాము. దీన్నిగురించి రెండు నెలల క్రిందటే మేము చెప్పుకొన్నాము, గాని ఈ రోజువరకు అది కార్యరూపములో జరుగలేదు. అనంతపురము జిల్లాబోర్డువారు 25 వేల రూపాయలు మాకు loan ఇవ్వండి, కణేకల్ స్కూల్ building కట్టడానికి ప్రయత్నం చేస్తామని అన్నారు. అయితే ఎందుకుగాను ఈ ప్రభుత్వము ఇంత విపరీతమైన కాలయాపన చేస్తున్నదో నాకు ఏమాత్రం అర్థంకాకుండా ఉన్నది. కాబట్టి నేను ముఖ్యముగా ఈ రెండు విషయాలు గురించి ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను—ఒకటి, ఈ కణేకల్

High School Committee Fund గురించి, రెండవది Elementary School Teachers కు provident fund విషయం గురించి. ఈ Elementary School Teachers, మాకు provident fund విషయంలో సహాయం చేసినట్లయితే ఏదో 2,3 వేల రూపాయలు పెట్టుకొని ఏదైనా వ్యాపారం చేసుకొంటాము, మాకు వేరే జీవనోపాధిలేదు అంటూ ఉంటె, ఆ Elementary School ఉపాధ్యాయులను ఒకవైపు పూర్తిగా తృణీకరించి వారికి ఏవిధమైన ఆర్థికసహాయం చేయకుండా ఉండడం చాలా విచారకరము. దీనికి బహుశ 5, 6 లక్షలకంటె ఎక్కువ కాదు. కాబట్టి అటు అనంతపురం జిల్లాబోర్డుకు, ఇటు కర్నూలు జిల్లాబోర్డుకు loans మూలకంగానైనా డబ్బు ఇవ్వండని అభ్యర్థిస్తున్నాను. Mysore Government నుంచి మనకు రావలసినడబ్బు ఇంతటిలో వచ్చేటట్లు కనపడదు, ఆంధ్రప్రదేశ్ form అయినా వస్తుందో రాదో, బహుశా దక్షిణప్రదేశ్ form అయిన నాటికి కూడ వస్తుందో రాదో, అని సందేహంగా ఉన్నది. కాబట్టి ఈ 5,6 లక్షల రూపాయలు, grant రూపకంగా కాకుండా, కేవలం loans మూలకంగానైనా ఇచ్చి, దాని ద్వారా ఈ Elementary School Teachers కు కొంత provident fund ను అందజేయవలెనని అభ్యర్థిస్తున్నాను.

SRI N. RAMULU :— ఉపాధ్యక్షా, గౌరవనీయ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ supplementary demand ను నేను పూర్తిగా బలపరుస్తున్నాను. కాని మా శ్రీకాకుళం జిల్లాకు సంబంధించిన demand ను ప్రభుత్వము పూర్తిగా ఆమోదించలేదని చెప్పడానికి చాలా విచారిస్తున్నాను. P. N. అప్పారావుగారు ఏదో ఐక్యకాంగ్రెస్‌లో మూడు పార్టీలు ఉన్నాయని, ఏక్ నిరంజన్, దో సుఖీభవ, తీన్ గడ్‌బడ్ అనే ప్రవచన చేశారు. కాని ఇప్పుడు మూడుపార్టీలు లేవు. రెండు పార్టీలే ఐక్య కాంగ్రేస్‌లో సుఖీభవంగా ఉన్నాయని వారికి మనవి చేస్తున్నాను. పార్టీ మాత్రం గణపూర్ జంగాల విధంగా వ్యవహారంచేస్తూ ఉంటుందని చెప్పుతున్నాను.

SRI P. NARASIMHAPPA RAO :— ఇప్పుడు జరిగిన పరిస్థితిని బట్టి ఆవిధంగా అర్థమవుతుందని మనవిచేస్తున్నాను.

SRI N. RAMULU :—ఆ పరిస్థితి ఏదో వారికి ఇష్టంవచ్చినట్లు అర్థంచేసుకొన్నారు. కాని అటువంటి పరిస్థితి ఏదిలేదని మనవిచేస్తున్నాను.

Mr. DEPUTY SPEAKER :— బయటి పార్టీల విషయం ఇక్కడ అనవసరము.

28th September 1956]

SRI N. RAMULU :—కాబట్టి, శ్రీకాకుళం జిల్లా చాలా వెనుకబడిన జిల్లా అని ప్రభుత్వానికి తెలుసును. అయితే, ఈ శ్రీకాకుళం జిల్లా చాలా వెనుకబడిన జిల్లా అని ఎల్లప్పుడూ చెప్పుతూ ఉండడం అంతమంచిది కాదు. శ్రీకాకుళం జిల్లావాసులు అందరు ముందుకు వచ్చి ఈ జిల్లా వెనుకబడినటువంటిది కాదని చెప్పాలి అని ముఖ్యమంత్రిగారు సలహా ఇస్తారని నాకు తెలుసును. అయితే, మేము ఎప్పుడు వెనుకబడి ఉండాలనే ఉద్దేశం మాకు ఎంతమాత్రము లేదు. మేము ముందుకు రావాలనే ఉన్నది గాని ప్రభుత్వము దానికి తగిన అవకాశము కల్పించలేదని విచారించవలసి యున్నది. ముఖ్యంగా నిన్న, నదీజలాలు వినియోగించే సందర్భంలో, ఆ భూములకు నీటి తీరువ అధికంగా వేయాలనే బిల్లు ఒకటి ప్రవేశపెట్టారు. మాజిల్లా వాసులకు కూడ నీటితీరువా ఇంకా అధికంగా చెల్లించాలనే ఆలోచన ఉన్నాకూడ ప్రభుత్వము ఈనాడు ఆ బిల్లు మా ప్రాంతానికి వర్తింపచేయలేక పోవడానికి కారణము ఆప్రాంతములో నీటివనరులు కలుగజేయక పోవడమే. మేము పన్నులు ప్రభుత్వానికి కట్టి ఈ లోటు బడ్జెటును పూర్తిచేయ దలచుకొన్నాము. అదేఉద్దేశంతోనే మేము వెనుకబడినజిల్లాలవారమని చెప్పుతున్నాము. అంతేగాని ఎల్లప్పుడు వెనుకబడి ఉండాలనే ఉద్దేశం ఎంతమాత్రము లేదని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా మా జిల్లాలు వెనుకబడి ఉండడానికి చాలా కారణాలు ఉన్నాయి. మొట్టమొదట మాజిల్లా జమీందారీప్రాంతమైనందువల్ల, జమీందారులు వారి పరిపాలనలో అక్కడ ఉన్నటువంటి చెరువులకు గాని, ఇతర నీటి వనరులకు గాని ఎటువంటిమరమ్మతులు చేయకుండా ఉండినందువల్ల, ఇప్పుడు అవన్నీ శిథిలావస్థలో ఉంటున్నాయి. ఇప్పుడైనా వెంటనే ఆ నీటి వనరులను మరమ్మతుచేయక పోయినట్లయితే అవి పూర్తిగా శిథిలావస్థ చెంది మరల వాటిని పునర్నిర్మాణము చేయవలసివస్తే ఎంత ఖర్చు పెట్టవలసి యుంటుందో ఆలోచించండి. అప్పుడు తప్పని సరిగా ఖర్చుపెట్టడం జరుగుతుంది. ప్రస్తుతం ప్రభుత్వంవారు minor and major irrigation sources అని ప్రత్యేకించిఉన్నారు. రెండువందల ఎకరాలకు లోపుగా ఆయకట్టు ఉండేవాటికి minor irrigation sources అనిన్నీ, రెండువందలఎకరాలకు పైగా ఉండేవాటికి major irrigation sources అనిన్నీ నిర్ణయించినారు కాని ఈ minor irrigation కు గాను చాలా స్వల్పంగా, nominal గా ఖర్చుపెడుతున్నారు. అది ఎంతమాత్రము సమంజసంగాలేదు. ఎందుకంటే, ఈ నీటి వనరులు చాలా పురాతనకాలంనుంచి మరమ్మతులు లేకుండా శిథిలావస్థలో ఉన్నాయి. మరి కొద్దికాలములో వాటిని పూర్తిగా మరమ్మతు చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి ఈ major and minor అనేవి ఆయకట్టుస్వభావాన్నిబట్టి ఏర్పరుచుకొంటూ, ఏ యే చెరువుకు, ఏ యే జలాధారానికి ఎంతెంత మరమ్మతు చేయడం

అవసరమో వాటిని తప్పకుండా చేయడానికి తగువిధంగా ప్రస్తుతము ఉన్న విధానాలను సడలించాలని నేను మనవి చేస్తున్నాను.

తరువాత, శ్రీకాకుళం జిల్లాలో చాలా సముద్రపు ప్రాంతము ఉన్నది. ఈ ప్రాంత వాసుల కడగండ్లు గౌరవనీయ ముఖ్యమంత్రిగారు, సంజీవయ్యగారు స్వయంగా తెలుసుకొన్నారు. ఆ ప్రాంతములో సముద్రము చాలా దగ్గరగా ఉన్నప్పటికికూడాను, వారికి త్రాగడానికి మంచినీరు కూడ లభ్యంకాకుండాఉన్నది. అని చెప్పుటకు చాలా విచారకరంగా ఉన్నది. వారు ప్రతి రోజు నీటి కొరకు 2, 3 గంటల కాలము వినియోగించి, 2, 3 మైళ్ళ దూరమునుంచి తెచ్చుకోవలసి వస్తున్నది. త్రాగడానికి నీరు అంత కరువైనపుడు, ఇక వారు దినము స్నానము చేయడానికి ఎంత కష్టమో నేను వేరే చెప్పవలసిన అవసరం లేదు. కాబట్టి కనీసం మానవునికి కావలసిన తిండి, గుడ్డ, ఇళ్ళే కాకుండా, నీటికి కూడ నోచుకోనటువంటి దౌర్భాగ్య స్థితిలో మా ప్రాంత వాసులు ఉన్నారు. అంటే చాలా విచార కరంగా ఉన్నది. కాని ఇప్పుడు ప్రభుత్వము ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేయదలచిన సంస్కరణలు నాకు తెలుసును కాని, వెనుకబడ్డ జాతులకు ఏ విధంగా ప్రత్యేకించి వారి అభివృద్ధికిగాను ఒక బోర్డును ఏర్పాటు చేసినారో, అదే విధంగా ఈ ప్రాంతాల అభివృద్ధి కొరుకు కూడా ఒక ప్రత్యేక బోర్డును ఏర్పరచి వారి విషయములో తగు శ్రద్ధ తీసుకొంటారని ఆశిస్తూ, ఈ అవకాశము ఇచ్చినందుకు ఉపాధ్యక్షులకు నా వందనములు అర్పిస్తూ విరమిస్తున్నాను.

SRI R. B. RAMAKRISHNA RAJU:—మహాశయా, ఈ supplementary estimates అన్ని కూడ ముఖ్యమైనవే. వాటికిగాను డబ్బు ఇవ్వడానికి ఎవరికి ఆక్షేపణ ఉండకూడదని భావిస్తున్నాను. గవర్నమెంటువారు చేసింది మంచిదేనని మనమందరము ఆమోదించ వలసి యున్నది. అందులో ముఖ్యంగా తీసుకొన్న estates లో ఉన్నటువంటి గ్రామోద్యోగస్థులకు కొంత వరకైనా జీతాలు హెచ్చించారు. దానికి గాను కొంత పైకము ప్రభుత్వంవారు అడగడం సంతోషకరమైన విషయము. అయితే 1st July 1956 మొదలుకొని ఆ హెచ్చు జీతాలు ఇస్తామని ఇందులో వ్రాసి ఉన్నారు. గాని, గత ఆరు సంవత్సరములుగా వారు గవర్నమెంటుకు కావలసిన పనులన్నీ చేస్తు ఉంటె కూడ, ఏదో గత 1, 2 సంవత్సరాల నుంచి అయిన arrears ఇవ్వకుండా ఈ July నుంచి మాత్రం ఇవ్వడం అంత బాగలేదు. అయినా, ఇంత మాత్రమైనా ఇచ్చినందుకు వారు సంతోషిస్తారని అనుకుంటాను. తరువాత ఏ విషయానికి గాని ఈ supplementary

estimates తయారు చేశారో అటువంటి విషయంలో ముఖ్యమైనది మన ఆంధ్ర రాష్ట్రంలో ఎక్కడ చూచిన చాలా ఆందోళన కలుగ జేస్తున్నటువంటిది District Board roads యొక్క పరిస్థితి.

ఈ రోడ్లు చాలా దుర్భరముగా ఉన్నవని అందరికీ తెలుసును. ఈ రోడ్లు చక్క జేయటానికి ప్రభుత్వము ఏమి ప్రయత్నము చేస్తున్నారు అనేది కన్పించడము లేదు. మొన్నమన Local Administration మంత్రిగారు ఒక ప్రశ్నకు సమాధానము చెబుతూ Highways మీద ఖర్చుచేసిన డబ్బులో 10% District Board Roads కొరకు బడ్జటులో కేటాయించబడిందని మనకందరికీ జ్ఞాపకము చేశారు. ఆ డబ్బు సుమారు పదిలక్షలవరకూ ఉండవచ్చునని అంచనాగా చెప్పారు.

THE HON. SRI A. B. NAGESWARA RAO :—8 లక్షల 83 వేలు అవుతుందండి.

SRI R. B. RAMAKRISHNA RAJU :— 8 లక్షల 83 వేలు అని మంత్రిగారు చెబుతున్నారు అంటే యింకా తగ్గిపోయిందన్నమాటే. ఈ 8 లక్షల 83 వేలున్నూ మన రాష్ట్రానికి ఉన్న పదకొండు జిల్లాలమీద పంచాలన్నమాట. ఈ సొమ్ముతో ఒక్కొక జిల్లాలోని రోడ్లు ఏవిధముగా చక్క జేయగలము ? నేను బడ్జటునుగురించి మాట్లాడేటప్పుడు యీ సొమ్ము చాలదని చెప్పాను. దానిని గురించి ప్రభుత్వము ప్రత్యేకశ్రద్ధ తీసుకొని, రోడ్లు బాగుచేస్తే బాగుంటుందని చెప్పాను. ఈ ఎనిమిదిలక్షల పైచిల్లర ఏమూలకూ సరిపోదు. అటువంటి సందర్భములో అందరూకూడ వారనక, వీరనక అటు ఆ జిల్లాఅని, ఇటు యీజిల్లా అనేది లేకుండా అన్ని జిల్లాలవారు ఆందోళన చేస్తున్నది యీ రోడ్లకొరకే. ప్రభుత్వము వారు యింతవరకూ ఏచర్యతీసుకోకుండా ఉండడము చాల శోచనీయముగా ఉన్నది. ప్రభుత్వము యిప్పటికైనా కొంచెముగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని యీరోడ్లు బాగుచేయకపోతే అటుపిమ్మట ఒక బ్రహ్మాండమైన బాధ్యత ప్రభుత్వముమీద పడుతుంది. ఈ విషయము మరల మరల ప్రభుత్వానికి చెప్పడమునకు సాహసిస్తున్నాను. ఇప్పటికైనా యీ రోడ్డు బాగుచేయించకపోతే, ముందుముందు యింకా ఎక్కువసొమ్ము ఖర్చు చేయవలసి ఉంటుందని ప్రభుత్వాన్ని హెచ్చరిక చేస్తున్నాను.

తరువాత Taken over Estates విషయమును గురించిచూస్తే, అక్కడి రైతులను ఆందోళపరుస్తున్నది యింకొక విషయము ఉన్నది. ఇదివరకు యీ Estates జమీందార్ల స్వాధీనములో ఉండగా రైతులు వంటచెరుకు వగైరాలు దమ్మిడీ ఖర్చు చేయకుండా తెచ్చుకునేవారు. అలాంటిది ఇటీవల యీ Estates

ప్రభుత్వము స్వాధీనములోనికి వచ్చిన తరువాత వంటచెరుకు తెచ్చుకోనివ్వకుండా రైతులను చాలా నిర్బంధము చేస్తున్నారు. Forest Department వారుకూడా రానురాను రైతులయందు చాలా కఠినముగా ప్రవర్తిస్తున్నందువల్ల వంటచెరుకు తెచ్చుకోటానికి బొత్తిగా వీలు కావడములేదు. Illicit cutting అని అన్యాయపు కేసులు రైతులమీద పెట్టి heavy compounding కు గురిచేయడం కూడ జరుగుచున్నది. దానికి మార్గము ఏమిటని ఆలోచిస్తే, Co-operative Society లను ఏర్పాటు చేసుకోమని అన్నారు. ఆప్రకారము Co-operative Society పెట్టుకుంటే, coupes యిస్తామనిన్నీ ఆ సొసైటీద్వారా coupes కొనుక్కుంటే, తద్వారా వంటచెరుకుకు యిబ్బంది తీరిపోతుందని చెప్పారు. అదే ప్రకారము మా గ్రామములో ఒక Co-operative Society పెట్టి, ఒక forest coupe వేలము వేస్తే, యీ సొసైటీద్వారాకొని, దానికి కట్టవలసినడబ్బు కట్టాము. ఆ కూపుకొని యిప్పటికి ఆరుమాసము లైనది. కాని దానిని Forest Department వారు యింతవరకు confirm చేయలేదు. దానికి కట్టినడబ్బు సెంట్రల్ బ్యాంకు నుంచి అప్పుతీసుకుని కట్టాము. కూపుకొని యిప్పటికి ఆరుమాసములైనను వేలము confirm చేయకపోగా, తెచ్చినడబ్బుకు వడ్డీకూడ తగులుతున్నది. దీనివల్ల రైతులకు రెండు విధములుగా నష్టము తగులుతున్నది. అటు వంటచెరుకు రాలేదు. ఇటు తెచ్చినఅప్పు తీరలేదు. పైగా వడ్డీ తగులుచున్నది. Forest Department వారిని అడిగితే జవాబులేదు. ఈ ప్రకారము అన్నిచోట్లలోగూడ జరగటానికి సాధ్యము కాదు. Co-operative Society ద్వారా కొనుక్కున్నప్పటికినీ ప్రభుత్వము ఆ కూపును రైతులకు త్వరతో చేరేఏర్పాటు చేయకపోతే ప్రయోజనము ఏమి ?

(Interruption — ఎక్కడసంగతి యిది ?) మా కార్వేటినగరం సంగతే చెబుతున్నాను. అక్కడ Multipurpose Co-operative Society ను ఒకటి ఏర్పాటు చేసుకున్నాము. అందువల్లనే నేను ఈ విషయము యిక్కడ మనవి చేయవలసివచ్చింది. 300 రూపాయలకు వేలంపాటలో ఆ కూపును కొన్నాము. కూపును కొని యిప్పటికి 6 మాసములైనప్పటికినీ, ఆ వేలమును confirm చేయకపోవడము శోచనీయముగ ఉన్నది. Confirm చేయకపోవడమువల్ల తెచ్చినఅప్పును తీర్చుకోటానికిగూడా వీలులేకుండా పోతున్నది. కూపుతో సంబంధము లేకుండా బైటనుంచిఅయినా వంటచెరుకు తెచ్చుకోనిస్తారా అంటే, ప్రభుత్వము దానికి ఒప్పుకోదు. ఈ బాధఅంతాఎందుకు. పోనీయిండి ప్రభుత్వమే వారియొక్క ఆబేదార్లద్వారా పర్మిట్లు యిచ్చినట్లయితే, కూలినాలి చేసుకునేవాళ్ళు ఎవరైనా తెచ్చుకుని అమ్ముకుని బ్రతుకుతారుగదా ! అదికూడ చేయటానికి వీలు లేదని అంటున్నారు. ఈ సొసైటీలు లేకుండానైనా పెద్దవాళ్లను తెచ్చి అమ్ముకోనిస్తే

ప్రజలకు బాధయేమీ ఉండదు. లేకపోతే ప్రభుత్వోద్యోగులనే పర్పాటుచేసి ఆ కూపులను అమ్మించండి. లేకపోతే పర్మిట్లద్వారా వంటచెరుకు అమ్మించండి. ఆవిధముగా చేస్తే, పేదవాళ్లకు జీవనోపాధి కల్పించినట్లయినా అవుతుందిగదా! ఈ విధమైన suggestions మేము ఎన్నోసార్లు మంత్రిగారికి తెలియజేశాము. మొట్టమొదట Conservator of Forests వచ్చినప్పుడు యీ విషయము తెలియజేశాము. కాని Forest Department వారు, ఆ విధముగా చేయటానికి వీలు లేదని అంటున్నారు. దానికి కారణము ఒకటి చెప్పారు. ఈ విషయము Forest Department వారే take up చేస్తే, దినమునకు ఎన్నో పిటిషనులు Forest వారిమీద పెట్టుతారు. యిక యీ పిటిషనులు అన్నీ విచారించటానికే కాలము అంతా గడిచిపోతుందట. అందువల్ల యీవని take up చేయటానికి వీలు లేదని అంటున్నారు. అయినప్పటికినీ, ఒకచోటనైనా యిది experiment చేసి చూడగూడదా? అంతగా పిటిషనులు ఏవైనావస్తే అవన్నీ పాటించకుండా frivolous అని త్రోసివేయవచ్చును గదా! ఒకవేళ నిజముగానే తప్పు ఫారెస్టువారి మీద ఉంటే, అప్పుడు వారిని దండించటానికి వీలుంటుంది. Forest Guards తప్పు చేస్తే, వారిపైన Forester ఉంటున్నాడు. Forester తప్పుచేస్తే, అతని పైన Ranger ఉంటున్నాడు. Ranger పైన D. F. O. ఉంటాడు. ఈ విధముగా ఒకరి పైన యింకొకరు పై అధికారి ఉంటూఉన్నారు కాబట్టి, తప్పుచేసిన వారిని పై అధికారిచేత enquiry చేయించి దండించవచ్చును కాబట్టి, ఈ పని take up చేయడమునకు వీలులేదనడము సబబుగా లేదు. అయినప్పటికీ, ఒకచోట దీనిని experiment చేయించి చూడండి. అందులో తప్పు యేమి ఉన్నది. దీనికి రైతులు కూడ తోడ్పడుతారు. ఒక సంవత్సరము పాటు Forest Department ద్వారా వంట చెరుకు అమ్మించండి. మేమందరము కూడ సహకరిస్తాము, Frivolous petitions కూడ రాకుండా చూస్తాము. ఒక వేళ వస్తే, అవి అన్నీ ఖాతరు చేయకుండా చించివేయండి. అందులో మునిగి పోయేది ఏమి ఉంది? కాబట్టి యీ వంట చెరుకు అమ్మించడము Forest Department ద్వారా చేయించండి. రైతుల కష్టాలు తొలగి పోతాయి. ఈ రెండు విషయాలు ప్రభుత్వానికి నచ్చ జెప్పాలనే ఉద్దేశ్యముతోనే నేను యీ debate లో పాల్గొన్నాను. ప్రభుత్వము నేను చేసిన suggestions పాటించి ఆచరణలో పెడుతారని ఆశిస్తూ యింతటితో విరమిస్తున్నాను.

SRI B. V. SIVAIAH:—ఉపాధ్యక్షా, ఈ Supplementary Budget ను నేను బలపరుస్తూ కొన్ని విషయాలు ప్రభుత్వదృష్టికి తేదలచుకున్నాను. ఈ సమావేశములో ప్రభుత్వము యొక్క పాలసీని గురించి question hour లో మాట్లాడి

Sri B. V. Sivaiah] [28th September 1956

నప్పుడు, ఆ విషయము Supplementary Budget ను గురించి discuss చేసే టప్పుడు మాట్లాడవలసిందని Speaker గారు మందలించారు. ఇప్పుడు ఆ అవ కాశమును పురస్కరించుకుని మాట్లాడుతున్నాను.

Local Development Works విషయములో యీ సంవత్సరములో యింతవరకు ఒక్క స్కీముకూడా ప్లానుచేసి అమలుపరచినట్లు కనబడదు. ఇప్ప టికి యీ సంవత్సరములో తొమ్మిది మాసములు కావచ్చింది. ఒక్కటికూడ అమలులోనికి రాలేదు. చిట్టచివరికి అవి ఏ జనవరిలోనో ఫిబ్రవరి నెలలోనో బడ్జటు సంవత్సరము పూర్తికావచ్చేటప్పుడు మంజూరుచేస్తే, అవి మార్చి 31వ తేదీలోగా పూర్తిచేయటానికి వైముఉండదు; పూర్తిచేయటానికి కష్టతర మవుతుంది. అందు వల్ల ఆస్కీములు వీలుఅయినంత త్వరలో ప్లానుచేస్తే, అవి మార్చి 31వ తేదీ లోపుగా అమలు జరపడమునకు అవకాశము తగినంత ఉంటుంది. లేకపోతే యీపనులు hurry - burry గా చేయడమే అవుతుంది. కొన్ని అసంపూర్తిగాను, చేసినంతవరకైనా అసంతృప్తిగాను ఉండక తప్పదు.

(At this stage Mr. Speaker resumed the Chair)

మా గుంటూరు జిల్లాలో గుంటూరునుంచి పరుచూరుకు పోయే రోడ్డు Highways వారిది అయినప్పటికినీ, అది చాలా అధ్వాన్నపు స్థితిలో ఉంటున్నది. ఎన్నో సంవత్సరాలుగా అది చికిత్సలో ఉన్నది. ఇంతవరకు ఆ డిపార్టుమెంటువారు ఆ రోడ్డు రిపేరు చేయడంగురించి పట్టించుకున్నట్లు కనబడదు. మన ఆంధ్రరాష్ట్రంలో పుగాకు ఉత్పత్తి ఎక్కువ అనే సంగతి ప్రభుత్వానికి తెలియకపోలేదు. గుంటూరులో ఎన్నో పుగాకు కంపెనీలు ఉన్నవి. విదేశ కంపెనీలు L. T. D. తో సహా ఉన్నవి. పరుచూరు ఒక గొప్ప పుగాకు ఉత్పత్తి కేంద్రము. పరుచూరునుంచి అటు చీరాలకు గాని, యిటు గుంటూరుకు గాని యీ పుగాకు అంతా తీసుకునిరావలసి యున్నది. తీసుకునిరాకపోతే అక్కడ పుగాకుకు మార్కెటు దొరకదు. కేంద్ర ప్రభుత్వానికి పుగాకు మీద Excise పన్ను లక్షలకొలది చేరుతున్నది. ఈ మధ్య ఆంధ్రరాష్ట్ర పుగాకు ఉత్పత్తిదార్ల మహాసభ జరిగింది. అప్పుడు కేంద్ర మంత్రులు మన రాష్ట్ర మంత్రులు, Heads of Departments ఆ సభకు వచ్చారు. వారందరు వచ్చినప్పుడు వారియొక్క కార్లుగాని, జీపుకార్లుగాని యీ రోడ్డుమీద పోవటానికి వీలులేకుండా పోయింది. ఈ రోడ్డుమీద బస్సులు నడిపించటానికి పర్మిట్లు, licenses ప్రభుత్వము యిస్తున్నది. కనీసము ఆ రోడ్డును మరమ్మతు చేయిద్దామని ప్రభుత్వానికి తోచినట్లు లేదు. ముఖ్యంగా యీ గుంటూరు పరుచూరు రోడ్డు త్వరలో రిపేరు చేయించగలందులకు నేను ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను

తరువాత Marketting Committees కు సంబంధించిన Elections విషయములో కొంతమంది శాసనసభ్యులు యిక్కడప్రభుత్వముపైన లేనిపోని అభాండాలు, నిందలుమోపి మాట్లాడుతున్నారు. వారావిధముగామాట్లాడడము చాలా శోచనీయము. అది అంతా పక్షపాతఉద్దేశ్యముతో గాని, మరేఉద్దేశ్యముతోగాని చేసిందికాదని అక్కడ ప్రక్కన ఉన్న రైతులందరు చెప్పగలరు. హెచ్చుమంది శాసనసభ్యులు అలాంటి దురుద్దేశ్యముతో ఉన్నదానికంటే, యిది అంత ఘోరమైన విషయముకాదు. Co-operative Bank విషయములో వారికి membership-term అయినప్పటికిని, ఆ outgoing members నే Advisory Board గా వేసి, వారిచేతనే పరిపాలించడము జరుగుతున్నది. ఇంతకంటే ఘోరమైన కార్యక్రమము కాదు యిది.

తరువాత Bus routes విషయములో State Government వారు licenses, permits ఎన్నో యిస్తున్నారు. కొన్నిచోట్ల యిప్పటికి ఆరునెలలు జరిగినప్పటికినీ licenses లేకుండానే Buses ను నడుపుతున్నారు. ఇంతకన్న ఘోరమైన కార్యక్రమను మరొకటి ఉన్నదంటే, లేదని చెప్పవలసిఉన్నది.

తరువాత పంచాయితీ బోర్డులలో మైనారటీ పార్టీవారిని Temporary President గా వేశారని అన్నారు. అంతకంటె ఘోరమైన కార్యక్రమముకాదు యిది. మంత్రిగారుకాని, ప్రభుత్వములోఉన్న అదినేతలుగాని, వారికి యిష్టము వచ్చిన మెంబర్లు ఉద్యోగస్థులచేత గాని, వారి పార్టీవారిచేతగాని పరిపాలన చేయించుకోవడము, జిల్లాబోర్డుల term postpone చేస్తున్నదానికంటె ఘోరమైన తప్పుకాదు యిది. ఒక జిల్లా అధికారిని, అనగా జిల్లా కలెక్టరును జిల్లాబోర్డుల పరిపాలనలో పెట్టారుగాని, జిల్లా పరిపాలన చేతిలో చిక్కించుకుందామని అనుకునే వారిచేతులలోగాని యీ Marketting Committees affairs పెట్టలేదు.

తరువాత వాతావరణముదృష్ట్యా వర్షాకాలము అనే దృష్టితో రైతులమీద హెచ్చుగా పన్నులు వేయడముతో కొంతమంది ప్రతినిధులమైన మేముకూడ యీ మార్కెటింగు కమిటీ ఎలెక్షనులు postpone చేయవలసిన అవసరమున్నదని చెప్పినవారమే. ఇదివరకు యీ మార్కెటింగు కమిటీలు re-constitute చేసినప్పుడు ఒక్క రెండుజిల్లాలలో మాత్రమే యీ కమిటీలు ఉండడము సంభవించినవిగాని, అన్ని జిల్లాలలోనూ యీకమిటీలు లేవు. ఇప్పుడు మనకు ఆంధ్రరాష్ట్రము ఏర్పడిన తరువాత అన్ని జిల్లాలలోనూ కొత్త కమిటీలు nominate చేశారు. ఇక ముందుముందు అన్ని జిల్లాలలోనూ ఒక Net Work of Marketting Commit-

tees ఏర్పాటుకావటానికి అవకాశము ఉన్నది. అన్ని జిల్లాలలోనూ ఒకేసారి ఎన్నికలు జరపడము, అవి అన్నీ ఒక net work మాదిరిగా ఒక పెద్ద organization మాదిరిగా సృష్టించడానికి, భవిష్యత్తులో వాటిని యింకా విస్తృతము చేటాయనికి వీలు కలుగుతుంది. కాబట్టి ప్రస్తుతము యివి postpone చేస్తే అన్ని జిల్లాలలోను అన్ని మార్కెటింగు కమిటీలతోబాటు, ఎన్నికలు జరిపినట్లయితే బాగా ఉంటుందనే ఉద్దేశ్యముతోటి, మాబోటివారు ఆవిధముగా సూచించిన మాట నిజమే. అంతేకాని యిది వేరే దురుద్దేశ్యముతో చేశారని ప్రభుత్వాన్ని నిందించడము, ప్రభుత్వము మీద ఆక్రోశముపడడము, ఆరోపించడము మంచిదికాదు.

అది postpone చేసి అన్ని మార్కెట్లతోపాటు ఎన్నికలు జరుగుతే బాగుంటుందని మేము సూచించినమాట వాస్తవము. అంతేగాని అది దురుద్దేశంతో చేశారని ఆక్రోశపడడము సబబు కాదు. ఏదో కొంతమందిని ముద్రవేసి జనంమీదకు పంపి గెలిపించడానికి తాపత్రయంకాదు, ఎవరైనా అభ్యర్థులను పెట్టుకొనవచ్చును. సంస్థ అభివృద్ధికి పాటుపడవచ్చును. ప్రభుత్వం ఎట్టి విఘాతం కల్పించలేదు అని నేను చెబుతున్నాను.

పంచాయితీబోర్డు Temporary Presidents విషయములో అన్యాయం జరిగిందని నిందారోపణ జరిగింది. శాసనసభ్యులు కొంతమంది పేపర్లలో కొన్ని విజ్ఞప్తులు పంపినారు, ఇది చాలా unhealthy situation కు దారి తీస్తుందని చెప్పినాను. వారు policy మార్చుకొన్నారు. ఈలోపు కొన్ని అవకతవకలు జరిగినవి. దీనినిగురించి వారిని అభినందించవలసినదేగాని దూషించవలసిన అవసరం లేదని చెపుతూ శలవు తీసుకుంటున్నాను.

SRI D. KONDAIAH CHOWDARY:—అధ్యక్షా, ముఖ్యముగా రెండు మూడు విషయాలు మాత్రము ప్రస్తావించదలచుకున్నాను. కర్నూలు Bar association వారు ఇచ్చిన టీ పార్టీలో మద్రాసుమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంగారు ఏమన్నారు? మన మంత్రివర్గం సక్రమముగా ఉన్నదిగాని ఒకరిద్దరు Experimental Lawyers ను పెట్టుకొనవలెనని అన్నారు. ఇది లేకపోవడంవల్ల ఎటువంటి అనర్థాలకు దారితీస్తుందో ప్రధాన మంత్రిగారు గుర్తించకపోవడం న్యాయముగాలేదు. మాసం, మాసం Judicial System ను, కోర్టు స్థానములను ఆఫీసర్లను విధానములను స్టాంపు డ్యూటీని మారుస్తున్నారు. ఈ మార్పులవల్ల ప్రజలు తికమకలపడుతున్నారు అని తెలియ చేస్తున్నాను. దానిని కూడా Commercial గా ఉపయోగించడము మాకు అభ్యంతరము లేదుగాని ఇది ఎంత నీతివంతమో అర్థం చేసుకోవలెనని మనవి చేస్తున్నాను. సెపరేషనుకు ముందు executive judicial

అధికారాలు కలెక్టరుకు ఉండేవి. సెపరేషను తరువాత Judicial Magistrates వద్ద కొంత అధికారం, తహశీల్దార్లకు కొంత అధికారం, డిప్యూటీ కలెక్టర్లకు కొంత అధికారం ఇలాగ తలా కాస్త పంచిపెట్టారు. తరువాత జిల్లా మాజిస్ట్రేట్లనుతీసి వేసి Additional District Judges ను వేసి ఏమి చెయ్యడానికి తెలియక వారికి పనులు కల్పించడానికి Estates Tribunals, Labour Tribunals పనులను అంటగట్టేరు. న్యాయస్థానాలను మార్చి వేస్తున్నారు. కావలిలో కోర్టు పెట్టి తరువాత తీసివేసేరు. తిరిగి పెట్టవలెనని అంటున్నారు. దానికి కారణము, మంత్రివర్గములో అనుభవము లేకపోవడమే. మొన్ననే కందుకూరు మునసబుకోర్టుతీసివేసి నెల్లూరులో పెట్టారు. ప్రోనోట్లవిషయములో దావా కొందరు కందుకూరులోను, కొందరు నెల్లూరు లోను అని అనడంవల్ల గడువు తీరిపోయి ప్రజలు నానాయిబ్బందులకు గురి అగుచున్నారు. దీనికి కారణం న్యాయపరిపాలనమీద ఉన్న తూష్ణీభావము తప్ప వేరు ఏమీ కాదు. న్యాయస్థానములు ఎప్పుడూకూడా liability గా లేవు, కొన్ని దాదావు ఖర్చులుపోను లక్షలకొద్ది రూపాయలు సంపాదిస్తూ ఉన్నాయి. లాభము వస్తున్నాకూడ వాటిని సక్రమంగా నడపలేకుండా ఉన్నారు. సంజీవయ్యగారున్నారు గాని ఆయన ఎప్పుడూ కోర్టులో practice చెయ్యడములేదు. మన మంత్రివర్గములో Minister for Law అనేశాఖ వేరేలేదనే అభిప్రాయముఉంది. ఇది నా అభిప్రాయం కాదు. అనేకమంది జిల్లా జడ్జీలుకూడా అంటున్నారు. Stationary Sub-Magistrates కోర్టుకు వెళ్ళి చూస్తే ఊగులాడేవి, ఊడిపోయేవి కుర్చీలు ఉంటాయి. District Head Quatrers అయిన కడప S. S. M. కోర్టుకు sweeper లేడు. ఆ కోర్టులు వేలకొద్ది రూపాయలు ఆర్జిస్తున్నవి. క్రిందటిదఫా సెలక్టు కమిటీలో కోర్టుఫీజు ఎక్కువ చేసినపుడు ఒక oral understanding కు వచ్చినాము. General complaint కు 25 రూపాయలు వసూలుచెయ్యాలని అనుకున్నాము. అది ఏమిటంటే ఈ కోర్టులలో వచ్చే ఆదాయములో అక్కడ వసతులు కల్పించాలని గాని ఏమీ జరుగలేదు. Cl.ents కు కూర్చునే వసతులు, మంచినీటి వసతులు కల్పిస్తామన్నారు గాని అట్లా చెయ్యకుండా ఈ డబ్బు General Administration ఖర్చులకు తీసుకున్నారు, కోర్టు dignity పోతే న్యాయపరిపాలన సక్రమముగా జరుగదు. అందువల్ల administration అవినీతిపాలు, ఎగతాళిపాలు అగుతుంది. ఈ విషయములలో వెంటనే చర్య తీసుకొనవలెనని కోరుచున్నాను. చట్టములను రోజుకు రోజుకు మార్చవలెనంటే కష్టముగా ఉంటుందని మన ముఖ్యమంత్రిగారు చెప్పారు; ఒక Retired Judge ని వేసి Judicial system overhaul చేసి నిర్దుష్టమైన సిద్ధం మేము పొందిస్తామని అన్నారు. గాని ఇంతవరకు దానిని అమలుచెయ్యడము మాత్రము కనబడలేదు.

ఇక Bus routes విషయములో ముఖ్యమంత్రిగారు పదేపదే మళ్ళ్యపరుస్తున్నారు. బస్సు రూట్సు అన్యాయముగా కొందరు private persons చేతులల్లో అక్రమంగా శాశ్వతముగా వంద సంవత్సరాలు ఉండిపోతూ unearned income సంపాదించుకుంటున్నారు.

THE HON. Dr. B. GOPALA REDDI :—The Motor Vehicles Act అనేది Central Act పర్మిట్ ఇచ్చిన తరువాత తగు కారణాలు ఉంటే తప్ప వారికే renew చేయాలని ఉన్నది. ఇందులో మా పైత్యం, కవిత్వం ఏమీలేదు.

SRI D. KONDAIAH CHOWDARY :— Central Act అని మాకు తెలుసు. దానిని మార్చడానికి వీలులేదని సమాధానం చెబుతారని కూడా మాకు తెలుసు. మేము చెప్పిన పద్ధతిలో మారిస్తే ప్రభుత్వానికి నష్టంరాదు ; ప్రయాణీకులకు సౌకర్యం ఉంటుంది, అందరు మెంబర్లు వత్తిడిచేస్తే కమిటీ వేస్తాము అంటారు. ఇది ఒక సమ్మోహనాస్త్రమై పోయింది ముఖ్య మంత్రి గారికి. తరువాత మరిచి పోవడం జరుగుతుంది. బస్సు రూట్లను auction వేసే పద్ధతి ప్రపంచంలో ఎక్కడా లేదని సెలవిచ్చారు. ప్రపంచంలో లేని పన్నులను మీరువిధించడం లేదా ? క్రొత్త సిద్ధాంతాల ప్రకారం ఆదాయం వచ్చే పద్ధతులు అనుసరిస్తే తప్పా అని అడుగుతున్నాను. క్రొత్తగా ఆదాయం వచ్చే మార్గాలను ఆన్వేషించ కూడదా ? జిల్లాలో 10 బస్సు రూట్లు ఉంటే 100 అప్లికేషన్లు వచ్చినవుడు 10 మందికి మాత్రమే ఇస్తారు. ఆ పది మంది ఇష్టం వచ్చిన మైలేజి అడుగుతున్నారు. గుంటూరులో మాలకొండ అడవి నుంచి fuel తెచ్చుకోవాలంటే 1–4–0, 1–8–0 అడుగుతున్నారు లారీల వాళ్ళు. సరిఅయిన రేట్లు పెట్టుకొంటే రైతుకు పొగాకు barn కు కావలసిన కర్ర 0–12–0 కో 0–8–0 కో వచ్చే అవకాశం ఉన్నది. అట్లా అయితే నష్టపోతారు అంటారా నష్టపోయే వాడు ధనికుడే కాని బీదవాడు కాదు ; బస్సురూట్లు తీసుకునే వాడు ధనికుడు అవుతాడుకాని బీదవాడు కాదు. Experiment చెయ్యండి.

THE HON. Dr. B. GOPALA REDDI :- బస్సువాళ్ళు, లారీవాళ్ళు rich people అనుకోవడం చాలా పొరపాటు. మారువాడీల దగ్గర mortgages పెట్టుకుని మనుగడ సాగిస్తున్నారు. మహారాజులు కారు.

SRI D. KONDAIAH CHOWDARY :— 1942 లో నజీరియా బస్సువానికి 3 బస్సులు ఉన్నాయి. ఈ రోజున మన జిల్లా అంతా తన స్వాధీనంలో

పెట్టుకొన్నాడు. మూడుబస్సులనుంచి 200 బస్సుల వరకు ఎట్లాపెంచగలిగినాడు? డబ్బు లేకపోతేనే చేయగలిగాడా? ఎవరో మీకు తప్పు ఫోగట్టా ఇస్తే దానిని నమ్మి సుమ్ములను డబాయిస్తే ఎట్లా?

THE HON. Dr. B. GOPALA REDDI:—డబాయించేది నేనా వారా?

SRI D. KONDAIAH CHOWDARY:— Experiment కోసము ఒక జిల్లాలో పెట్టండి, మీకు వచ్చే పన్నులను యథాప్రకారంగా పుచ్చుకోండి. నష్టపడే వాడు వేలానికిరాడుకదా? Experiment చేయండి, ఉదాహరణకు లింగసముద్రం bus route కు 20 వేల రూపాయిలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. తెనాలి, గుంటూరుల మధ్య బస్సు రూటుకు 20 వేల రూపాయిలు ఇచ్చేవాళ్లున్నారు, నష్ట పడితే ఎందుకుఇస్తారు? ఈ విషయంలో statistics సంపాదించిఇస్తాము. అందరూ అడిగితే కమిటీవేస్తాము అంటారు. Let them go into the question. ఈ విషయ ములో కమిటీ వేస్తామని చెప్పి 1½ సంవత్సరాలైనది.

THE HON. Dr. B. GOPALA REDDI:—వాగ్దానంచేసి 1½ సంవత్స రాలు కాలేదే?

SRI D. KONDAIAH CHOWDARY:—బస్సు రూట్లు అమ్మి, లారీ రూట్లు అమ్మి మేడలుకట్టినవాళ్ళుఉన్నారు. రెండు బస్సురూట్లు ఎట్లాగో తంటాలు పడి మేడలు కట్టినవాళ్ళున్నారు. ఈ బస్సు రూట్లను బాడుగలకు ఇచ్చినవాళ్ళు న్నారు. కర్నూలు జిల్లాలోనే ఉన్నారు. బస్సు రూట్లను బాడుగకు ఇచ్చి సంపా దిస్తున్నవాళ్ళు, ఈ రకంగా లాభాలు పొందుతుంటే ఎందుకు నష్టంవస్తుంది అంటు న్నారో తెలియదు. ఎవరో bus owner వచ్చి మీ దగ్గర నష్టపడుతున్నాము. మారువాడీల దగ్గరకు వెడుతున్నాము, అని చెబితే అది gospel truth గా నమ్ము తున్నారు. దీనివల్ల చాలా బాధలున్నాయి. Sales tax అనేది ఇదివరకు మనదేశంలో ఉన్నదా? దానిని రాజగోపాలచారిగారు ప్రవేశపెట్టినారు. దానినే ఇపుడు అందరు కామధేనువు మాదిరి ఉపయోగించుకుంటున్నారు. అట్లాగే ఈ విషయంలోకూడా నూతనమార్గాన్ని సృష్టించండి, క్రొత్త ఆలో చనలుచేసే నూతనమార్గాలు సృష్టించడానికి మన ప్రభుత్వం ఎందుకు పూనుకో కూడదు? ఆ విధంగా ఇతరరాష్ట్రాలకు ఎందుకు మార్గదర్శకం కాకూడదు? న్యాయమా, అన్యాయమా అని చూడవలెనేకాని క్రొత్త సిద్ధాంతాలు ప్రవేశ పెట్టడానికి వెనుదీయరాదు, ఒక కమిటీని వేయండి; let them go into the question; ఫోగట్టాఅంతా తీసుకుని ఒకజిల్లాలో experiment చేయండి, తరువాత

నష్టంవస్తే మానివేయండి. పి. ఎన్. అప్పారావుగారు బ్లాకుల విషయంలో ప్రభుత్వంపై నీలాపనిందలు వేసినారు. దానికి జవాబు చెప్పవలసియున్నది. ప్లానింగు మంత్రిగారు వరుసగా continuous గా పెడతాము అన్నారు. ఇప్పుడు అందరుకలిసి పంచుకున్నారు అని విమర్శించారు. ఈరకంగా చెప్పడం న్యాయం కాదని మనవిచేస్తున్నాను. మేము అందరమూ represent చేసిన తరువాతనే అక్కడక్కడ blocks ఏర్పాటు చేయవలసి వచ్చింది. నెల్లూరు గోపాలరెడ్డిగారి జిల్లా. దర్శి, ఉదయగిరిలలో blocks పెట్టారు. అవి గోపాలరెడ్డిగారి నియోజకవర్గాలు కావు. వారు కేవలం పక్షపాతంతో తమ నియోజకవర్గాన్ని తృప్తిపరచడానికి చేసినపని అనడానికిలేదు. అందులో ఉదయగిరినుంచి independent సభ్యుడు ఎన్నిక ఐనాడు. ఆయన నియోజకవర్గం నందిపాడు. అందులో సగంవరకు ఉదయగిరి వస్తుంది. ఇది పాక్షికదృష్టితో చేసిన పనికాదు. నెల్లూరుజిల్లాలో మొదట దక్షిణ మున ప్రారంభించారు. వరుస క్రమంలోవస్తే వెనుకబడిన ప్రాంతాలకు వచ్చేసరికి చాలా ఎక్కువకాలం పడుతుంది. అందుచేత వెనుకబడిన ప్రాంతాలకు ప్రాముఖ్యం ఇవ్వాలని కోరాము. దానిపై ఈ రకంగా allotment చేసారు. మంత్రులలో తమ నియోజకవర్గాలు బాగు చేయాలనికాని పంచుకోవాలని కాని భావంలేదు. మంత్రులు పంచుకోడానికి చూస్తున్నారనడం సబబుకాదు.

SRI P. NARASIMHAPPA RAO :—అందరు మంత్రులు పంచుకున్నారనికాదు నేను చెప్పినది. కొండయ్యగారు చెప్పేది మాకు ఐశ్వర్యం; మీకు ఆరోగ్యం; మీకు ఋణం అనేభావంతో చెబుతున్నాను. మా area లో జరిగింది చెప్పాను కొండయ్యగారు తమ స్వవిషయంగురించి చెబుతున్నారు. అది నేనేమీ కాదనలేదు.

SRI D. KONDAIAH CHOWDARY :—United Congress సభ్యులు తలోక విధంగా మాట్లాడుతున్నారు; అందువలననే పరిపాలన అవకతవకగా నడుస్తోంది అని చెబుతున్నారు.

Mr. SPEAKER :— అప్రస్తుతం;

SRI D. KONDAIAH CHOWDARY :— గ్రామోద్యోగులకు కొన్ని సదుపాయాలు కలుగచేశారు. వారి బిడ్డలకు N. G. Os తో సమానంగా సదుపాయాలు కలుగచేస్తామని చెప్పారు. జమీందారీ ప్రాంతాలలోనే గ్రామోద్యోగులకు కూడా రైత్వారీప్రాంతాల వారితో సమానంగా జీతాలు ఇచ్చే విషయంలో కూడా ఆర్డర్లు వేశారు. కాని వారుకోరింది, చేసేపని ఎక్కువ అయినది కాబట్టి

Sri D. Kondaiah Chowdary] [28th September 1956

ఎక్కువజీతాలు ఇవ్వాలని. ఈ విషయాన్ని పదేపదే చెప్పినా ఆ మొర ప్రభుత్వం వినలేదు. వారికి ఇచ్చేజీతం రు 23 లు, ఇది చాలదని కనీసం రోజుకు ఒకరూపాయి అయినా లేకపోతే కూలిరేటు అయినా గిట్టడంలేదు కాబట్టి ప్రభుత్వం ఎంత ఖర్చు అయినా వారి జీతాలు పెంచవలసియున్నది. ఈ పద్ధతి వీలుకాకపోతే ఇదివరకే ఒక సలహా చెప్పియున్నాము. ఈ సలహాను గ్రామోద్యోగుల సంఘంవారు అంగీకరించినారు. అనాధీనం భూములను గ్రామోద్యోగులకు 5 ఎకరాలు 3 ఎకరాలు ఇస్తే సాగుబడి చేసుకుంటూ ఉద్యోగం చేస్తారు. ఉద్యోగం మానితే భూమిని ప్రభుత్వానికి స్వాధీనంచేస్తారు. ఈ పద్ధతిని pursue చేయవలెనని అడిగాము. దీనిని రాష్ట్ర గ్రామోద్యోగుల సంఘంకూడా ఆమోదించినది. గవర్నమెంటుకు ఖర్చు కూడా తగ్గిపోతుంది. ఈ విషయాన్ని అమలు చేయడానికి శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

SRI P. SREERAMULU:—అధ్యక్షా, ఈ రోజున Supplementary Demands మీద చర్చ జరుగుతుందని చెప్పి, శాసన సభ్యులు రావడం గాని ప్రేక్షక స్థానంలో కొద్ది మంది రావడం గాని సంభవించింది. ఈ సందర్భంలో భారత యుద్ధ చరిత్రలో ఉన్నటువంటి ధృతరాష్ట్రుకు, ద్రౌపదులు వారందరిని పేర్కొన్నట్లయితే ఇంకా ఎక్కువ ఈనాడు ప్రేక్షక స్థానంలో కిటకిట లాడుతూ ఉండేది. అయితే మనం ఏ విషయంలోనన్నా, ప్రభుత్వాన్ని విమర్శించవలసి వచ్చినప్పుడు, తప్పక విమర్శించాలి. జరిగినటువంటి పనులకు గాని, జరుగ వలసిన అభివృద్ధి కార్యక్రమాల విషయంలో గూడ చక్కగా సమర్థించవలసిన అవసరం కూడ మనపైన ఉన్నదని మనము మరవ కూడదని భావిస్తున్నాం. ముఖ్యంగా జిల్లాలలో క్రింది స్థాయిలో పరిపాలన జరిగే విషయాలలో ప్రభుత్వ విధానములో ఒక విధమైన మార్పు రావలసినటువంటి అవసరం ఉన్నది. ముఖ్యంగా ఈనాడు మధ్య ప్రదేశ్ గవర్నరు అయినటువంటి పట్టాభి సీతారామయ్య గారు మనకు బోగీలు మాత్రం కొత్తగా వచ్చినాయి. కాని ఇంజన్లు ఇంకా పాతవే నడుస్తున్నవి. మన ప్రభుత్వం విధానంలో అని చెప్పారు. అన్ని విషయాలలోను అట్లాగేనని నేను చెప్పాను. కాని జిల్లాలలో అనేక విషయాలు పరిపాలన సందర్భాలలో పెట్టినటువంటి దరఖాస్తులు గాని జరుగవలసినటువంటి కార్యక్రమాల విషయాల్లోగాని, సంవత్సరము, రెండు సంవత్సరములైనా వానిపై ఏ విధమైన చర్య తీసుకోనటువంటి సందర్భాలు అనేకం వున్నాయి. ఆ సందర్భాలలో మార్పు తీసుకొని రావడానికి ప్రభుత్వానికి ముఖ్యంగా ముఖ్య మంత్రి గారికి నేను ఒక చిన్న సూచన చేస్తున్నాను. మంత్రులు, ముఖ్య మంత్రి గాని, యితర మంత్రులు గానీ యిుండి జిల్లాల్లో పర్యటనకు వచ్చినపుడు ప్రత్యేకంగా ఒక పూటగాని ఒక రోజుగాని

Sri P. Sreeramulu] [28th September 1956

కేటాయింపు చేసుకొని, జిల్లాలలో ఏ విధంగా, ఏ ఏ సమస్యలు, ఏ ఏ దరఖాస్తులు, ఏ ఏ ప్రధాన సమస్యలు కరుడుగట్టి ఉన్నాయో, ఎన్ని సంవత్సరముల నుంచి అవి అలా వున్నావో కలెక్టర్లను అజమాయిషి చేసి, వాటిని పైకి లేవ దీసి వాటిపై ఏ action యిప్పుడు జరుపుతున్నది, యిదివరకు తీసుకొన్నది, వాటిలోని మార్పులు వాటిని, ఏ విధంగా dispose చేసింది యీ విషయాలపైన ఎక్కువ శ్రద్ధ వహించి, అజమాయిషీ చేసి కనుగొన వలసిన అవసరం ఉంది. అటువంటి సందర్భాలలో జిల్లాలలో రెండు మూడు చోట్ల 4, 5 కేసులు పట్టి పరీక్ష చేసినట్లయితే ప్రత్యేకమైనటువంటి మార్పు తప్పకుండా వస్తుందనిచెప్తూ, అల్లాచేసిన ప్రజలలో ఒకవిధమైన విశ్వాసం, అదికారులలో ఒక విధమైన భయంగూడ తప్పకుండా కలుగుతాయని నేను సూచన చేస్తున్నాను. రెండవ విషయం Veterinary College విషయంలో ముఖ్యమంత్రిగారు చెప్పిన జవాబు అంత సంతృప్తికరంగా లేదని మనవి చేస్తున్నాను. కారణం ఏమంటే, ఈమధ్య పత్రికలలో మనకు Veterinary College కి, ముప్పై ఏలక్షలు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందనిన్ని, ఆ ధనాన్ని మనం నిర్ణీతమైన కాలంలోపల వినియోగించుకోకపోవడంవల్ల అది lapse అయిపోతున్నదని, ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాదులో కాలేజి ఉన్నప్పటికికూడ కేంద్రప్రభుత్వం మంజూరు చేసినప్పుడు మన ఆంధ్రరాష్ట్రానికి కేటాయింపు చేయబడినటువంటి డబ్బును మనం వినియోగించుకొని యిక్కడకూడ యీనాడు Veterinary శాఖకు అవసరమైనటువంటి సిబ్బందిని తయారుచేయుటకు మరొక కాలేజిని స్థాపించుకొనడానికి, శాశ్వతమైన స్థలాన్ని నిర్ణయంచేసి కాలేజికి పునాదులు వేసుకోకపోవడం ఒకవిధంగా లోపమేమోనని నేను భావిస్తున్నాను. అన్ని తాత్కాలికమే, రాజధాని తాత్కాలికమే, High Court తాత్కాలికమే, అన్నిటి సిబ్బంది తాత్కాలికమే. అన్నీ తాత్కాలికం అయినట్లుగానే ఈ Veterinary కాళాశాలకూడ తాత్కాలికంగానే ఉన్నది. స్థిమితమైనటువంటి పరిస్థితులు ఏర్పడినప్పుడైనాగాని, శాశ్వతమైన పునాదులు ఏర్పాటు చేసుకోవడానికి, కేంద్రం యిచ్చినటువంటి అవకాశాన్ని ఉపయోగించుకొనడానికి మనం శ్రద్ధ తీసుకొనవలసి యున్నది. ఇప్పుడైనా సమయం మించిపోలేదనిచెప్పి యీ విషయాలను ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. గుంటూరుజిల్లా మార్కెటింగు కమిటీ ఎన్నికల విషయమై మామిత్రులు ఇంతకుముందు ప్రస్తావన తీసుకొచ్చారు. ఆ విషయంలో నిజంగా కూడా కొంతమంది మిత్రులకు అసంతృప్తి ఉన్నప్పటికికూడ, ప్రభుత్వం జిల్లాలో ఉన్నటువంటి merchants గాని, tobacco growers గాని, శాసన సభ్యులుగాని, వీరందరు ఎక్కడఉన్నా ప్రజాభిప్రాయానికి అనుగుణంగా చేసినటువంటి దానిని

అనుసరించి, వ్యవసాయ మంత్రిగాని, ముఖ్యమంత్రిగాని దానిని ఖాతరుచేసి ప్రస్తుతం ఎన్నికలను సలుపు చేసినందుకు ప్రత్యేకంగా ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను. కారణం ఏమంటే Tobacco Growers ఎక్కువగా ఇందులో ఓటర్లుగాఉన్నారు. వారికి యిది పొగాకుతోటలు వేసుకొనేటటువంటి season కాదని చెప్పటం కేవలం సత్యదూరం. పొగాకు పెంచే రైతులకు ఇది వ్యవసాయ తరుణం అని చెప్పి ప్రభుత్వాన్ని మభ్యపరచి, చెప్పటం ఎంతమాత్రం న్యాయంకాదు. అటువంటి కారణం వల్లనే ప్రభుత్వం దానిని వాయిదా వేయటంవల్ల ఏవిధమైనటువంటి ప్రమాదం లేదు. అందులో రాజకీయ పక్షాలుగాని, లేకపోతే politics గాని ఉన్నాయి. అని చెప్పి ప్రభుత్వంమీద అభాండం మోపడం చాల అక్రమమని మనయొక్క బాధ్యతను మనం సక్రమంగా నిర్వహించడంకాదని నేను నిస్సందేహంగా చెప్పవలసినటువంటి అవసరం వుంది. ఇక జిల్లాబోర్డుల రోడ్లు. ఇది ఒక ముఖ్యమైన విషయం. ఇది అరణ్యరోదనంకాదు. ఇందాక రామకృష్ణరాజుగారు చెప్పినట్లుగా ఇది ఒకవిధంగా అసెంబ్లీరోదనమే. జిల్లాబోర్డు విషయంలో ఎన్నిసార్లు చెప్పినప్పటికి ముఖ్యమంత్రిగారు చెవులు మూసుకొనడమేగాని, దానికి కావలసిన ధనం కేటాయింపు చేసేటటువంటి విషయం serious గ ఆలోచించడం లేదేమోనని మరొకసారి మనవి చేస్తున్నాను. ఈ విషయంలో ముఖ్యంగా బస్సురూట్లు జిల్లా బోర్డుమీద ఇచ్చారు. ఈ బస్సురూట్లు ఇచ్చినవారు. వారిదగ్గర ఎంత tax వసూలు చేస్తున్నారు? ఈ బస్సులను క్రమంగా రోడ్లపైన నడిపించవలసిన బాధ్యత ప్రభుత్వానికి వున్నదా, లేదా అని నేను ప్రశ్నిస్తున్నాను. ఈమధ్య రెండు మూడు మైళ్లు ఊళ్ళలోకి ఈ రోడ్లు గండ్లుపడి పోవటానికి వీలులేని పరిస్థితులలో, బస్సు operators వచ్చి "ఏమండి మేము ఏమిచేయటానికి వీలు లేకుండా ఉన్నది. మూడుమైళ్ళ దూరంలోనే బస్సులు ఆపవలసి వస్తుంది. మేముగనుక ప్రభుత్వంమీద civil గ proceed అయితే మామీద చర్య తీసుకొంటారని భయంగా ఉంది. మీ సలహాలు ఏమిటి అని అడిగినప్పుడు నేను శాసనసభ్యుడుగ . అట్లా సలహా ఇవ్వకూడదుగాని, రహస్యంగా చెప్పుతున్నాను. మీరు నిజంగానే civil notice ఇచ్చి ప్రభుత్వంపైన compensation కోరవలసిన హక్కు మీకు ఉన్నది అని వారికి సలహా చెప్పినమాట వాస్తవమే నిజంగాకూడ ఇది చెప్పుటకు వీలులేదు, రేపు ఈవిధంగా legal గ proceed అయితే ప్రభుత్వం దానిని ఎదుర్కొనవలసిన సమస్య కూడా ఉందని ప్రభుత్వ దృష్టికి నేను తీసుకొని రావలసి యున్నది.

SRI G. RAMI REDDI :—అధ్యక్ష మహాశయా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ Supplementary Budget ను గ్రాంట్సును ఒప్పుకోవడంలేదనే,

ప్రశ్న లేదు. ఇది ప్రభుత్వ పరిపాలనకు సంబంధించినది. ఒప్పుకొనే తీరవలెను. కాని ద్రవ్యాన్ని వినియోగపరచే విషయంలో కొన్ని సూచనలు చేయదలచాను. ఇంతకుముందు ఈ విషయాలలో P. N. Appa Rao గారు N. రాములుగారును పార్టీల విషయంపై కొంచెం పరిహాసాలు ఆడుకొన్నారు. ఆవిషయం నేను చెప్పనని దలచుకోలేదు. రాములుగారు చెప్పినదానికి నేను ఒక చిన్న ఉపమానం చెప్పవలె అనుకొన్నాను. ఏదో హనుమంతుని అపరావతారమైనటువంటి సుందరాకారుడు తన ముఖం అద్దంలో చూచుకొంటూ ఉండి అది ఎవరి ముఖమో అనుకొన్నాడట. అట్లాగా ఒకరిని ఒకరు అనుకొనడంవల్ల ప్రయోజనం ఉండదనిమాత్రం మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ఒక విషయం జిల్లాలో పరిపాలనను గురించి మనవిచేయ దలచుకొన్నాను. జిల్లా పరిపాలనలో ఉండే జాప్యాలు వాటివిషయమై ఈ red-tapism లో సామాన్య ప్రజానీకానికి కలిగేటటువంటి ఆలశ్యాలు, దానివల్ల కలిగే కష్టనిష్టూరాలు ముఖ్యంగా పల్లెటూళ్లలో ఉన్నటువంటి మాకు ఎక్కువగా తెలుస్తూ ఉంటుంది. ప్రభుత్వానికే కాదు, చాలమందికి కూడ, తలవంపులు కలుగ చేసే పరిస్థితి ఒకటి యీమధ్యనే జరిగింది. అది నేను సానుభూతితో చెప్పుతున్నాను. ప్రభుత్వం సామాన్య రైతాంగానికి సహాయంచేస్తాం అనే ఉద్దేశంతో subsidy లు బావులు త్రవ్వటకు యిచ్చివున్నారు. చాలమందికి 500, 750 ఈవిధంగా ఇచ్చి ఒక condition ఏదో పెట్టారు. అది rectangular గ ఉండవలెనని, ఇన్ని అడుగుల లోతు ఉండవలెనని, ఇన్ని అడుగుల నీళ్లు ఉండవలెనని, ఇచ్చిన మొత్తానికన్నా రెండంతలు ఖర్చుపెట్టాలని పెట్టారు. కాని అందులో ముఖ్యమైన సూత్రం ఏమిటి. ఇచ్చినటువంటి డబ్బును రైతు సద్వినియోగం చేసుకొని, బావి త్రవ్వించుకొని; ఆ బావిక్రింద సాగుచేసుకొని ఫలితాన్ని పొందవలెననే ఉద్దేశమేగాని, తూ. చ. తప్పకుండా ఆయొక్క నిబంధనలను అమలులో పెట్టవలెనని ప్రభుత్వ ఉద్దేశం కాదనుకొంటాను. నేను మా బద్వేలు తాలూకాలో కొన్ని బావులకు వాటిని regular loan గ మార్చివేసి ఇప్పుడు ప్రజలను కష్టపెట్టి వసూలుచేస్తుంటే నిజంగా అవి అందులకు అర్హమైనట్టివా అని 20 రోజుల పాటు బావి, బావి దగ్గరకు పోయి చూచివచ్చాను. అందులో కొన్ని బావులు ఉన్నాయి. అవి 750 రూపా యలకు 5 వేల రూపాయలు ఖర్చుపెట్టించారు. త్రవ్వించారు. అపారమైన లోతు గల జలం ఉన్నది. వాండ్లు 5, 6 ఎకరములు చేసుకొంటున్నారు. ఇచ్చిన గడువు లోపునే త్రవ్వించారు కొంతమంది. కాని అది regular loan గ మార్చుటకొరకై ప్రభుత్వంవారు చేసినటువంటి ఉత్తరువును చూస్తే నవ్వాలో, ఏడ్వాలో అర్థం కాకుండా ఉన్నది. ఒక బావికి ఏమి చెప్పారంటే rectangular గ త్రవ్వమని చెప్పాము. Round గ త్రవ్వినావు కాబట్టి దానికి మేము డబ్బు ఇవ్వడంలేదని

ఉత్తరువుచేశారు. Round well అయితేనేమి ? Rectangular well అయితేనేమి? వాడు త్రవ్వుకున్నాడు. 5 వేల రూపాయలు ఖర్చుపెట్టినాడు. పదు అడుగులకు 13 అడుగుల నీళ్ళు ఉన్నాయి. గడువు లోపల త్రవ్వినాడు. మరి కొన్నిటికి విచిత్రమైన విషయాలు ఉన్నాయి. ఇవి అన్ని చూస్తే అధికారులు. క్రింది గుమాస్తాలు వ్రాసే వ్రాతలు. క్రింది గుమాస్తాలు చెప్పుకోవచ్చునో, కూడదో కాని ఏదో ఒక కారణంవల్ల రైతులు వారిని approach కాకపోతేనో, మరి ఏ కారణంవల్లనైనా "incomplete" అని వ్రాశిపెట్టితే, "How incomplete" అనేది అడుగకుండానే, వాడు incomplete అన్నాడు కాబట్టి దీనిని loan క్రింద మార్చవలెననో లేక summary recovery చేయవలెననో చెయడం ఎంత ఘోరమైన అన్యాయమో మీరే ఆలోచించవలసి ఉంటుంది. ఈ విషయాన్ని పూర్తిగ ముఖ్యమంత్రిగారు enquiry చేసి, అటువంటి ఘోరాన్యాయం మన ప్రభుత్వ పరిపాలనకే తలవంపులు కలుగజేస్తున్నది కాబట్టి దానిని సర్దుతారని సూచిస్తున్నాను మరొకటి, పరిపాలన సౌష్టవంగా జరుగవలెనంటే ఉద్యోగులందరు సంతోషంగా ఉన్నపుడే జరుగుతుంది. అందువల్ల తగ్గు జీతగాండ్లకు సామాన్య జీవనప్రమాణానికి సరిపోయేటటువంటి జీతం యిస్తే వారు ఒక విధంగా, సంతోషమైనమనస్సుతో, వారి కార్యక్రమాన్ని జరుపుతారు అని పదేపదే మేము చెప్పుకొంటున్నాము గాని, అది ఆర్థికసంబంధమైన చిక్కు అని ప్రభుత్వం చెబుతూవచ్చింది. అటువంటి చిక్కులు ఉంటే ఉండవచ్చు గాక. పరిపాలనా యంత్రాంగం చెడిపోయి సక్రమంగా పోకపోతే, ప్రభుత్వానికి ఎంత లోటు అనే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని చూచినపుడు, యీ ఆర్థిక సంబంధమైన చిక్కులను ఒక సాకుగచెప్పడం మంచిదికాదని విజ్ఞులు అయినటువంటి ముఖ్యమంత్రిగారికి మీ ద్వారా మనవి చేసుకొంటున్నాను.

SRI N. VENKAIAH :— అధ్యక్షా ! నేటికయినా జమీందారీ గ్రామోద్యోగులకు ప్రభుత్వం న్యాయం కల్గించినందులకు అభివందనాలు రోడ్లవిషయం ఎంత దారుణంగా ఉందో మరీమరి చెప్పవలసిన అవసరం లేదు. అయితే ప్రభుత్వానికి దమ్మిడి ఖర్చుతో అవసరం లేకుండా రోడ్లు బాగుపడే యీ మార్గాన్ని నేను సూచించి ఉన్నాను. అందుకు ప్రభుత్వంవారు ప్రత్యుత్తరం ఇవ్వలేదు. ఇంతవరకుకూడా ఏమీ ఆలోచించిట్లుగాకూడా లేదు. ఈ 5 సంవత్సరాలలో ప్రభుత్వం జిల్లాబోర్డు రోడ్లకు తగినంత మొత్తం ప్రత్యేకించేదశలో లేదు అని తగినంత మొత్తాన్ని వినియోగించడానికి అవకాశాలుకూడా లేవని ప్లానును బట్టి తేలిపోతున్నది. అందువల్ల జిల్లాబోర్డు రోడ్లమీద Bus లను నడపటానికి ఎవరు అయితే పూనుకొంటారో వారికేయిచ్చి, వారిమీద పన్ను తీసుకోకుండా వారే మరామత్తు చేసి రోడ్లను రిపేరు చేసేటట్టి ఏర్పాటును వారికి అప్పగిస్తే ఈ 5

సంవత్సరాలలో కొంతవరకు బాగుపడే దశ వస్తుంది. అందుకు రూలు ఏదయినా అభ్యంతరం ఉంటే తప్పక దానిని సవరించాలని కోరుతున్నాను.

పశువైద్యం హిందూదేశంలో లేకుండా ఉన్నది. అది అందరికీ తెలిసిన విషయమే. నా నియోజకవర్గంలో ఏ గ్రామంనుంచైనా పశువైద్యం కొరకు 30 మైళ్లు వెళ్ళవలసి ఉంటుంది అని నేను మనవి చేస్తున్నాను. అద్దంకి నియోజక వర్గంలో లేకపోవటమే కాక, దాంట్లో ప్రతిఊరి: ౩౦ మైళ్ళలోపల ఇటువంటి వైద్యశాలలు లేవు. Private వైద్యశాలలు అంతకుముందే లేవు. మీకు పశువైద్య శాలలను ఏర్పాటు చేయుటకు డబ్బు లేకపోతే లేకపోవచ్చును. విద్యనయినా యిస్తే private గా ఏర్పాటు చేయడం జరుగుతుందని, అవి ప్రభుత్వ వైద్యశాలల తోటి పోటీ చేయగల్గిన దశల్లో ఉంటాయని మనుష్యుల వైద్యశాలలు ఋజువు చేస్తున్నాయి. అందువల్ల మీరు యీ వైద్యవిద్య నయినా కల్పిస్తారని నమ్ముతున్నాను. అంత అవసరం ఎందుకోనని ముఖ్యమంత్రిగారికి సంశయ మున్నా వ్యవసాయమంత్రిగారికి మట్టుకు ఆసంశయమేమీ ఉండదనుకొంటున్నాను. దేశంలో ఎన్ని పశువులు ఉన్నాయో పశుసంపదమీద మనం ఏవిధంగా పాడికి పంటకుకూడా ఆధారపడి ఉన్నామో దాని నెవరూ చెప్పనక్కరలేదు. అందువల్ల పశువులకు తగిన వైద్యంకోసం ఆఖరకు విద్యనైనా ఇచ్చే అవకాశంకొరకు వెంటనే పశువైద్యకళాశాలను శాశ్వతం చేయవలయునని కోరుతున్నాను. ఒంగోలు పశువులు ఎక్కువ ప్రసిద్ధి చెందినవి. డాలర్లుకూడా సంపాదిస్తున్నాయని ఎగుమతు లకు పూర్తిగా అవకాశం యిచ్చారు. కాని ఆ పశువులను అభివృద్ధి చేయడానికి యీ మధ్య ఫారాన్ని స్థాపించుకోవడానికి నిర్ణయించుకోబోతూ ఇంతవరకు తగిన orders ను pass చేసి ఆ ఫారాన్ని ఒంగోలు ప్రాంతంలోనే నెలకొల్పడానికి ప్రయత్నం చేయలేదు. ఎక్కడనో చింతలపూడి దీవిలోనొ Laum లోనో ఒక ఫారమును ఏర్పాటు చేసి స్వాభావిస్సిద్ధంగా పెంపొందే పశువుల Farm అవసరం లేదనే భావంలో ప్రభుత్వం ఉండడం చాలా విచారకరం. ఇప్పటికైనా పశు జాతిని పెంపొందించడానికి తగిన అవకాశాలను కల్పిస్తారని నమ్ముతున్నాను.

ఇక నీటివసతుల విషయమై కొంతమనవి చేద్దామనుకున్నాను. ఉపముఖ్య మంత్రిగారు ఏదో ప్రధానమైన ముఖ్యపనుల్లో ఉండి ఇక్కడ లేరు. అధ్యక్షుల వారుకూడా టైం యివ్వటంలేదు. ఇంతటితో విరమిస్తున్నాను.

SRI M. NAGI REDDI :— అధ్యక్షా, ముఖ్యముగా ఈ Administration కు సంబంధించినటువంటి అవకతవకలు ఎలాజరుగుతున్నాయో కొంతమంది సభ్యులు యిదివరకు సూచించారు. నేనుకూడా glaring గా కంటికికనబడే ఒక

Instance ను ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొని రాదలచినాను. దానిమీద యీ చర్చల సందర్భంగానైనా సరిఅయినటువంటి Action ను తీసుకొంటారేమోనని కూడా మనం చూడాల్సిఉంది. ఏమిటంటే మా తాలూకానుంచి ఒకతను Govt. Press లో Senior reader Post ఖాళీ ఉన్నదని 1954 లో ప్రకటనవస్తే దానికి Petition పెట్టారు. అతను B. A., B. Ed. పెడితే అతనికి ఆ Senior reader Post ఇచ్చినట్లు ఆ order ను Despatch చేసినట్లు, ఆ order Despatch చేసినా ఆయన రాకుంటే Reminder ఇచ్చినట్లు, ఆ Reminder కు కూడా ఆయన రానట్లు అన్నీ Despatch register లో వాళ్లే వ్రాసుకొని ఆ విధమైన ఆర్డర్సును పంపకుండా వారికి కావాల్సినటువంటి ఒక లోయర్ డివిషన్ clerk ని ఆ పదవిలో పెట్టగలందులకై, ప్రభుత్వఅధికారంలో ఉండేటటువంటి మంత్రులయొక్క గాని లేకపోతే Government Press యొక్క Superintendent గారివల్లగాని despatch చేయకుండానే నీవు join కాలేదు కాబట్టి ఆర్డరును cancel చేస్తూ ఫలానా ఆయనకు ఇచ్చారు అన్నట్టి order ను మాత్రం ఆయనకు పంపారు. Post office యొక్క తప్పుంటుందేమోనని ముఖ్యమంత్రిగారు అనుకొనేటట్లయితే పోనీ ఒకసారి order ఇచ్చి రానప్పుడు, ఈ Reminder ను ఇచ్చేటప్పుడు అయినా order ను Register Post లో పంపుతామనే దృష్టితోనైనా ఆ order ను Registered Post లో నైనా పంపిఉంటే ఆయన Acknowledgement Receipt అయినా వచ్చిఉంటే, నిజమే అయన రాలేదని అనుకోవచ్చు. అదేమీ చేయకుండా అవన్నీమాత్రం despatch register లో మాత్రం వ్రాసుకొని వాళ్ళకు కావలసినటువంటి వ్యక్తిని ఆ పద్ధతిలో ఈవిధంగా ఏర్పాటు చేశారు. అది అయిపోయిన తర్వాతకూడా ఆయనకు cancellation oders రాగానే వెంటనే వ్రాశాడు. ఇది 90 రూపాయల ఉద్యోగం. నేను బీదవాడిని. నేను రాకుండా ఉండటం అనే సమస్యేలేదు. నాకు ఆర్డరు అందలేదు. కాబట్టి ఇప్పటికయినా పరిశీలించమని, అప్పటినుంచి ఇప్పటివరకూ serious గా 20 ఉత్తరాలేమో Govt. Press Superintendent కు వ్రాశారు. వ్రాసినా ఇంతవరకూ సమాధానం అందలేదు. నీవు రాలేదు. కాబట్టి మేము ఇంకొకనికి ఇచ్చాం అని తప్పితే మరొకటేమీలేదు. నేను ఆ Correspondence ను గురించి ఒక petition ను ఇచ్చాను. సరే ఇన్నాళ్ళు 54 నుంచీ ఎందుకయ్యా ఊరికే ఉన్నావు, అంటే, మరి ప్రభుత్వంతో చేస్తున్నాం. మరి మీదగ్గరకు వస్తే Communist ముద్ర మరెక్కడ వేస్తారోనని వాళ్లకు అదోభయం అయిపోయింది. ఈ పరిస్థితిలో Administration నంతా ఇప్పటికి అయినా పరిశీలించి అసలు mistake ఎక్కడ ఉంది, అనేదయినా తెలుసుకొని ఈ post ను గనుక ఆయనకు ఇచ్చేటట్లుచేస్తే

Sri M. Nagi Reddi] [28th September 1956

నిజంగా Administration విషయంలో ప్రభుత్వం తగు జాగ్రత్త తీసుకొంటుందని ప్రజలుకానీ శాసనసభ్యులుకానీ నమ్మడానికి అవకాశం ఉంటుందని, అందుకని ఇప్పుడా petition న్ను ముఖ్యమంత్రిగారికి ఇవ్వడంకూడా జరిగింది.

ఇక గ్రామోద్యోగుల విషయంలో కొండయ్య చౌదరిగారు చెప్పారు. సరే జీతాలు పెంచాలని ఉన్నప్పటికీ ఇప్పుడు Immediate గా చేయాల్సింది ఒకటి ఉన్నది. వెట్టి మోతాదులు వారానికి రెండుసారులు సెంటరుకి వెళ్ళాలంటారు. ఈ సెంటరుకి వెళ్ళాలంటే, Head quarters కు వెళ్ళాలంటే 20 మైళ్ళు, పాతిక మైళ్ళు, 15 మైళ్ళు ఉన్నటువంటి గ్రామాదులున్నవి. రెండుసార్లు ఇరవై మైళ్ళు వెళ్ళాలంటే ఎంతకష్టం. కనీసం వాళ్ళకు Postal Stamps నైనా యివ్వాలి. Service Stamps ను అన్ని ఉద్యోగస్థులకున్ను అన్ని Offices కున్ను యిస్తున్నారు. వాళ్లకుకూడా యీవిధంగా service stamp లను ఇచ్చినట్లయితే వాళ్ళు post చేయడానికి సరిపోతుంది. ఏదైనా Epidamics వచ్చినట్లయితే వారు daily వెళ్ళాలి. ఈ కాగితాలన్నీ తీసుకొని గురుజాలకు, Health Inspector ఉన్నచోటికి వెళ్ళాలి. కాబట్టి కనీసం ఈ వెట్టి మోతాదులకుగానీ మునసబులు, కరణాలకుగానీ ఏదైనా correspondence ఉన్నట్లు అయితే post లో పంపడానికి ఏర్పాటు చేసే ట్లైతే బాగుంటుంది. కనీసం ఇది చేయటం కాకపోతే వాళ్లకు పోయినప్పుడల్లా, వెట్టి మోతాదులు, మునసబులు, కరణాలు ఏపనిమీద వెళ్ళినా, వాళ్ళకు T. A. యిచ్చినా సరిపోతుంది. దానినైనా ఆలోచించమని చెప్పుతున్నాను. తరువాత యింకొకటి చెప్పుతున్నాను. వాళ్ళDemands విషయంలో గ్రామోద్యోగస్థులు ప్రభుత్వానికి petition లను పెట్టుకొనడం దానిమీద ఎమిటి అంటే Sur - Charge లెక్కలను తయారు చేయకుండా కొన్నాళ్ళు లెక్కలు అపువలకానటం. వాళ్ల ఇబ్బందులు చెప్పుకోవటం జరిగింది. ప్రభుత్వంతో సంప్రదింపులు జరిగినవి. అయినతర్వాత రాజోలు తాలూకాలో, తెనాలి తాలూకాలో ఇంకా అనేక తాలూకాల్లో మీరు sur-charge లెక్కలను తయారు చేయలేదు అనే నెపంతోటి మళ్లీ వాళ్ళను suspension లో పెట్టడం, వారికి 10 రూపాయలు, 20 రూపాయలు జరిమానా వేయటంకూడా ఇప్పుడు జరుగుతోవుంది. ఒకవైపున ప్రభుత్వంతోటి సంప్రదింపుల జరిపి రాజీని కుదుర్చుకొని అంగీకారం కుదిరిన తరువాత యూనియన్‌లోని గ్రామోద్యోగులమీద ప్రభుత్వానికి మళ్ళీ చర్యలు తీసుకోవడం అన్నది సమంజసమైనటువంటిది కాదు. ఇప్పటికైనా ఆచర్యలను. రాజోలులో. తెనాలిలో, రేపల్లి మున్నగు అనేకచోట్లల్లో జరుగుతున్నటువంటి, ఈ R. D. O. లు, District Collector లు వేసేటటువంటి

Punishment లను అన్నిటినీ రద్దుచేసుకొనడానికి ప్రభుత్వం ఆర్డరులను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణందృష్ట్యా అనేక వేలమంది కూలీలుంటారు. మాచెర్ల దగ్గరగాని, నందికొండ దగ్గరగాని ఒక హాస్పిటల్ ఏర్పాటు చేయవలసిన అవసరం వున్నది. ఇప్పుడు మాచెర్లలోవున్న hospital కు compound wall లేదు. In patient wards లేవు. మందులులేవు. అందువల్ల ఆ hospital ను వెంటనే Provincialise చేసి తగిన సౌకర్యాలు కలుగచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పుడు నాగార్జునసాగర్ దగ్గరఉన్న పరిస్థితులూ చాలాఅధ్వాన్నంగా వున్నాయి. Contractors, Sub-contractors మొదలగు వారంతా వున్నారు. కాని ఒక్కొక్క కూలీకి 4 అణాలు మొదలు 8 అణాలు వరకు కూలీరేటు వుంటోంది. ఇంత తక్కువకూలి ఏప్రాజెక్టు పనిలోనూ లేదు. అక్కడ ఆహారధాన్యాల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. తుంగభద్ర ప్రాజెక్టు కట్టినప్పుడు అక్కడ కూలీలు గుడిశెలు వేసుకొని ఉండడానికి అవకాశం కల్గించడం సాధారణంగా జరిగింది. వారికి గుడిశెలు, పాకలువేసే విషయంలో ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని గోపాలరెడ్డిగారికి మనవి చేసినప్పుడు, huts కు provision యివ్వబోతున్నామని చెప్పారు. నేనువెళ్ళి Executive Engineer ను, వారి P. A ను కల్సుకున్నప్పుడు వారు huts కు ఏమీ provision లేదని చెప్పారు.

అక్కడ అనేక యింజనులున్నాయి. నీరుతోడే యింజనులు మాత్రం చాలా చెడిపోయినవి వున్నావి. నీరురాదు. Assistant Engineers కు వుండే పంపులుతప్ప workers colony లో అసలు పంపులేలేవు. కొండమీది రాళ్లగుట్లలో వారి నివాసము. Lighting arrangements అసలే లేవు. Workers యిటువంటి పరిస్థితులలో జీవిస్తుంటే మనం అనుకున్న time లో work పూర్తిచేయుటకు ఏవిధమైన అవకాశంకూడా లేదు.

Hospitals చాలా అధ్వాన్నంగా వున్నాయి. అక్కడ మొన్న ఒకమనిషి చనిపోయాడు. ఆ విషయం Engineering Departmentకు చెబితే Health Department కు చెప్పమన్నారు. వారిదగ్గరకుపోతే పోలీసుశాఖకు చెప్పమని వారన్నారు, "తాళ్ళపల్లిలో మునసబువుంటాడు. ఆయనకు చెప్పండి" అన్నారు ఆపోలీసువారు.

ఆ పీనుగు మూడు రోజుల పాటు అక్కడనే వుండి వాసనగొట్టి పోయింది. ఆ మధ్య యిద్దరికి కలరా వ్యాధి attack అయింది. ఆరోగ్య సౌకర్యాలు కల్గించాలని కోరుతున్నాను.

ఇప్పుడు వేసే electricity line కారంపూడి మీదుగా వేస్తున్నారు. అట్లా లేకుండా Head Quarters అయిన గురజాల, పారిశ్రామికమైన mines వున్న పడుగురాళ్ళ, దాచేపల్లి ప్రాంతాలవైపు ఒక లైను వేసి electricity మాచెర్లకు కూడా వచ్చేటట్లు చేసినట్లయితే చాల ఉపయోగ కరంగా వుంటుంది. అందుకని electricity విషయంలో ఆలోచించాలని కోరుతున్నాను.

ఈ ప్రాజెక్టులలో పని చేసే వారందరికీ కూడా work charged items క్రింద పెట్టి 3, 4 నెలల కొకసారి గాని జీతాలివ్వడం జరుగుట లేదు. అది. A. G. Office లో sanction కావాలంటారు. అది వచ్చేటప్పటికి 4, 5 నెలలు పడుతుంది. ఈ లోపున Fitters కు Drivers కు జీతాలివ్వరు. వారికి ప్రతీ నెలా జీతాలిచ్చే ఏర్పాటు చేయించాలని కోరుతున్నాను.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు దగ్గరకు ఒక bus route యిచ్చారు. అదివరకు 100 మైళ్ల సర్వీసున్న బస్సులకు ఇంకా 30, 40 మైళ్లవరకు extension యిచ్చి, ప్రతీ బస్సుకూడా అక్కడకువెళ్లే ఏర్పాటు చేశారు. నాగార్జున సాగర్‌కు నంది కొండకు extra buses వేయడానికి బదులు ఇప్పుడున్న బస్సులకే extension యిచ్చారు. దీనివల్ల Bus Owners కు ఉపయోగం కల్గుతోంది. ఇంత route ఉన్నప్పుడు drivers కు conductors కు substitute లను పెట్టకపోవడం, extra buses వేయకపోవడంవల్ల ప్రభుత్వానికి ఆదాయం తగ్గుతోంది.

ఇప్పుడున్న జిల్లాబోర్డు రోడ్లనుకూడా బాగుచేయలేదు. ఒక రోడ్డును రైతుల భూమిలోంచి వేశారు. వారికి ఇంతవరకు compensation ఇవ్వలేదు. ఇప్పటికి 5, 6 సం॥లు అయిపోయింది. కాబట్టి వారికి compensation యిచ్చే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. నాగార్జున సాగర్ కొండదగ్గర రైతులు సజ్జ, జొన్న వేసుకొనే భూములను త్రవ్వుతున్నారు. ఆ రైతుల పంట పోయింది. భూమి పోయింది. ఆ భూమికి కమ్మతు ఇవ్వరు. అక్కడివారంతా లంబాడీలూ మున్నగు వెనుకబడ్డ జాతులవారు. కాబట్టి వారందరికీ వెంటనే compensation యివ్వాలని కోరుతూ విరమిస్తున్నారు.

SRI P. BAPAYYA :—అధ్యక్ష మహాశయా! ప్రభుత్వంవారు ప్రవేశ పెట్టిన Supplementary Demand Bill ను నేను బలపరస్తూ ఈ సందర్భంలోనే మా నియోజకవర్గానికి సంబంధించిన ఒకటి, రెండు విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ విషయాలను ఇదివరకు 2, 3 సార్లు చెప్పినాను. ఆలోచిస్తున్నామని ప్రభుత్వమువారు అంటున్నారు. అప్పటినుంచీ ఆలోచించడమే

జరుగుతోంది కాని శ్రద్ధవహించి పనిచేస్తున్నట్లు లేదు. పనులు జరుగకపోవుటవలన మేము మా నియోజకవర్గాలకు పోయినప్పుడు ప్రజల ముందు హాస్యాస్పదుల మవ్వవలసివస్తున్నది. అటువంటి పరిస్థితులు కలుగజేయకుండా సభ్యులు చెప్పిన విషయాలలో నూటికి 20, 30 పనులైనా దృష్టికి తీసుకొని శ్రద్ధగా ఆలోచించి పనిచేసినట్లయితే మేము గ్రామాలకు పోవడానికి అవకాశముంటుంది. అట్లాకాక పోతే మంత్రులే గ్రామాలకువచ్చి "ఫలానా కారణంవల్ల ఫలానా పని చేయుటకు అవకాశం లేకపోయింది" అని ప్రజలకు నచ్చచెప్పే బాధ్యత ప్రభుత్వమే తీసుకొంటే సభ్యుల బాధ్యత కొంతవరకు తగ్గుతుందని అధ్యక్షులవారిద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. మనకు స్వతంత్రం వచ్చినప్పటినుంచీ కూడా మా నియోజకవర్గంలోని ప్రజలు ఆశిస్తున్న 3, 4 irrigation schemes వున్నాయి. ఆ స్కీములకు investigation జరిగింది. Estimation కూడా జరిగింది. Technical estimations కూడా జరిగాయి. పని మాత్రం జరుగుటలేదు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం దృష్ట్యా చిన్నచిన్న irrigation schemes ను ఆపుచేశారని మంత్రిగారు చెప్పారు. ఆ ప్రాజెక్టును చేస్తున్నప్పటికీ కూడా చిన్నప్రాజెక్టుల నన్నింటినీ అమలుజరుపుతామని ప్రభుత్వం వారంటున్నారు. P. W. D. మంత్రిగారు వారి ప్రసంగంలో "ప్రజల కుపయోగకరమైన చిన్న స్కీముల నన్నింటినీ అమలుజరుపుతా"మని చెప్పారు. ఇట్టి స్థితిలో తిరువూరు తాలూకాలోని రాకట్ట, కట్టెలేరు, వెదుళ్ళవాగు మున్నగు చోట్ల ఉన్న కాలవలన్నీ technical గా అభ్యంతరం లేకుండావుండి, estimates జరిగి ప్రభుత్వం దగ్గర వుండిపోయాయి. ఆ files అన్నీ ఇప్పుడు యెక్కడవున్నాయో తెలియదు. వాటికి supplementary demand లో 480 వేల రూపాయల చిల్లర provision వుంది. ఇది చాలకపోతే ఇంకా 2 లక్షలు add చేసి అయినా సరే చిన్నచిన్న ప్రాజెక్టుల నన్నింటినీ తీసుకొని ప్రజావసరాలను తీర్చగలరని ఆశిస్తున్నాను. ఇట్టి స్కీములన్నీ తీసుకుంటే రైతాంగం అభివృద్ధిలోకివచ్చి సంతోషించడానికవకాశం వుంది. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు సభలోవున్నారు కాబట్టి ఈ విషయాలన్నింటినీ శ్రద్ధతో ఆలోచిస్తారని ఆశిస్తున్నాను. మా నియోజకవర్గంలో ఈ సంవత్సరం పంటలు చెడిపోయాయి. రెండవపంట లేదు. వరదలవల్ల యేర్పాటు లేకపోవుట వలన పంటలన్నీ పాడైపోయాయి. ఆహారధాన్యాల ధరలు అధికంగా పెరిగిపోతున్నాయి. చౌక డిపోలు ఏర్పాటుచేయాలని కోరారు. ప్రభుత్వం అంగీకరించింది. ఇంతవరకు చౌకడిపోల కార్యక్రమమేమీ జరుగుటలేదు. "కలిగినవాడు గాది తీసేటప్పటికి లేనివాడి ప్రాణాలు పోయా" యన్నట్లుగా ప్రభుత్వంవారి చౌకడిపోల వ్యవహారం వుంది. మేము మా గ్రామాలకు పోయినప్పుడు "చౌకడిపోల విషయం

Sri P. Bapayya] [28th September 1956

ఏమైంది ? మీరు మంత్రులతో ఈ విషయం ప్రసంగించారా ? ఏమన్నారు ? అని అక్కడి ప్రజలు ఎంతో ఆతృతతో బాధపడుతూ అడుగుతున్నారు. ప్రజల దగ్గర నుంచి ఈ విషయంపై ఉత్తరాలు వస్తున్నాయి. ఈ విషయంలో మన ప్రభుత్వం వారు శ్రద్ధవహించాలని కోరుతూ విరమిస్తున్నాను.

SRI P. GUNNAYYA :—అధ్యక్షా, Supplementary demand ను నేను బలపరుస్తూ కొన్ని విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తున్నాను. మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి మన దేశంలోని పశు సంపద గురించి అనేకసార్లు మంత్రి వర్గ దృష్టికి తీసుకు వచ్చారు. మన దేశంలో అన్ని వర్గాలకు చెందినప్రజలకు భూమి దున్నడానికి, పాలకు అవసరమైన కామధేనువులను గురించి నేను అనేక సార్లు చెపుతున్నాను. ఉదాహరణకు ఒక ఆవును కొనాలంటే 100 రూ॥ ల నుంచి 500 రూ॥ ల వరకు ఖరీదు అవుతుంది. అట్లాంటప్పుడు ఒక ఆవు చనిపోతే ఆవు కలవానికి చాలా నష్టంకల్గుతుంది. అట్లాంటప్పుడు మన దేశంలో 10 పశు వైద్య శాలాశాలలను పెట్టినప్పటికిన్నీ వాటి ఋణము తీర్చుకో లేమనుకొంటున్నాను. పూజ్యులు గోపాల రెడ్డి గారు ముఖ్య మంత్రిగా 9 మాసాల నుంచి పరిపాలిస్తు న్నారు. ఆంధ్ర దేశంలో 16 వేల గ్రామాలున్నాయి. ఈ 16 వేల గ్రామాలను పక్షపాతం లేకుండా శ్రద్ధ వహించి సక్రమంగా పరిపాలన సాగిస్తున్నారు. ఇలాంటప్పుడు ఒకరిద్దను సభ్యులు ధృతరాష్ట్రుని పరిపాలన వలె ఉన్నదని వారి మీద నింద వేశారు. అది నాకు చాల విచారకరంగా ఉన్నది, గోపాల రెడ్డి గారు, అన్నివిధాల ప్రజలకు సంబంధించి నటువంటి విషయాలలో శ్రద్ధగా పని చేస్తున్నా రని నేను మనవి చేస్తున్నాను. ప్రస్తుత పరిపాలనా విధానంలో కొంత మంది మంత్రులు వారి నియోజక వర్గానికి, వారి జిల్లాకు సంబంధించి నటువంటి పనులనే చేస్తున్నారు. మా జిల్లాకు సంబంధించినంత వరకు లచ్చన్నగారు మంత్రి అయ్యారు. శ్రీకాకుళం నుంచి ఇచ్ఛాపురం వరకు కావలసినటువంటి పని అంతా అవుతున్నదని నేను మనవి చేస్తున్నాను. అట్లాగే సంజీవ రెడ్డిగారు కొండ ఎక్కడానికి 30 మైళ్ళ దూరంలో ఒక రోడ్డు వేయించారు. ఆ ఒక్క రోడ్డు వేయడానికి ఖర్చు పెట్టినటువంటి 26 లక్షల రూపాయిలతో శ్రీకాకుళం జిల్లాలో ఉన్నటువంటి రోడ్లన్నిటిని సిమెంటు రోడ్లుగా కూడా వేసుకో వచ్చునని నేను మనవిచేస్తున్నాను. బస్సు రూట్ల సంగతి అనేక మంది సభ్యులు చెప్పారు. నేను **M. L. A.** అయి నాలుగు సంవత్సరాలు అయింది. మా జిల్లాలో రెండు మైళ్ళ బస్సు రూటు వేయించుకో లేక పోయాను ఇదెంత విచిత్రమైన సంగతో మీరే ఆలోచించండి. ఇక స్థానిక స్వపరిపాలనా మంత్రిగారు ఉన్నారు. 5 మాసాలనుంచి ఆందోళన చేస్తున్నా అక్కడి **P. A.** ను బదిలీ చేయలేదు.

28th September 1956]

Mr. SPEAKER :— వారిని ఐదిలీ చేసినట్లు చెప్పారండి.

SRI P. GUNNAYYA :— ఇంత విశాలమైనటువంటి దృష్టితో పరిపాలన చేస్తున్నటువంటి ముఖ్యమంత్రిగారిని ఇలాటి నిందలపాలు చేయడానికి శాసన సభ ఆమోదించదని నేను మనవి చేస్తున్నాను. ప్రభుత్వం అనేక రకాలైనటువంటి పన్నులు వేస్తున్నారు. మేమవన్నీ ఇస్తున్నాము. ప్రస్తుతం మనకు 26 కోట్ల రూపాయలు కావాలి. 22 కోట్లు ఉన్నది. ఇంక 4 కోట్లు రూపాయలు కావలసి ఉన్నది. Land cess అని ఒకమాటు, ఇంకేదో పన్ను అని ఒకమాటు కాకుండా రూపాయికి రూపాయి పన్నుఅని ఒక్కమాటే వేయండి చెల్లిస్తాము. అట్లాకాకుండా land cess అని, అవనీ, ఇవనీ పెడితే ఇందులో సగము లంచాలకే పోతుంది. తమ స్వంత ఇంటిలాగ ఆంధ్రదేశాన్ని పరిపాలిస్తున్నటువంటి గోపాలరెడ్డిగారి నాయకత్వాన్ని బలపరచాలని చాలమంది ప్రజలు అనుకొంటున్నారు.

జిల్లాబోర్డులో P. A., లు ఉన్నారు. Superintendent గారు ఉన్నారు. అట్లాగే జిల్లా కలెక్టరు ఉన్నారు, Advisory Committee ఉన్నది. అవన్నీ తీసెసి జిల్లాబోర్డుకు మరి నాలుగు ఉద్యోగాలను సృష్టించుకొన్నట్లయితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. బస్సురూట్ల విషయంలో R. T. O. గారు ఉన్నారు. జిల్లా కలెక్టరుకంటె ఆయన అధికారం ఎక్కువ. 6 నెలలు ఉద్యోగం చేశాడో లేదో ఎంత అధికారి అయ్యాడో, ఎన్ని మేడలు కట్టుతున్నాడో వేరే నేనేమి చెప్పనక్కర లేదు. అలాంటి ఉద్యోగస్తులను తీసేస్తే బాగుంటుంది. Advisory Committee అని ఒకటి పెట్టారు. ఇదివరకు గోపాలరెడ్డిగారు Finance Minister గా ఉండేటప్పుడు M. L. A. నో లేక ఆ జిల్లాకు సంబంధించిన మనిషి నెవరినో వేసేవారు. ఇప్పుడు ఆ మనుష్యులు లేరు. Police Superintendent, జిల్లా కలెక్టరు, Highways Engineer అని ఉన్నారు. వీళ్ళకు సంబంధించినటువంటి Propritor లకు తప్ప ఆ routes ఇవ్వడం లేదు. జిల్లాకు సంబంధించిన విషయాలు M. L. A లు చూడ బోతారా అనికూడా అనుకుంటున్నారని మనవి చేస్తున్నాను.

SRI PILLALAMARRI VENKATESWARLU :—అధ్యక్షా, మన ఆంధ్రప్రభుత్వం ప్రవేశ పెట్టినటువంటి supplementary demands లో ఇదే చివరది అనుకొంటాను.. ఇంకా తీసుకువచ్చేందుకు time కూడా లేదనుకుంటాను. ఈ సందర్భంలో అతి ముఖ్యమైన విషయాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురావా లనుకొంటున్నాను. రాజకీయ ఖైదీలంటూ కొంతమంది ఉన్నారు, 1948 మొదలు కొని, 1952 వరకు ఆనాటి పరిస్థితులలో అనేక కారణాలవల్ల జరిగినటువంటి

Sri Pillalamarri Venkateswarlu] [28th September 1956

ఘటనలకు సంబంధించినటువంటివాళ్లు, ఇటీవల గుంటూరు జిల్లాలోని బంజరు భూముల కొరకు సత్యాగ్రహంచేసి జైలుకుపోయి కేసులు నడుస్తున్నటువంటి కొంతమంది, రాజకీయ బాధితులుగా ఉన్నారు. వారి సంఖ్యకూడా ఎక్కువే. హైదరాబాద్ ప్రభుత్వం ఈ రాజకీయ ఖైదీల నందరిని విడుదల చేయుటకు గాను ఉత్తరువులు ఇవ్వటానికి సిద్ధంగాఉన్నది. అదేవిధంగా మన ప్రభుత్వంకూడారాజకీయ ఖైదీల నందరిని విడుదల చేయటానికి పూనుకోవాలని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఇదివరలో ఆంధ్రరాష్ట్రము ఏర్పడినపుడు ఖైదీల నందరిని విడుదలచేశారు. అదే ఈనాడు మేముకూడా సూచిస్తున్నాము. ఆనాడు అతిధైర్యంగా సాహసంగా ప్రభుత్వం ఖైదీలందరిని విడుదల చేసినది. ఈనాడు కనీసం రాజకీయ ఖైదీలనైనా విడుదల చేయండి. గుంటూరు జిల్లాలోని బంజరు భూములలో న్యాయంగా వాళ్ళకున్నటువంటి హక్కులను కాపాడుకునేందుకు గాను జైలుకు పోయినారు. వారిమీద నడుస్తున్నటువంటి కేసులను withdraw చేసి జైలులో ఉన్నటువంటి వాళ్లను విడుదల చేయాలని ముఖ్యమంత్రిగారికి సూచిస్తున్నాను. ఎంత తీరుబడి లేకపోయినా ఈ విషయాన్నికూడా ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

జిల్లాబోర్డులకు Advisory Committee ని వేశారు, అవివద్దు రద్దుచేయండి అని చెబుతున్నాము. ఇప్పటికైనా సరే వారి T. A. లు అవి దండుగ పెట్టకుండా అధికారాలను నిరుపయోగంచేసి, పని ఏమీ జరగనటువంటి కమిటీలను రద్దుచేయాలని మేము సూచిస్తున్నాము. జిల్లా పరిపాలనా వ్యవస్థలో Advisory Board సభ్యులకు ఏవిధమైనటువంటి భాగములేదు. వారు ఊరికే వెళ్ళడం రావడం కాళ్ళత్రిప్పటతప్ప వాళ్ళవల్ల జరిగేటటువంటి పనేమీలేదు. కాబట్టి ఆ కమిటీలను ఉంచడంకంటె రద్దుచేయండి అని మనవి చేస్తున్నాను. Elections పెట్టేవిషయంలో మనం ఒక నిర్ణయానికి వచ్చాము. దానిని మళ్లీ త్రవ్వి ఏమీ లాభంలేదు. ఏదిఏమైనప్పటికి త్వరలో Elections పెట్టి జిల్లాబోర్డులను పునర్నిర్మింప జేయడం చాల అవసరం. రాష్ట్రప్రభుత్వం ఒక్కటే పరిపాలన అంతా సాగించడం దుర్లభం. ప్రజాభిప్రాయాన్ని సమీకరించుకోవడానికి జిల్లాబోర్డులు తప్పకుండా ఉండాల్సిన అవసరం ఉన్నది. అదేవిధంగా గ్రామగ్రామానికి పంచాయతీలను ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నాను. Elections కు సంబంధించిన rules చాల అవకతవకగా ఉన్నాయి. ఆలోచించి ఈ rules తయారుచేసినట్లు కనబడడంలేదు. Executive officer గాని, Presiding officer గాని తమ ఇష్టంవచ్చిన వ్యక్తిని President చేయడానికి అవకాశంఉన్నది. మనకు అనుభవం లేకపోతేనేమి, తీవ్రంగా ఆలోచించకపోవడంవల్లనేమి, మరేకారణాలవల్లనైతేనేమి rules తయారు చేసే

28th September 1956] [Sri Pillalamarri Venkateswarlu

టప్పుకు ఆ విధంగా చేయడం జరిగింది. వాటిని త్వరలో మార్చాల్సిన అవసరం ఉన్నది. ఆ విధమైన తప్పుడు పద్ధతులలో పంచాయితీ బోర్డు ప్రెసిడెంట్ Election జరిగినట్లయితే వానిని దింపడానికి ఎవరికి...............

THE HON. SRI A. B. NAGESWARA RAO :— అనధికారులు Presidents గా ఉండి వాళ్లే Elections conduct చేసే విషయంలో చాల అన్యాయాలు జరుగుతున్నా యని ముఖ్యమంత్రిగారికి అర్జీలురావడంవలన ఆ rules మార్చబడ్డాయి.

SRI PILLALAMARRI VENKATESWARLU :— Officers ను వేసి Elections జరుపుకున్నటువంటి చోటకూడా అన్యాయాలు జరుగుతున్నాయి. Rules పక్కాగాలేవు. Ballot box దగ్గర ఉండి candidate seal వేసుకొంటూ ఉంటే నువ్వు వేసుకోడానికి వీలు లేదంటాడు ఆఫీసరు. Ballot అయిపోయిన తరువాత అతడు ఆ గదిలో కూర్చుంటానంటే అక్కడ కూర్చోటానికి వీలులేదని వెళ్లగొడతాడు; అవతల candidate తో లాలోచిపడి 15 ఓట్లు ఉన్నా అతనిని ఓడించి, 10 ఓట్లు ఉన్న అభ్యర్థిని అతి సాహసంగా గెలిపిస్తాడు. పూర్వం తాలూకాబోర్డు ఎన్నికలగురించి చెప్పుకొంటూఉంటే వినేవాడిని. "30ఓట్లు ఉన్న వాడు ఓడి ఉండేవాడని, 3 ఓట్లు ఉన్నవాడు ఎప్పుడూ గెలుస్తూ ఉండేవాడని." ఇప్పటిపరిస్థితులు కూడా ఆ రకంగానే తయారయ్యాయి. కనుక ఇవన్నీ సమగ్రంగా ఆలోచించి మార్చాలి. మళ్లీ మంత్రివర్గం ఎట్లా ఏర్పడినప్పటికీ చాల హడావిడిలో ఉంటారు. కాబట్టి ఈ విషయాలన్నింటిని దృష్టిలో పెట్టుకొని ఇప్పుడే త్వరలో మార్పులు చేయాలని నేను సూచిస్తున్నాను. (Interruption) పంచాయితీ బోర్డు ప్రెసిడెంటు ఆరకంగానే ఎన్నుకోబడ్డాడు. Election Petition పోతే తీర్పురావడానికి 3 ఏండ్లు పడుతుందని అందరికీ తెలుసు. పంచాయితీబోర్డు ప్రెసిడెంట్ తనమీద confidence ఉన్నది, లేనిది తెల్చుకోమని చెప్పడానికి Government కు హక్కులేదు. ఆ President ను తీసి వేయడానికి అంతకంటె హక్కులేదు. ఆ బోర్డు రద్దు చేయాల్సినదే. President ఏ పని చేసినాసరే అతనిని ఏమీ చేయలేరు.

THE HON. SRI A. B. NAGESWARA RAO :— ప్రెసిడెంటు ఏపని చేసినా ఊరుకోరు. చట్టానికి వ్యతిరేకంగా ఏపనిచేసినా తీసి వేయడానికి హక్కు ఉన్నది.

SRI PILLALAMARRI VENKTESWARLU:—సాధారణముగా majority లేకపోయినప్పటికి కూడా అనేక రకాలుగా malpractices ద్వారా

Sri Pillalamarri Venkateswarlu] [28th September 1956

ఎన్నుకోబడినటువంటి ప్రెసిడెంట్లు శాశ్వతముగా continue కావడానికి అవకాశ మున్నది. అటువంటివాటిని తొలగించేందుకు చట్టము తీసుకురావాలి. అటువంటి చట్టము తేలికగా తీసుకురావచ్చును. తీసుకురావాలని నేను సూచిస్తున్నాను. తరువాత ప్రభుత్వము అనేక కమిటీలు వేస్తున్నది. Backward Classses Committee అనేది వేశారు. అది చాలా చిన్న committee అయినప్పటికి దాంట్లో 58 మంది representatives ను వేసినారు. అంతమంది ఎందుకు ఉన్నారో తెలియదు. పోనీ అంతమందిని వేసుకొన్నప్పటికినీ, అందులో కమ్యూనిస్టుపార్టీకి ఏమైన representation ఉన్నదా అంటే లేదు. కమ్యూనిస్టు పార్టీవారిని ఎవరిని వేసుకోలేదు. పోనీ సోషలిస్టు పార్టీవారిని ఎవరినైన వేసుకొన్నారా అంటే, వారినీ వేసుకోలేదు. ఎవరినో కొంతమందిని వేసుకోవడం జరిగింది, గాని దానిలో సరియైన ప్రాతినిధ్యం లేదు. వారంతా అక్కడ కూర్చొని ఎందుకు meet అవుతున్నారో తెలియడంలేదు. అందువల్ల committees వేసేటప్పుడు మాత్రము ముఖ్యమంత్రిగారు ఎక్కువశ్రద్ధ వహించి సరియైన ప్రాతిధ్య ముండేటట్లునూ, సరియైన వారిని వేసేటట్లునూ చూడ వలసినటువంటి అవసరమున్నదని వారి దృష్టికి తీసుకవస్తున్నాను. అదేవిధముగా ఈనాడు Forest Advisory Committee ని వేయబోతున్నాము అన్నారు. ఆ committee విషయంలో ఒక నిర్ణయానికి వచ్చారుకదా. ఆ committee లో ఎవరెవరున్నారో ఆ పేర్లు బయటపెట్టండి అని మేము అప్పుడు మంత్రిగారిని అడిగాము. అదివారు చెప్పలేదు. కాని అపుడు అసెంబ్లీ adjourn చేసిన మరునాడే, మేము పత్రికలలో ఆ పేర్లను చూశాము. ఆపేర్లు చూచుకొని అందులో కమ్యూనిస్టు పార్టీవారిని ఎవరిని వేయలేదు. ఎందుకు వేయలేదని ముఖ్యమంత్రిగారికి మళ్ళీ ఉత్తరాలు వ్రాసేపరిస్థితి వచ్చింది. అదేవిధంగా ఇప్పుడు అనేక కమిటీలు వేస్తున్నారు. ఈ కమిటీలు వేయడంలో ఉద్దేశము ప్రజాభిప్రా యాన్ని సేకరించేందుకుగాని, ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించేందుకుగాని అయినట్లయితే అన్ని పార్టీలనుంచికూడ వేయవలసిన అవసరమున్నది. అట్లుగాక, ఏదో కొంతమందికి సంబంధించిన వారితో కమిటీలను వేసినట్లయితే, అవి ఉపకరించడంకంటె, అపకారం చేస్తాయని మాత్రం నేను మంత్రివర్గం దృష్టికి తీసుకు వస్తున్నాను. తరువాత Tobacco Marketting Committee Elections గురించి చెప్పారు. ఆరోజు మంత్రిగారు ఇచ్చిన సమాధానం ఎవరిని సంతృప్తి పరచలేదని నేను ఖచ్చితముగా చెప్పగలను. Marketting Committee Elections కు, Parliament Elections కు ఏమి సంబంధమో ఇంతవరకు బోధ పడడంలేదు. Elections పెట్టినట్లయితే ప్రమాదం వస్తుందన్నారు. ఏమి ప్రమాదం వస్తుందో అది అసలు బోధపడడం లేదు. Elections పెట్టినట్లయితే, ఎవరో ఎన్ని

కౌతారు. వారు ఎవరైనా, ఏ పార్టీకి చెందినవారైనా, వాళ్ళనుగురించి మంత్రిగారు బాధపడవలసిన అవసరంలేదు. Elections పెట్టడం తనయొక్క కర్తవ్యమని భావించి వెంటనే Elections పెట్టాలిగాని చిన్నచిన్న వాటికికూడా ఈవిధముగా తమ ఉత్తరువులద్వారా జరుగవలసిన కార్యాలుకూడ జరుగకుండా ఆపడం ఏ మాత్రము మంచిదికాదని వారి దృష్టికి తెస్తున్నాను.

తరువాత Power looms గురించి ప్రగడ కోటయ్యగారు చెప్పారు. వారు చెప్పినదానితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ఈ విషయంగురించి, ప్రొద్దున్న శ్రీ కళా వెంకట్రావు దగ్గరకు ప్రగడ కోటయ్యగారు ఇంకా కొంతమంది deputation వెళ్లారు, నేనుకూడ అక్కడ ఉన్నాను. అప్పుడు వారంతా ఈ power looms వల్ల సామాన్య ప్రజానీకానికి చేనేత పారిశ్రామికులకు కలిగే కష్టనష్టాలగురించి చెప్పుకొన్నారు. మీరు కావ సిఉంటే ఈ Power Looms అన్నీ ఎక్కడో ఒకచోట పెట్టుకొని develop చేయండి. మాకేమి అభ్యంతరం లేదు. కాని గ్రామగ్రామానికి, ఇంటింటికి పంపించి మాకు తిండిలేకుండా చేయబోకండి, మాకు ఉద్యోగము లేకుండా చేయబోకండి అని-ప్రజానీకం గోలపెడుతున్నారని, ఈ విషయంలో మంత్రివర్గం ఖచ్చితమైన attitude తీసుకోవలెనని చెప్పారు. ఈ Power Looms ఏవిధంగా ఉపయోగించాలి ఏమిచేయాలిఅనే విషయం గురించి, అక్కడఢిల్లీలో కూర్చొన్నటువంటి నవాబులు, పాదుషాలు నిర్ణయించడం కాకుండా ఇక్కడ కూర్చొన్నటువంటి మంత్రివర్గం నిర్ణయించడానికి అవకాశం ఇవ్వవలసిన అవసరం ఉన్నది. అప్పుడే, మన ప్రజలయొక్క అభిప్రాయాలను తెలుసుకోవడానికినీ, వాటిని మన్నించడానికినీ ఎక్కువ అవకాశముంటుంది అక్కడ కూర్చొన్నటువంటి శ్రీ T. T. కృష్ణమాచారిగారి దగ్గరకంటె, ఇక్కడ కూర్చొన్నటువంటి గోపాలరెడ్డిగారి దగ్గర ప్రగడ కోటయ్యగారు గాని, నేనుగాని, మరెవరుగాని చెప్పుకోవడం చాలా తేలికగా ఉంటుంది. ఎవరికి గాని ఢిల్లీకి పోయి చెప్పుకోవాలంటే సాధ్యం కాదు. అందువల్ల ఈ power looms విషయంలో మనం ఒక ఖచ్చితమైన నిర్ణయానికి రావలసిన అవసరమున్నది.

ఇక Government Press, విషయంలో చాలా చెప్పవలసినది వున్నది. ఈ విషయం గురించి మంత్రి గారి దగ్గరకు అనేక తడవలు representations వెళ్ళాయి కాని ఏమి చర్య తీసుకోవడం జరుగ లేదు. ఇతర ఏ ఉద్యోగస్థునిపైన గాని కొంచెమైనా చర్య తీసుకోడానికి వీలుంటుందేమో గాని, ఈ Superintendent of Government Prees ఇతని మీద ఏమి చర్య తీసుకోవడానికి వీలు లేనట్లుగా అగుపిస్తున్నది. ఇతడు అన్నింటికి అతీతుడుగా కనుపిస్తున్నాడు. అయనకు

Sri Pillalamarri Venkateswarlu] [28th September 1956

Travancore, Cochin లో ఉండేటటువంటి record చూచినట్లయితే, ఆయన ఉద్యోగములో ఉండవలసిన వాడు కాడు. అటువంటి వాడు ఇక్కడ ఏ విధంగా ఉద్యోగములో ఉంటున్నాడో తెలియదు. ఆయనను గురించి బజార్లలో కూడ scandels వింటున్నాము. ఇంతకు ముందే నాగిరెడ్డి గారు ఒక petition చూపించారు. Service Commission papers మొదలుకొని అన్ని పేపర్లు కూడ తాలూకాలలో తెలిసి పోతున్నవి. ఈ విధంగా జరుగుతున్నప్పటికి కూడ ఎందుకు మెదలకుండా ఊరుకుంటున్నారో తెలియకుండా ఉన్నది. మంత్రిగారికి, గవర్నరుకు కూడ లేనటువంటి అధికారము ఈ రోజున Government Press Superintendent చేతిలో ఉన్నది. అందుకు కూడ condemn చేసినటువంటి ఆయనను కూడ మన నెత్తిమీద ఎందుకు పెట్టుకొన్నారో తెలియదు. తీసివేయండయ్యా అంటే తీసి వేయకుండా ఉంటున్నారు. అసలు Government Press కు manage చేయగల వాళ్లు ఇతరులు ఎవ్వరు ప్రభుత్వానికి దొరక లేదా అని అడుగుతున్నాను. ఇక్కడ ఉండే సెక్రెటేరియట్‌లో ఎవరైనా లేకపోతే బయటనుంచి ఎవరినైనా తీసుకో వచ్చు. ఇప్పుడు వెంకటరామా ప్రెస్ మొదలైన అనేక పెద్ద పెద్ద Presses ఉన్నాయి. వాళ్ళను ఎవరినైనా తెచ్చుకొన్నట్లయితే, వాళ్ళు ఇంకా ఎక్కువ profits వచ్చేటట్లు చేస్తారు. ఇప్పుడు లక్షల కొలది Government డబ్బును book చేసేటటువంటి reports వింటున్నాము.

THE HON. Dr. B. GOPALA REDDI :— It is not fair to say so many things against an officer who is not present here. After all there are complaints and we are enquiring into the matter.

SRI PILLALAMARRI VENKATESWARLU :—సంవత్సరంనుంచి complaints వస్తున్నా, ఏమిచర్య తీసుకోనందువల్ల మేము ఇప్పుడు ఆ విషయము చెప్పవలసివచ్చింది. ఒకప్పుడుగాకపోయినా ఒకప్పుడైనాసరే ఆతనిపై ఏమైన చర్య తీసుకొంటారా అని చూస్తే, ఇంతవరకు ఏమి తీసుకోవడం జరగలేదు. మనము త్వరలో ఆంధ్రప్రదేశ్‌లో చేరబోతున్నాము. మళ్లీ మాకు చెప్పేందుకు కూడ అవకాశములేదనే ఉద్దేశముతో ఇప్పుడు చెప్పుతున్నామే గాని, ఆ ఆఫీసరు మీద చెప్పడానికి మాకు ఇతర కారణాలు ఏమిలేవు. అసలు ఆ ఆఫీసరు ఎవరోకూడ నాకు తెలియదు. నాకు ఆయనమీద grudge ఏమిలేదని చెప్పుతున్నాను. ఒకవేళ ఈ complaints అన్నీ నిజంకాకుండా ఉంటే సంతోషించేవారిలో నేను మొదటి వాడినని కూడ చెప్పుతున్నాను. కనుక వెంటనే విచారణ చేయమని మాత్రం కోరుతున్నాను.

తరువాత well subsidy schemes గురించి అనేకసార్లు మంత్రిగారికి representation ఇచ్చాము. బావులు లేకపోయినప్పటికి, ఉన్నాయని వ్రాసి డబ్బు ఇవ్వకుండాపోయినటువంటివాళ్లు చాలామంది ఉన్నారు. మేము పంటలు పండిస్తున్నాము, బావి ఉన్నది అని చూపించినటువంటివాళ్లకు 750 రూపాయలు ఖచ్చితముగా కట్టి లేదని చెప్పుతున్నాము. ఒక కేసులో నేను represent చేశాను. అక్కడ బావిని కట్టాము, వానలువచ్చి పడిపోయిందంటె, దానిమీద వసూలు చేయాలని ఈ రోజు నిర్ణయం ఇచ్చారు. అదేవిధంగా ఈ రోజు అనేక schemes ఉన్నాయి. అందువల్ల వీటన్నింటిని జాగ్రత్తగా పునరాలోచించవలసిన అవసరమున్నదని మాత్రము నేను ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

తరువాత, రోడ్లయొక్క maintenance and repairs క్రింద కేటాయించవలసిన డబ్బును చాలా తగ్గించారు. Second Five Year Plan లో చూచినట్లయితే ఏ ఇతర రాష్ట్రాలలో కూడ maintenance and repairs క్రింద తగ్గించడం జరగలేదు. కాని మనరాష్ట్రంలో మాత్రమే తగ్గించారు. అసలు రోడ్లకు maintenance and repairs లేకపోతే రోడ్లు ఏమి అయిపోతాయో ఆలోచించండి. ప్రతిరోడ్డు కూడ జగ్గయ్యపేటరోడ్డులాగా తయారై పోతుంది. బెజవాడనుంచి జగ్గయ్యపేటకు గల రోడ్డు విషయము ఇప్పటికీ పరిష్కారం కాలేదు. ఈ రోడ్డును చూసేందుకు, ప్రతిమంత్రిని, ముఖ్యంగా గవర్నరుగారిని ఎన్నో తడవలు ఆహ్వానిద్దామని అనుకొన్నాము, ఆ రోడ్డుమీద ప్రయాణం చేయండని. కాని మాకు ఆ అవకాశం కలిగించడంలేదు ముఖ్యమంత్రిగారు.

THE HON. Dr. B. GOPALA REDDI:—వారే నేరుగా గవర్నరుగారిని interview అడిగి ఏర్పాటు చేసుకోవచ్చు.

SRI PILLALAMARRI VENKATESWARLU:— Permission లేనిదే మేము పని చేయడానికి వీలులేదు.

Mr. SPEAKER:— Yes, That is exactly the position.

SRI PILLALAMARRI VENKTESWARLU:—అందువల్ల గవర్నరుగారు ఆ రోడ్డుమీద ప్రయాణం చేసిఉంటే చాలా బాగుండేది. ఈ రోడ్ల పరిస్థితి చూచినట్లయితే, వీటి maintenance and repairs తగ్గించడానికి మంత్రివర్గం అనుసరిస్తున్న విధానం ఎంత లోపభూయిష్టంగా ఉన్నదో బోధపడుతుంది. బహుశా దీనివల్ల మీకు వచ్చేది 5 లక్షలు కావచ్చు. కాని ఈ 5 లక్షలకోసం మీరు ఈ maintenance and repairs క్రింద తగ్గించినట్లయితే, తరువాత కొన్ని కోట్ల రూపా

Sri Pillalamarri Venkateswarlu] [28th September 1956

యలు ఈ రోడ్ల repairs కి గాను ఖర్చు చేయవలసిన అవసరం ఏర్పడుతుంది. అందువల్ల maintenance and repairs తగ్గించడంలో అసలు అర్థంలేదు. పూర్వము Retrenchment and Reorganisation Committee వేసినపుడు, వారు ఎవరిని తగ్గించగలిగారంటే, చిన్న చిన్న గుమాస్తాలను peons ను తగ్గించారు. నలుగురు peons ఉన్నచోట, నలుగురు ఎందుకు ఒక peon ఉంటే చాలునని చెప్పి ఒకరికి 12 మందిని Deputy Secretaries ను పెంచారు. అదేవిధంగా ఉన్నది, ఈ వ్యవహారంకూడ. అసలు జరుగుతున్నది ఏమిటి ? కంట్రాక్టర్ల ద్వారానో మరెవరి ద్వారానో ఏవిధంగా నష్టంవస్తుందో అది వస్తూనే ఉన్నది. ఆపడానికి మనవల్ల కాదు. కాని ఇప్పుడేమి చేస్తున్నారు ? Maintenance తగ్గిస్తామని, బ్రహ్మాండమైన item పట్టుకొన్నారు. P.W.D. Secretary గారు ఈనాడు కోట్ల కొలది రూపాయలు ఖర్చు అవుతూఉంటే, maintenance and repairs క్రింద, 5 లక్షలకోసం, తగ్గి రావడం అనేది సబబుగాలేదు. అందువలన ముఖ్యమైనటువంటి ఈ maintenance and repairs విషయాన్ని తిరిగి ఆలోచించవలసి నటువంటి అవసరమున్నదని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

Bus routes వేలము వేయమని, ప్రభుత్వానికి ఆదాయము వస్తుందని కొండయ్యగారుకూడచెప్పారు. కొండయ్యగారే కాదు. ఇంకాచాలామందిచెప్పారు. ఇప్పుడువచ్చే ఆదాయముకంటె ఎక్కువగానే వస్తుంది. అందులో ఏమీ సందేహము లేదు. Bus routes యిచ్చే విషయములో చాలా గొడవలు వచ్చినవి. అనేక రకములైన representations వచ్చినవి. కలెక్టర్లకు, మంత్రులకు M. L. A. లతో సహా చెప్పేటప్పటికి దానికి independent గా ఒక Act చేశారు. అందుకు నేను special గా అభినందిస్తున్నాను. ఇప్పుడు ఉన్న రూట్సు చాలవుగనుక యింకా పెంచండి అని అంటున్నాము. ప్రజలుగూడ బస్సులలో చోటులేక గోల పెట్టు తున్నారు. ఇంకా నాలుగో అయిదో ఎక్కువగా పెంచితేగాని అవి సరిపోవు. Passengers ఎక్కువగా ఉంటే చోటు లేదు పొమ్మంటారు. ఏదైనా అవసరమైన పనులు ఉంటే, బస్సులలో చోటు లేకపోవడమువల్ల నిలబడిపోవలసి ఉంటుంది. అప్పుడు ఆపనిఅంతా చెడిపోయే పరిస్థితి ఉంటుంది. చోటులేదు పొమ్మన్నప్పటికినీ, నామటుకు నేను, ఎట్లాగోఅట్లా తీసుకునిపొమ్మని. అడిగి ఎక్కుతా ననుకోండి. ఎందుకంటే, మరల ఒక గంటవరకూ బస్సురాదు. అలాంటి పరిస్థితిలో ప్యాసింజర్లలో ఎవరైనా అర్జంటు పనిమీదగాని, ఏదైనా అవాంతర సందర్భము లలోగాని వెళ్ళవలసిఉంటే, అతని పరిస్థితి ఏమి కావాలి ? అందువల్ల యీ బస్సు రూట్సు పెంచమని అంటూంటే, పెంచకుండా ఉన్నారు. ఇప్పుడు నెల్లూరు జిల్లాలో నజీరియాకంపెని ఉన్నది. పూర్వము మూడు నాలుగు రూట్సు పెట్టుకుని

28th September 1956] [Sri Pillalamarri Venkateswarlu

ఉన్నది. అలాంటిదానికి ఇప్పుడు ఏ నూటయా భై యెన్నో ఉన్నవి. అటువంటిచోట్లలో నిజంగా యీ బస్సురూట్సు నేషనలై జు చేస్తే, ప్రభుత్వానికి ఎంతో డబ్బు వచ్చేది. ఈ విధముగా ప్రభుత్వానికి ఆదాయము వచ్చేటట్లు చేసుకుంటే, యింతంత పన్నులు ప్రజల నెత్తిమీద వేయకుండా సరిపోయేదిగదా! ఇలాంటి క్రొత్తమార్గము త్రొక్కడానికి గోపాలరెడ్డిగారు ఎందువల్ల సందేహిస్తున్నారో నాకు అర్థము కావడములేదు. Bus routes వేలము వేయండి అంటే, కాదు అంటారు. Nationalise చేయండి అంటే, కాదు అంటారు, అయినా దీన్ని ఒక జిల్లాలో ముందు experiment చేయండి. వేలము వేస్తే, అంతకంటె తలక్రిందులు అయ్యే దేమిటి ? Elementary Education విషయములో Nellore జిల్లాలో experiment చేద్దామని అనుకున్నాము, ప్రారంభించాము. అదేవిధముగా seperation of judiciary from the executive కూడా slow experiment చేస్తూ వస్తున్నాము. ఇదే పద్ధతి Bus routes విషయములోకూడ ఎందువల్ల చేయగూడదో అర్థము కా ము లేదు. డబ్బు దొరికేచోటమాత్రము, అక్కడికి వెళ్ళేటప్పటికి కళ్ళు మూసుకుని తిరిగి వస్తున్నాము. Bus routes nationalise చేస్తే, ప్రభుత్వానికి ఆదాయము దానంతట అదే పెరుగుతుంది. ప్రజలుకూడ nationalise చేయమని అడుగుతున్నారు. ఎప్పుడెప్పుడు చేస్తారా అని ఎదురు చూస్తున్నారు. అది భరించ లేము, అందువల్ల వద్దు అని అంటారా, సరే, వేలముఅయినా వేయండి, ఆ విధముగా నైనా డబ్బు హెచ్చుగా వస్తుందిగదా! అందులోనుంచి వచ్చిన ఆదాయమును తీసుకుని Second Five Year Plan క్రింద ఖర్చు చేయండి. మిగతా విషయాలు తరువాత చూచుకుందాము. అది ఇది కాకుండా యీ విధముగా ఉంచడము సవ్యముగా లేదని విజ్ఞప్తి చేస్తున్నాను. Supplementary Demands లో taken over Estates లో కరణముల జీతాలు పెంచమని అడిగితే, కొంతవరకు శాంక్షను చేశారు. చేసినంతమట్టుకైనా ప్రభుత్వాన్ని అభినందించుదాము. కాని మేము మొదటనుంచికూడ వాళ్లకు జీతాలు 17, 18, 3, 4, యీమాదిరిగా కొద్దిజీతాలు ఉంటూన్నవి; ఈ జీతాలు సరిపోవు అని పూర్వము బ్రిటిషువారికికూడ తెలుసు. కాని యీ జీతాలు సరిపోకపోతే ప్రజల మీదపడి బ్రతకండి అని వారు జీతాలు ఎక్కువ చేయలేదు. ఆ విధంగా indirect గా వాళ్లకు encourage చేస్తూ వచ్చారు. ఇప్పటికి అదే పరిస్థితి ఉంచితే, ప్రజలు ఎక్కడినుంచి తెచ్చి పోషించగలరు. అందువల్ల వాళ్ల జీతాలు పెంచమని అడుగుతున్నాము. ప్రజలు మేము యీ కరణములకు లంచాలు యివ్వలేకుండా ఉన్నామని అంటున్నారు. ఇవ్వటానికి నిరాకరిస్తున్నారు. వాళ్లకు జీతాలు చాలక పోవడముచేత, యిప్పుడు పెద్ద tug ఏర్పడ్డది. ఈనాటి పరిస్థితులను బట్టి ప్రభుత్వము

ప్రతి గ్రామములోనూ పంచాయతీలను ఏర్పాటు చేయాలనుకుంటున్నది. నేను ఒకటే సూచన చేశాను. ఈ పంచాయితీల లెక్కలను వ్రాయటానికి ఇంగ్లీషు చదువుకున్నవారినే పెట్టండి అని మేము చెప్పటములేదు. ఇంగ్లీషు రానివ్వండి. రాకపోనివ్వండి. పంచాయతీలకు clerks అవసరము గనుక ఆ లెక్కలన్నీ యీ కరణముల కిచ్చి తయారుచేసేటట్లు చేయండి. వారు యీ పంచాయతీల పన్నులు కూడ వసూలు చేయమనండి. కరణము మునసబులను wholetime servants ను చేసి, యీ పన్నులు వసూలుగూడ అప్పచెప్పండి. పంచాయతీల ఆదాయము కూడా దుబారాకాకుండా చూస్తారు. లెక్కలు తయారు చేయటానికి జవాబు దారీగా ఉంటారు. ఆవిధముగా చేస్తే, గ్రామాలలో ప్రజలమీద పెత్తనం సాగించకుండా, ప్రజా సేవకులనుగా చేయటానికి వీలుంటుంది.

THE HON. Dr. B. GOPALA REDDI :—అయితే గ్రామ కరణము మునసబులను పంచాయితి బోర్డులకు గుమాస్తాలుగా చేయమని అంటారా ?

SRI PILLALAMARRI VENKATESWARLU :— అట్లా కాదు. వాళ్లకు అవసరమైన training యిచ్చి Panchayat Boards కు subordinates గా చేయండి. వాళ్లే పంచాయితీ Collections, Revenue వసూళ్లు అన్నీ చేస్తారుకదా! ఈవిధముగా చేస్తే, పంచాయితీ బోర్డులకు వేరే గుమాస్తాలు, అందుకు ఒక ఖర్చు అనేది లేకుండా మిగిలిపోతుంది గదా ! ఇది ఎంతో ఉత్తమమైన మార్గము అని అంటున్నాను. అంతేగాని యింకా యెన్నో ఏండ్లక్రిందట ఏర్పాటుచేసిన యీ కరణము మునసబుల పాతపద్ధతినే యింకా ఉంచడము, మనయొక్క ఆర్థిక విధానమునకు విరుద్ధము. అది మనము బాగుచేసుకుని వృద్ధికి తెచ్చుకోవలసియున్నది. Revenue క్రింద ఒక్క అయిదుకోట్లు వసూలుచేయటానికి యీ కరణము, మునసబు వీరందరు ఎందుకు ? వారిమీద యీ బాధ్యత వదిలిపెట్టుతున్నారు. ఆనాడు ఎంత తక్కువ ఉండేది ? జమీందారీ సిస్టము ప్రకారము ఎన్నోరకాల వసూళ్లు ఉండేవి. వసూలు చేసేబాధ్యత ఏమిఉండేది? వసూలు అయినంతవరకు చేసి జమీందారుకు కట్టుతూ ఉండేవారు. జమీందారుకైనా పన్నులు వసూలుచేసి యిస్తూ ఉండేవాళ్లు. అదికాదు యీనాటి పరిస్థితి. ఇప్పటి పరిస్థితులు ఎంతో మారినప్పటికినీ, పూర్వముఉండే administration విధానము మార్చకుండా యింకా అ పాతపద్ధతులను పట్టుకుని వ్రేలాడడము సరికాదు. పూర్వపు పద్ధతులే ఉంటే, మనకు యీ పంచవర్ష ప్రణాళికలు ఒకదాని తరువాత ఒకటి ఎట్లా జయప్రద మవుతాయి ? అందువల్ల యీ కరణము మునసబుల జీతాలు పెంచవలసిందిగా కోరుతున్నాను.

తరువాత irrigation విషయంలో ముఖ్యంగా High Level Channel కు ప్రారంభోత్సవము చేయబోతున్నందుకు, దీనిని సాధించినందుకు మంత్రివర్గాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాము. ఇప్పుడు యీ demands లో provide చేసింది High Level Channel కు కాదనుకుంటాను. ఏమైనప్పటికినీ అది ఒక పెద్దసమస్య కాదు. మనము ఆంధ్రప్రదేశ్ కు పోయిన తరువాతనైనా వంశధారకు ప్రారంభోత్సవము చేసుకో గలుగుతామని ఆశిస్తున్నాము.

తరువాత Medical College ని ఏర్పాటు చేయాలని అనుకున్నప్పుడు ఇక్కడ కర్నూలులో Capital పెట్టుకుని, buildings కట్టించి, మెడికల్ కాలేజీని బ్రహ్మాండమైనదిగా చేయటానికి buildings తో సహా విడిచిపెట్టి పోతున్నాము. అందుకు మేము ప్రభుత్వాన్ని అభినందించ వలసినదే. కాని ముఖ్యమైన విషయాలు అవలంభించే పద్ధతులు, ప్లానింగు కమిటీలోగాని, వీటిని co-opt చేసుకోవడములోగాని ప్రజలందరిని సమీకరించి, వారి సహకారాన్ని పొందేవిధముగా మాత్రము మనము చేసుకోవాలి. ఇప్పుడు ప్లానింగు కమిటీలు పనిచేయడము లేదని నేను ఖచ్చితముగా చెబుతున్నాను. ఏవిధముగా నైతేనేమి మన ఎసెంబ్లీ యింకా అయిదు సంవత్సరముల పాటు ఉంటుంది గనుక, మనము దేశాన్ని ముందుకు తీసుకుని పోవటానికి కృషిచేయాలి. ప్రతి విషయమునకు మనము కమిటీలను వేసుకున్నప్పటికినీ. అవి రాజకీయ ప్రయోజనాలకోసమనే టట్లుగానే కనబడుతున్నవి. ఆవిధంగా కమిటీలను వేసి ప్రయోజనములేదు. మనకుఉన్న ప్లాను మాత్రము జయప్రదముగా నెరవేరదని మాత్రము తెలియజేస్తూ నేనుచేసిన సూచనలన్ని పరిశీలించి అంగీకరిస్తారని ఆశిస్తూ యింతటితో విరమిస్తున్నాను.

THE HON. Dr. B. GOPALA REDDI:—అధ్యక్షా, బడ్జెటు చర్చ అంటే అది మామూలుగా నాలుగు దినములు జరుగుతూ ఉండేది. ఆ నాలుగు దినములలో జరిగే చర్చ యీసారి ఒక్క రోజులోనే concentrated shelling మాదిరిగా జరిగి పోయింది. అందువల్ల యిందులో ఏ విషయమును గురించి సమాధానము చెబుదామా అని నాకే తోచడము లేదు. Supplementary Demands కు సంబంధించినంత మటుకు ఎవ్వరికీ గూడ ఆక్షేపణ లేదు. ఇందులో ఒక విషయమును గురించిగాని ఏ ఒక్క item ను గురించి గాని సభ్యులు అభ్యంతరము పెట్టలేదు. Veterinary College ను గురించి అంగీకరించ వలసినదని, లేక పోతే యీ నాలుగు వేల రూపాయలని, యీ రెండు వేల రూపాయలని, యివి అన్నీ ఉన్నవని వీటి విషయములో ఎవరూ కూడ ఎట్టి ఆక్షేపణ చేయలేదు. ఇవి అన్నీ ఒక్క నిమిషములోనో, రెండు నిమిషములలోనో pass చేసినట్లుగా ఉన్నది.

Dr. B. Gopala Reddi] [28th September 1956

ఒక్కొక్క డిమాండుకు నాలుగేసి గంటలచొప్పున తీసుకున్నారు. అయితే సభ్యులలో కొంత మంది జరిగిన విషయాలను గురించి, జరగని విషయాలను గురించి కూడ మాట్లాడారు, అందువల్ల యీ Supplementary Budget కు సంబంధించిన విషయాలకు మాత్రము ఎవ్వరికి ఎట్టి ఆక్షేపణ లేదు. కాబట్టి జరగని విషయాల లోనికి నేను పోదలచ లేదు.

ఈ బడ్జెటుకు సంబంధించినంత మటుకు ఎవరూ ఆక్షేపణ తెలప లేదు గనుక అందుకు సంతోషమే. వెంకటరాజు గారికి కూడ ఆక్షేపణ లేదు. ఎందుకంటే వారి ఊరిలో Veerinary College పెట్టినారు గనుక అందుకు వారు ప్రభుత్వాన్ని అభినందిస్తారని అనుకుంటాను. తరువాత రోడ్ల విషయము District Board Advisory Councils విషయము, well subsidy schemes, Buses, Bus routes, అన్ని విషయములు యీ చర్చలో వచ్చినవి. ఇవి అన్ని చాలా దీర్ఘముగా ఆలోచించి చేయవలసిన విషయాలు. Bus Routes విషయములో నేను యిదివరకే చెప్పాను. నేను మొదటినుంచి యిదమిద్ధముగా యివి auction చేయటానికి వీలులేదని, యింతవరకు ఎక్కడా ఏ State లో కూడ auction వేయలేదు. అందువల్ల auction వేయటానికి వీలు లేదని చెప్పాను. ఇప్పుడు మనము ఆంధ్రప్రదేశ్ వెళ్లుతునాము. అక్కడ హైదరాబాదులో Nationalised Transport ఉన్నది. కాబట్టి యీ Nationalisation విషయములో యిక్కడకూడ అన్ని జిల్లాలకు వస్తుందని ఆశిస్తున్నాను. బహుశా యీ విమర్శనలన్నింటికి జవాబుగా యీ Bus Transport nationalise చేయడమే మంచిదని అభిప్రాయపడుతున్నాను. ఎందుకంటే Bus routes auction వేస్తే, చాలా యిబ్బందులు ఉంటాయి. కొండయ్యగారు చెప్పినప్పటికినీ, దీనికి ఒక committee వేయాలని అనుకున్నప్పటికినీ నా ఉద్దేశ్యములో మాత్రము యింకా అయిదు ఆరు సంవత్సరాలు యివ్వాలని, వారందరికి ఒక monopoly వస్తుందని, అందువల్లనే ప్రపంచములో ఎక్కడకూడ, ఏ రాష్ట్రములోగాని యీ routes వేలము వేయలేదు. ఏమైనప్పటికినీ, యిది ఎక్కడాకూడ చేయకపోయినా, మనమే దీనికిముందు ఆరంభిస్తే, మార్గదర్శకంగా ఉంటుందని అంటున్నారు, కాని అందులో చాలా సాధక బాధకాలుఉన్నవి. కాబట్టి వేలము వేసేబదులు Nationalise చేయడమే ఉత్తమమే మోనని అనుకొంటున్నాను. అయినప్పటికినీ దీనిని గురించి ఒక్కవిషయము మాత్రము సభ్యులు గుర్తించాలి. అసలు యీ transport వ్యవహారమంతా కేంద్రప్రభుత్వమువారి యాక్టుక్రిందకు వస్తుంది. ఈ విధముగా చేయబోతున్నామన్నామని వారికి వ్రాసి, వారి అనుమతి తీసుకోవాలి. మేము Nationalise చేయబోతున్నాము కనుక మీరు మీ Central Act ను amend చేయండి

అని కోరాలి Natinalise చేయటానికి వారు ఒప్పుకుంటారేమోకాని, వేలము వేస్తామంటే, వారు అంత సులభముగా ఒప్పుకుంటారనే నమ్మకము నాకు లేదు. అయినా అది వేరేవిషయము. మనము ప్రస్తుతము హైదరాబాదులో ఉన్నట్లుగానే యిక్కడ మన జిల్లాలకుకూడ extend చేస్తేనే ఉత్తమమని నాకు తోస్తున్నది. మరొకవిషయము కూడ సభ్యులు గుర్తించాలి. అక్కడ హైదరాబాదులో bus charge మైలుకు ఒక్క అణా వసూలు చేస్తున్నారు. అలాంటిది మనము ఇక్కడ ఏడుపైసలో, ఏడున్నర పైసలో చార్జీ చేస్తున్నాము. కాబట్టి యిక్కడ కూడ మైలుకు అణా వంతున వసూలుచేస్తే వెంకటేశ్వర్లుగారికి ఏలాంటి ఆక్షేపణ ఉండదేమోననుకుంటాను. లేకపోతే ఏ Bus Passengers Association అనో, లేక యింకొక పేరుతోనో ఆక్షేపణలు, అడ్డంకులు తెచ్చి మంత్రిగారికి ఒక మెమొరాండము తయారుచేసుకుని వస్తారేమో అనే సందేహము మాత్రము నాకు కలుగుతున్నది. అప్పుడు ఆ విధంగా చేయవద్దని వారిని కోరుతున్నాను.

SRI PILLALAMARRI VENKATESWARLU :— ముందు మీరు చేయండి. ఆ తరువాత చూస్తాము. అంతేగాని ముందుగానే అడిగితే ఎట్లా ?

THE HON Dr. B. GOPALA REDDI :— వెంకటేశ్వర్లుగారు మాకు ముందు అలాంటి హామీ యిస్తే, మేము యీ Bus Transport అన్ని జిల్లాలకు Nationalisation Scheme క్రింద extend చేస్తాము. నేను ముందుగానే హెచ్చరిక చేస్తున్నాను. అక్కడ యిప్పుడు మైలుకు అణా charge చేస్తున్నారు. ఇక్కడ 7½ దమ్మిడీల వరకూ ఉన్నది. అప్పుడు మనకు చార్జీ హెచ్చు అయిందని ఆక్షేపణ చేస్తే ప్రయోజనములేదు. ఇప్పుడే హామీ యిస్తే బాగా ఉంటుంది. ఏమంటారు, వెంకటేశ్వర్లుగారు ? కాబట్టి ఆ హామీ యిప్పుడే యిస్తే మంచిదని అనుకుంటున్నాను.

తరువాత జిల్లాబోర్డురోడ్లు అన్నీ చాలా అధ్వాన్నస్థితిలో ఉన్నవని కొందరు చెప్పారు నిజమే. మాకు తెలిసినంతమట్టుకు అవి చాలా శోచనీయమైన స్థితిలోనే ఉన్నవి. ఒక్క District Board roads మాత్రమే కాదు. ఇంకా అన్నిచోట్లలోనూ అన్నిజిల్లాలలోనూ అదేవిధంగా ఉన్నవి. సభ్యులు చాలామంది మా జిల్లాలో అంటే మా జిల్లాలో అని చెప్పారు. దీనికంతటికీ కారణము మనము యీ పంచవర్ష ప్రణాళికకు బద్ధులమైయున్నాము. ఇప్పుడు ద్వితీయ పంచవర్ష ప్రణాళిక జరుగుతున్నది. దానికిగాను 118 కోట్ల రూపాయలు కావాలి అని అంచనా వేశారు. ఈ సొమ్ము మనము అప్పు మూలముగా సేకరించుకుంటున్నాము. పన్నులమూలకంగా కూడా వసూలు చేసుకోటానికి అంచనా

వేసుకున్నాము. కాబట్టి యీ రోడ్లవిషయము అంతా non-planning expenditure ఎందుకంటే, యిది plan లో లేదు. Non-planning expenditure కు సంబంధించి నంతమటుకు మనము వేరేసొమ్ము planing expenditure తో సంబంధములేకుండా ఉపరిగా సంపాదించుకోవాల్సి ఉన్నది. non-planning expenditure అంటే office quarters అని, రోడ్లని, biuldings అని, శ్రీకాకుళములో కలెక్టర్సు ఆఫీసు అని, కాకపోతే ఒక కాలేజీకి భవనమని. యీలాంటివాటికి అయ్యేఖర్చు అంతా non-planning expenditure క్రిందకు వస్తుంది. అది మనము వేరే సేకరించుకోవాల్సిందే. అయినను దీనినికూడ మనము సంపాదించుకోలేక పోతున్నాము.

SRI PILLALAMARRI VENKATESWARLU :— ముందు మనము non-planning expenditure కు సొమ్ము సంపాదించుకుని తరువాత Planning expenditure కు సొమ్ము సంపాదించటానికి వీలుండదా ?

THE HON. Dr. B. GOPALA REDDI :— అంటే, planning ను మనము తృణీకరించవచ్చునా వారి అభిప్రాయము ? అంటే మాకు యీ ప్లాను అక్కరలేదు, యీ ప్లానింగు కమిషను వద్దు, ఏమీ వద్దు, మాకు యీ రోడ్లు ; వగైరాలు బాగుచేసుకుంటే చాలు అనేనా వారు చెప్పేది ? ఇంకా వారు చెప్పే దానిలో చూస్తే, మాకు యీ రోడ్లు అన్నీ సిమెంటు చేసుకుంటే చాలు, పోలీసు వాళ్ళకు quarters కట్టిస్తే చాలు, అనే వారి అభిప్రాయమని నేను అనుకుంటు న్నాను. ఇదే గనుక వారి అభిప్రాయమే అయితే, యీ plan ను పాతివేయమని మనకు ఏది కావాలంటే అదిచేసుకోవాలని వారు అనుకుంటున్నారనుకుంటున్నాను.

మీరు ప్లానును పాతిపెట్టి ఏమికావలెను అంటె అది చేసుకొనవచ్చును. ఇప్పుడు పన్నులు వేసుకొంటున్నాము అని అనుకోవడమే కాని మనకు పన్నులు అనుకున్న ప్రకారము రావడములేదు. పొగాకుమీద, మిల్లు బట్టల మీద సర్‌చార్జి ఏమిఅయినది. ఇంతవరకు వసూలు కాలేదు. నేను ఏజిల్లాకు వెళ్లినా ఇనాములపై full assessment ఏమైనది అడుగుచున్నాను. గెజిటు నోటిఫికేషను చేసినాము. ఇప్పుడిప్పుడే Publication అయినది. ఆక్షేపణలను invite చేసినాము అని కొన్ని చోట్ల, కొన్ని జిల్లాలలో గ్రామకరణాలు హృదయ పూర్వకముగా సహాయం చెయ్యలేదనే మాదిరిగా అంటున్నారు. అందువల్ల ఆ సొమ్మంతా రాలేదు. ways and means position ప్లానింగుకు కావలసిన డబ్బురావడం దుస్తరం అవుతూఉన్నది.

గరివిడి Ferro Manganese factory కి మేము కొంత సొమ్ము అడిగితే ఇండియా గవర్నమెంటువారు 8 మంది సెక్రటరీలను పంపించినారు. వారువచ్చి

28th September 1956] [Dr. B. Gopala Reddi

నిన్నా మొన్న చూసి వీలులేదు అంటున్నారు. ఈ మధ్యాహ్నమే మావద్దకు Deputation వస్తున్నారు. మీరు అనుకున్న ప్రకారము ఇస్తారా లేదా ఇవ్వమని చెప్పండి. ఇస్తామని ఇవ్వకపోతే మాసొమ్ము వృధాగా పోతుందని అంటున్నారు. Electricity కి 50, 60 లక్షలు కావలెను. 20, 25% గిట్టుబాటు అవుతోందని చెప్పినాగాని Plan లో లేదు, ఎక్కువ ఇవ్వడానికి వీలులేదు ways and means position బాగా లేదుకాబట్టి Reserve Bank వారు ఇవ్వడానికి వీలులేదని పదేపదే అంటున్నారు: ఇదిఅంతా పల్నాటియుద్ధం గాథకన్న, బాలనాగమ్మ కథకన్న కష్టముగా ఉన్నది. Loan float చేశినాము అంటే అంతకుముందే రెండుకోట్ల రూపాయలు advance ఇచ్చారన్న విషయము విస్మరిస్తూ ఉన్నారు. ఈ 6కోట్లలో నుంచి తీసుకుంటాము అంటున్నారు. ఇంకా అప్పులు ఏవో ఉన్నాయి. రేపు ప్రొద్దున అక్టోబరు ఒకటి, రెండుకు మన ways and means position బహుశః minus గా ఉంటుంది. ఇప్పుడు ఉండే position ఎట్లా ఉన్నదిఅంటే 6 కోట్ల 60 లక్షలు సంపాదించుకున్నాము. తరువాత Loan float చేసినప్పటికిని 83 లక్షలు minus గా ఉండినాము అంతకుముందు ఇచ్చిన 2 కోట్ల రూపాయలు advance ఈనెల జీతాలు 60 లక్షలు అయ్యేటప్పటికి ఒకటి రెండు తేదీల నాటికి మళ్లీ డిఫిసిట్ ఏర్పడుతుంది. మీ 6కోట్ల 60లక్షలు అయిపోయింది అన్నమాట. ఇది మంగళగిరి పానకాలరాయుడుకన్న లోతుగా ఉన్నది అన్న విషయము గమనించడము లేదు.

రోడ్లవిషయము బాగాలేదన్న సంగతి నాకుతెలియును. శ్రీకాకుళం జిల్లాకు ఏమీ జరగడం లేదని అంటున్నారు. గాని ఈ సంవత్సరం బడ్జటులో శ్రీకాకుళం జిల్లా ఇర్రిగేషను విషయమై 30 లక్షలు కేటాయించినాము. నాగావళి ఆనకట్టకు 5.84 కోట్లు, నారాయణపురం project కోసము 25½ లక్షలు. మెట్టు 31 లక్షలు బడ్జటులో వేసినాము. వాస్తవము అంటారా లేదా ? అక్కడ కొంత పని జరుగుతూ ఉంది.

కలెక్టరు ఆఫీసును గురించి మొదట 8 లక్షల స్కీము sanction చేసినాము గాని Reserve Bank వారు non-plan expenditure తగ్గించాలని చెప్పడము వల్ల 3 లక్షలకు తగ్గించినాము. అట్లాగనే శ్రీకాకుళం కాలేజీ బిల్డింగు కూడా కడప కాలేజీ design మాదిరిగా estimate తగ్గించి scheme sanction చేస్తున్నాము ఆ పని త్వరలోనే ప్రారంభిస్తారని ఆశిస్తున్నాము. పదేపదే మా రాయలసీమ neglect చేసినారని కొందరు, మా శ్రీకాకుళం neglect చేశారని కొందరు, మా మెట్ట తాలూకాలు neglect చేసినారని కొందరు చెప్పడంవల్ల లాభము

Dr. B. Gopala Reddi] [28th September 1956

లేదు. ఈ నాటి ఆర్థిక స్థితి కూడ మనము గమనించ వలసి ఉన్నది. డెల్టాలో రోడ్లు బాగాలేవన్న విషయము నాకు తెలుసును. రామకృష్ణరాజు గారు పదేపదే చెబుతున్నారు. Plan పనులా, non-plan పనులా అనే డోలాయమానంలో ఉన్నాము సాధ్యమైనంత వరకు Non-plan expenditure తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఎంత చేసినా వీలుకానట్టి పరిస్థితులు ఉన్నవి.

ఇక District Advisory Councils గురించి Non-official Presidents ను ఎన్నుకుంటే బాగా ఉంటుందని కొందరు, Advisory Councils అక్కర లేదని కొందరు, కమిటీలు సక్రమంగా పనిచేయడం లేదని కొందరు, జిల్లా బోర్డులు ఉండ వలసిన అవసరం ఉన్నదా అని, ఈ మాదిరిగా పలువిధాలుగా అంటున్నారు. ఒకరు చెప్పినట్లు ఇంకొకరు చెప్పడము లేదు. ఎక్కువ అధికారాలు ఈ లోకల్ బోర్డులకు ఇవ్వాలని కొందరు అంటున్నారు. ఈనాడు అన్ని అధికారాలు ప్రభుత్వం వద్ద ఉన్నవికనుక వారికి ఉండేది. Roads, Public Health. అల్లాకనుక ఈనాడు District Boards అవసరం ఉన్నదా అని. What is the need for District Boards అనీ, ఈ Advisory Councils అంటే బాగా ఉంటుందని కొందరు, అక్కర లేదని కొందరు అంటున్నారు. ఇవన్నీ కూడా మనము ఆలోచించు కొనవలెను. మొన్నరాత్రి నేను మహబూబు నగరులో రాత్రిఉండి జిల్లాబోర్డుల సంగతి తెలుసుకున్నాను. 1942 లో కాబోలు వచ్చినది. ఇందులో Collector President గాను ఇతర nominated people, Vice-President non-official ఉన్నారు. ఎలక్షన్సు లేనేలేవు. అంతా కూడా nominated. Collector is the President and Municipal Commissioner is the District Board Secretary. ఇవి, అవి సమన్వయం చేసుకొని ఎట్లా ఉండవలెనో నిర్ణయించుకొనవచ్చును. ఎలక్షన్లు జరుపకపోతే ఏమిటో ఎలక్షన్లకు 30 లక్షలు అవుతుంది. జిల్లాబోర్డులు భరించే స్థితిలో లేవు. ప్రభుత్వము అసలే భరించలేదు. కాబట్టి ఈ 30 లక్షలు పెట్టి ప్రజాస్వామికము అనే పేరుతో పంచాయితీబోర్డు తగాయిదాలకు మళ్ళీ కొన్ని తగాయిదాలు చేర్చడము అవుతుందేమో మీరు తెలుసుకొనవలెను అని ఆశిస్తున్నాను.

Well Subsidy Scheme క్రింద ఇండియా గవర్నమెంటు వారి సహాయముతో ప్రతిజిల్లాలో కొన్ని లక్షల రూపాయలు ఖర్చుపెట్టినారు. ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించి కొన్నికోట్లు ఖర్చు అయింది. రు. 750 తీసుకొని బావులు త్రవ్వించినవారు కొంతమంది ఉన్నారు. మీరు ఆలోచించండి. అక్కడక్కడ ఉన్నారు కొంతమంది. వారివద్దనుండి వసూలు చెయ్యడానికి ప్రయత్నం చెయ్యవలెను. 750 రూపాయలకు బావులు త్రవ్వించుకొని అధికాహారోత్పత్తి చేసి కొన్ని

ఎకరాలైనా సాగుచెయ్యవలెనని ఇచ్చారుగాని ఊరికే ఇచ్చినది కాదు. కాని అసలు త్రవ్వకుండా సమాళి చుకొన్నవారు కొందరు, ఏదో సగం త్రవ్వి నిలిపి వేసినవారు కొందరు. ఈ 750 కాక 3, 4 వేలు ఖర్చుచేసి పూర్తికానివారు కొందరు ఉన్నారు. ఏమైనా ప్రభుత్వమువారు ఈ విషయములో సక్రమముగా అధికాహారోత్పత్తి చెయ్యలేకపోయినచోట, 750 వసూలు చెయ్యవలసిన అవసరం ఉన్నది. కాని వసూలుకు వెళితే వాయిదాలమీద ఇస్తామంటారు.

SRI PILLALAMARRI VENKATESWARLU :— తవ్వి పంటలు పండనివారివద్ద కూడా వసూలు చేయడానికి పూనుకుంటున్నారు. కొన్నికలు కారణాలు చెబుతున్నారు. త్రవ్వి పంటలు పండిస్తున్నారని రుజువుచేస్తామని అంటున్నారు అంటే ఫలాని date లోగా కాలేదంటున్నారు. బావులు కట్టాంగాని వర్షాలువచ్చి పూడ్చుకు పోయినవి అని అంటున్నారు.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—20, 30 అడుగులు త్రవ్వినతరువాత నీరు భరించడానికి వీలులేకుండా పోతున్నది. ఇచ్చిన లెక్కల ప్రకారము చెయ్యలేదుకాబట్టి బావిక్రిందకురాదని అనడమువల్ల చాలా నష్టము వస్తున్నది.

THE HON. Dr. B. GOPALA REDDI :— ఇదంతా ఇండియా గవర్నమెంటు వారిది. వారు account close చేసినారు. రెండు సంవత్సరాలు గడువు ఇచ్చినారు. Adjustment చెయ్యండి తరువాత మేము subsidy ఇవ్వము అన్నారు ఏమి ఇచ్చినా మన ప్రభుత్వమే భరించుకోవలసి వస్తుంది. చాలా చిక్కు విషయము. తాసీల్దారు కలక్టరు సానుభూతిగా ఉండి చేస్తారని ఆశిస్తున్నాను. కాని దానిలో బాధకాలు ఉన్నవి. అనేకమంది తీసుకొని పని చెయ్యడము లేదనే మాట గ్రామస్థులు కొన్నిచోట్ల అంటున్నారు. మా గ్రామములో తీసుకున్నారు గాని ఒక బావి త్రవ్వించలేదు. తాసీల్దారును సమాళించుకున్నారు అనే మాటకూడ వస్తున్నది.

ఇది అంతా మాకు ఎట్లా తెలుస్తుంది? దూరంగా పొలాల్లో ఎక్కడో ఉంటాయి బావులు. ఈ విషయాలలో క్రింది ఉద్యోగస్థులమీదనే ఆధారపడవలసి ఉంటుంది. Minor Ports అన్నారు. Arts College అన్నారు. ఇంకా అనేక విషయాలు చెప్పారు. అందుకనే concentrated shelling మాదిరి ఉన్నదని చెప్పాను. Political Prisoners ఉన్నారని వెంకటేశ్వర్లుగారు చెప్పారు. వారు మాకు ఒక మెమో ఇచ్చారు. మేము దానిని Inspector General కు పంపాము. ఆయన political prisoners అనే వారు ఎవరూ రాష్ట్రంలో లేరని చెప్పారు. కేవలం

Dr. B. Gopala Reddi] [28th September 1956

రాజకీయ కారణాలవల్ల ఎవరూ జైలులో లేరని ఆయన చెప్పారు. ఆంధ్రరాష్ట్రం వస్తోంది కదా అని violence తో వ్యవహరించిన వారిని రాజకీయ ఖైదీలనే పేరుతో విడుదలచేయడం మంచిదికాదు.

SRI PILLALAMARRI VENKATESWARLU :—హైదరాబాదులో కూడా violence తో కూడిన రాజకీయ ఖైదీలందరిని విడుదల చేశారు. ఇటువంటి వారు మొత్తంమీద చూస్తే 12 మంది కంటె ఎక్కువ ఉండరు. గుంటూరుజిల్లాలో బంజర్ల సత్యాగ్రహంలో జైలుకు వెళ్లిన 25, 30 మంది కలిస్తే 40 మంది ఉంటారు.

THE HON. Dr. B. GOPALA REDDI :—'మన' కలిస్తే 40 మంది కూడా లేరుకాబట్టి ఎక్కడవాళ్ళు అక్కడ ఉండడం మంచిది. ఎక్కువమందిఉంటే వారి సంగతి ఆలోచించి విడుదల చేసినా చేయవచ్చు.

SRI PILLALAMARRI VENKATESWARLU :— Large numbers ఉంటే ఆలోచించవచ్చు. 40 మందివల్ల పెద్ద నష్టంలేదు.

THE HON. Dr. B. GOPALA REDDI :— నలభై మంది ఉన్నారు కాబట్టి మరికొందరిని పంపించండి. రెండుమాసాలక్రితమే పిల్లలమర్రి వెంకటేశ్వర్లు గారు మెమో ఇచ్చారు. I. G. పరిశీలన చేసి రాజకీయ ఖైదీలు ఎవరూ లేరని చెప్పారు.

SRI PILLALAMARRI VENKATESWARLU :— ఇలాంటి చిక్కు తెస్తారనే నా మెమోలో రాజకీయ ఖైదీలని వ్రాయనేలేదు. కేసు నంబరు individual పేరు ఇచ్చి వాటిని examine చేసి చెప్పవలసియున్నది. I. G. కి ఏమి తెలుసు రాజకీయ ఖైదీలు ఉన్నారో, లేదో ?

THE HON. Dr. B. GOPALA REDDI :— అదీ కాక ఏదో ఒక సాకుతో కోర్టులలో శిక్షవేసినవారిని విడుదల చేయడం న్యాయంకాదు. గవర్నమెంటుకు Right of Democracy ఉన్నది. High Court death sentence వేసినా మేము reprove ఇస్తున్నాము, వదులుతున్నాముఅనే అధికారం గవర్నమెంటుకు ఉన్నది. కాని ఈ మాదిరి చేస్తే కోర్టులు మంత్రిగారు ఎట్లాగా విడుదలచేస్తారని న్యాయమే చేయకపోవచ్చు. దుర్మార్గం చేసేవారికి ఉత్సాహంగా ఉంటుంది. మన తరఫున వాదించేవారున్నారు; మన స్నేహితుడు కామ్రేడ్ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ఉన్నాడు ; he will plead for us and we will get release అనే ధైర్యం వారికివస్తుంది.

28th September 1956]

SRI A. VENKATARAMA RAJU :— ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు చేసిన తరువాత విడుదలచేస్తే ఏమైనా అల్లరులు తరువాత జరిగాయా ?

SRI PILLALAMARRI VENKATESWARLU :—కొద్దిమందిని విడుదలచేస్తే ఇంకా ఎక్కువమంది జైళ్లకుపోతారేమో అని మంత్రిగారికి అనుమానంగా ఉన్నట్లున్నది. ఆంధ్రరాష్ట్ర సందర్భంలో విడుదల అయి బయటకువచ్చినవాళ్లు మళ్లీ జైలుకుపోవడానికి ప్రయత్నం చేయలేదు, దానికి నిదర్శనం మేము ఇక్కడ కూర్చోడమే.

THE HON. Dr. B. GOPALA REDDI :— కోర్టువారు శిక్ష వేసినపుడు న్యాయంగా అనుభవించడం మంచిదికాని ఏదోఒక పేరు పెట్టుకొని కోర్టు జడ్జిమెంట్లకు వెనుకకుపోవడం మంచిదికాదని మా ఉద్దేశం, కోర్టులను గౌరవించడం మంచిది, లేకపోతే కోర్టులకు ఆగ్రహం రావచ్చు. ఇవి అన్నీ ఆలోచించినతరువాత ఎక్కడివాళ్లు అక్కడ ఉంటేనే మంచిది అని అభిప్రాయపడుతున్నాము. అనేక విషయాలు సక్రమంగా విపులంగా చెప్పారు. నియోజకవర్గాలలోఉండే ఆవేదనను ఈ సప్లిమెంటరీ బడ్జెటు సందర్భంలో చెప్పడం న్యాయమే కాని ప్రభుత్వం ఇబ్బందులు మెంబర్లు ఇంకా సరిగ్గా గుర్తించడంలేదని నాకు విచారంగా ఉన్నది. ఒక full day అంతా మన financial position, ways and means position, ఆంధ్ర రాష్ట్రంవచ్చిన తరువాత మనకు ఎంత ఆదాయంవచ్చినది, ఎంతఖర్చు చేస్తున్నది- ఈ విషయాలన్నీ తెలియచేస్తే మంచిదని అనుకుంటాను. అంతాచెప్పినా, రామాయణం అంతావిని రామునికి సీత ఏమవుతుంది అన్ని వెంకటేశ్వర్లుగారు అడుగుతూ ఉంటారు. ముఖ్యవిషయాలలో ఎలాంటి ఆక్షేపణలేదు కాబట్టి pass చేయాలని కోరుతున్నాను.

SRI M. NAGI REDDI :— కంట్రోలు బోర్డువారు workers huts కై provision ఇవ్వలేదని అంటున్నారు ఇటువంటి సందర్భాలలో పక్కాఇండ్లకు కాకపోయినా గుడిసెలకు అయినా provision ఇస్తారు. 4, 5 వేలు workers ఉన్నారు. కంట్రాక్టరు బాధ్యతఅంటారు కాని అతడుకూడ పని అయ్యేవరకేతప్ప తరువాత పట్టించుకోడు.

THE HON. Dr. B. GOPALA REDDI :— కంట్రోల్ బోర్డువారు చేయవలసియున్నది. రెండు ప్రభుత్వాలకు సంబంధించిన విషయం. బోర్డు ముందు పెట్టి పరిశీలన చేయిస్తాము.

SRI M. NAGI REDDI:— కుడికాలువ మనకు సంబంధించినది, రైల్వే లైన్ మనకు సంబంధించినది.

THE HON. Dr. B. GOPALA REDDI:— అన్నింటినీ సమగ్రంగా ఆలోచించి చేయవలసి యున్నది. Right Channel వైపు ఇచ్చిన privileges left side న ఇవ్వాలి; dam site లో కూడా ఇవ్వాలి, ఇవ్వకుండా ఉంటే అందరికి ఇవ్వకుండానే ఉండాలి.

DEMAND VIII - IRRIGATION

THE HON. Dr. B. GOPALA REDDI :—Sir, on the recommendation of the Governor, I move:

"That the Government be granted a further sum not exceeding Rs. 4,80,600 under demand VIII - Irrigation."

Mr. SPEAKER :—The question is:

"That the Government be granted a further sum not exceeding Rs. 4,80,600 under Demand VIII - Irrigation."

The motion was carried and Grant made.

DEMAND XI - DISTRICT ADMINISTRATION AND MISCELLANEOUS

THE HON. Dr. B. GOPALA REDDI :—Sir, on the recommendation of the Governor, I move:

"That the Government be granted a further sum not exceeding Rs. 1,95,700 under Demand XI - District Administration and Miscellaneous."

Mr. SPEAKER :—The question is:

"That the Government be granted a further sum not exceeding Rs. 1,95,700 under Demand XI - District Administration and Miscellaneous."

The motion was carried and Grant made.

DEMAND XVI–MEDICAL

THE HON. Dr. B. GOPALA REDDI :—Sir, on the recommendation of the Governor I move:

"That the Government be granted a further sum not exceeding Rs. 40,100 under Demand XVI-Medical."

28th September 1956]

Mr. SPEAKER :—The question is:

"That the Government be granted a further sum not exceeding Rs. 40,100 under Demand XVI-Medical."

The motion was carried and the grant made.

DEMAND XIX-VETERINARY

THE HON. Dr. B. GOPALA REDDI :—Sir, on the recommendation of the Governor I move:

"That the Government be granted a further sum not exceeding Rs. 3,11,200 under Demand XIX-Veterinary."

Mr. SPEKER :—Motion moved:

"That the Government be granted a further sum not exceeding Rs. 3, 11, 200 under Demand XIX-Veterinary."

SRI VAVILALA GOPALAKRISHNAYYA:— అధ్యక్షా, వెటర్నరీ కళాశాల పెట్టడానికి ప్రదేశం నిర్ణయం చేయాలని నా cut motion. ఆంధ్రప్రదేశ్ వచ్చిన తరువాతకూడా మనకు రెండు Veterinary Colleges అవసరం, ఈమధ్యనే సర్వీసు కమిషన్‌వారు Veterinary Assistants కావాలని కోరారు. కావలసిన మనుష్యులులేక 2/3 స్థానాలుకూడా పూర్తికాలేదు, అందుచేత మనకు రెండు కళాశాలలు అవసరం ఉంటుంది. అందుచేతనే ఎక్కడో ఒకచోట కాలేజి fix చేయాలి అని నా cut motion.

THE HON. Dr. B. GOPALA REDDI:— Veterinary doctors అవసరమే. 3, 4 సంవత్సరాల వరకు ఈ అవసరం ఉంటుంది. రెండు కాలేజీలు మనం maintain చేయగలమా అన్నదిప్రశ్న. మన శక్తికూడా చూసుకోవాలి. ఈ అవసరంకూడా 4, 5 సంవత్సరాలు ఉంటుంది.

SRI B. SANKARAIAH :— పశువుల ఆసుపత్రులు చాలా తక్కువగా ఉన్నాయని ప్రభుత్వానికి తెలుసు. Subsidy తీసుకొని ఎక్కడైనా పెడుతున్నా 3 సంవత్సరాల ఖర్చు డిపాజిట్ చేస్తేనేకాని పశువుల ఆసుపత్రి పెట్టము అంటున్నారు.

THE HON. SRI K. OBULA REDDI :— అటువంటిది జరుగలేదు అది పొరపాటు అభిప్రాయం recurring expenditure 50%; additional non-recurring expenditure 50% కట్టాలనిమాత్రమే అన్నారు.

SRI P. NARASIMHAPPA RAO :— ఇదివరకు పాలకొండలో ఉండే పశువుల ఆసుపత్రిని శ్రీకాకుళం మార్చారు. తిరిగి పాలకొండలో permanent గా పెడతారా?

THE HON. SRI K. OBULA REDDI :— అక్కడ ప్రజలే ముందుకు రావడంలేదు.

SRI B. SANKARAIAH :— ఈ విషయమే last month మా ప్లానింగు బోర్డు సమావేశంలో వచ్చింది. ఈ నెల 18 వ తారీఖున జరిగిన ప్లానింగుబోర్డు సమావేశంలో 3 సంవత్సరాలకు ఒకేసారి డిపాజిట్ కట్టాలని చెప్పారు. దానిని సవరిస్తారా ?

SRI P. SREERAMULU :— దీని విషయమై కట్టాలనే గట్టిగా నిర్బంధం చేస్తున్నారు, మా నియోజకవర్గంలో కూడా ఈ విధంగానే అడిగారు. దీనిని సడలించాలని కోరుతున్నాను.

THE HON. Dr. B. GOPALA REDDI :— మీ ఊరిలో ఏమైనదో పూర్తిగా చెప్పండి.

SRI P. SREERAMULU :— Non-recurring expenditure పూర్తిగా ఇస్తామని ఇచ్చినాము. ఇవ్వగలిగాము కాబట్టి ఇచ్చాము. ప్రతిచోట ఇవ్వగలిగి ఉండరు: Non-recurring expenditure ¼ ఇస్తాము అన్నాము. 50% ఇవ్వాలని నిర్బంధం ఉన్నది. Special case గా ఉత్తరువులు ఇచ్చాము.

Mr. SPEAKER :—The question is:

"That the Government be granted a further sum not exceeding Rs. 3,11,200 under Demand XIX-Veterinary."

The motion was carried and the grant made.

DEMAND XXVI-CIVIL WORKS-GRANTS-IN-AID

THE HON. Dr. B. GOPALA REDDI :—Sir, on the recommendation of the Governor I move:

That the Government be granted a further sum not exceeding Rs. 100 under Demand XXVI-Civil Works-Grants-in-aid,"

Mr. SPEAKER :—The question is:

"That the Government be granted a further sum not exceeding Rs. 100 under Demand XXVI-Civil Works-Grants-in-aid."

The motion was carried and the grant made.

28th September 1956]

DEMAND XXXI-MISCELLANEOUS

THE HON. Dr. B. GOPALA REDDI :—Sir, on the recommendation of the Governor I move:

"That the Government be granted a further sum not exceeding Rs. 2,000 under Demand XXXI - Miscellaneous."

Mr. SPEAKER :—The question is:

"That the Government be granted a further sum not exceeding Rs. 2,000 under demand XXXI - Miscellaneous."

The motion was carried and the grant made

B. OTHER EXPENDITURE

DEMAND XXXIV - CAPITAL OUTLAY ON IRRIGATION

THE HON. Dr. B. GOPALA REDDI :—Sir, on the recommendation of the Governor I move:

"That the Government be granted a further sum not exceeding Rs. 100 under Demand XXXIV - Capital Outlay on Irrigation."

Mr. SPEAKER :—The question is:

"That the Government be granted a further sum not exceeding Rs. 100 under Demand XXXIV - Capital Outlay on Irrigation."

DEMAND XXXVIII - CAPITAL OUTLAY ON MULTI - PURPOSE RIVER SCHEMES

THE HON. Dr. B. GOPALA REDDI :—Sir, on the recommendation of the Governor I move:

"That the Government be granted a further sum not exceeding Rs. 65, 200 under Demand XXXVIII - Capital Outlay on Multi - pursose River Schemes"

Mr. SPEAKER :—Motion moved:

"That the Government be granted a further sun not exceeding Rs. 65,200 under Demand XXXVIII - Capital Outlay on Multi-Purpose River Schemes."

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—Nagarjunasagar Project ఆయకట్టు మొట్టమొదట నిర్ణయించినప్పుడు నెల్లూరుజిల్లాలో మెట్ట తాలూకాలకు నీరు వస్తుందని అనుకొన్నాము. కాని ఈ మధ్యలో Control

Sri Vavilala Gopalakrishnayya] [28th September 1956

Board వారు ఆలోచించి దానిసంగతి సెంట్రలు గవర్నమెంటుతో కూడ ఆలోచిస్తున్నామని చెప్పారు. విడిగా తీసుకోవలెనని కూడ Kunvar-Sen Committee suggest చేసింది. తరువాత ఏమిజరిగిందో తెలియడంలేదు. ఇది 21,000 cusec ల water తీసుకోక పోయినట్లయితే ఇబ్బంది వస్తుంది. అందువల్ల accept చేసినట్లు తెలుస్తున్నది. ఎప్పుడైతే 21 వేల cusec లు right bank canal లో రావటానికి వీలు అవుతున్నదో అప్పుడు యిదికూడ పెట్టడానికి వీలవుతుంది. రేపు పులిచింతల project వస్తుంది. దానిక్రింద area ఇప్పుడే reserve చేయకపోతే ఎట్లా అంటున్నారు. ఇతరులను కొందరిని కనుక్కుంటే తెలిసింది ఏమంటే ఇప్పటికి యీ నీరు దానికి యివ్వటానికి అవకాశంగా తీసుకొని వచ్చి ఏర్పాటుచేసి, రేపు పులిచింతల కాలవకు కావలసివచ్చినప్పుడు, దానిక్రింద area separate చేసుకోడానికి అవకాశం ఉన్నదని, ఇప్పుడు main canal ఏది పులిచింతలకు ఉన్నదో, అదే దానికికూడ feeding canal గ తీసుకోడానికి వీలుందని చెప్పుతున్నారు. అందువల్ల యీ area కు కూడా దాంట్లో కలపడం అవసరమని చెప్పి గవర్నమెంటును కోరుతున్నాను.

Mr. SPEAKER :—The question is:

"That the Government be granted a further sum not exceeding Rs. 65,200 under Demand XXXVIII - Capital Outlay on Multi-purpose River Schemes."

The motion was carried and the grant made.

DEMAND XXXIX - CAPITAL OUTLAY ON CIVIL WORKS

THE HON. Dr. B. GOPALA REDDI :—Sir, on the recommendation of the Governor, I move:

"That the Government be granted a further sum not exceeding Rs. 1,00,200 under Demand XXXIX - Capital Outlay on Civil works."

Mr. SPEAKER :—The question is:

"That the Government be granted a further sum not exceeding Rs. 1,00,200 under Demand XXXIX - Capital Outlay on Civil Works."

The motion was carried and the grant made.

28th September 1956]

DEMAND XL - CAPITAL OUTLAY ON ELECTRICITY SCHEMES

THE HON. Dr. B. GOPALA REDDI :—Sir, on the recommendation of the Governor, I move:

"That the Government be granted a further sum not exceeding Rs. 1,26,100 under Demand XL - Capital Outlay on Electricity Schemes."

Mr. SPEAKER :—Motion moved:

"That the Government be granted a further sum not exceeding Rs. 1,26,100 under Demand XL - Capital Outlay on Electricity Schemes."

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—నాగార్జున సాగరుకు విజయవాడ నుంచి సరాసరి high voltage line వేస్తున్నారు. దాంట్లో ఒకటి చేస్తున్నారని తెలుస్తున్నది. ఇప్పుడు వేసి, మళ్ళా రెండు మూడు సంవత్సరాలలో ఈ line తీసివేశి, ఇంతకన్నా supreme power ఉండేటటువంటిది వేస్తారు. అందువల్ల double ఖర్చు అవుతుంది. ఇప్పుడు పెట్టేదే చాల ఖర్చు అవుతుంది. దీనిని కొద్దిగ పెంచేటట్లయితే, మొత్తం నుంచి జాగ్రత్త పడటానికి వీలుంటుంది కనుక ఆ విషయం ఆలోచిస్తే ముందు రాబోయే expenditure లో కలిసి వస్తుంది. లేకపోతే దాదాపు 30, 50 లక్షలు waste అవుతుంది. అని తెలుస్తున్నది. దానిని మీరు consider చేయవలెనని కోరుతున్నాను.

THE HON. Dr. B. GOPALA REDDI :— మీరు యీ విషయం గమనించవలె. ఇందుకుకూడా నాగార్జునసాగరు Board వారు అతి కష్టముమీద అప్పు యిస్తున్నారు. ముందుగా ద్రవ్యం లేక ఆ Board వారి దగ్గర ద్రవ్యం తీసుకొని మళ్ళా ఏదో verify చేస్తున్నారు. కాని మీరు చెప్పేటటువంటి విషయం, ఒక్కసారే high voltage చేయటానికి మనదగ్గర సొమ్ములేదు. ఇప్పుడు immediate గా వారికి electricity ఇవ్వవలసియున్నది. కాబట్టి నష్టం వచ్చినాకూడా మనంభరించి ఆ మాదిరిగా చేసుకోవలసివస్తుంది. కాని మీరు చెప్పినంత నష్టం కాక పోవచ్చును. ఏమైనా యిది ప్రభుత్వంవారు పరిశీలన చేస్తారు.

Mr. SPEAKER :—The question is:

"That the Government be granted a further sum not exceeding Rs. 1,26,100 under Demand XL - Capital Outlay on Electricity Schemes."

The motion was carried and the grant made.

DEMAND XLIII - LOANS AND ADVANCES BY THE STATE GOVERNMENT

THE HON. Dr. B. GOPALA REDDI :—Sir, on the recommendation of the Governor, I move:

"That the Government be granted a further sum not exceeding Rs. 100 under Demand XLIII - Loans and Advances by the State Government."

Mr. SPEAKER :—The question is:

"That the Government be granted a further sum not exceeding Rs. 100 under Demand XLIII - Loans and Advances by the State Government."

The motion was carried and the grant made.

Mr. SPEAKER :—The House will now adjourn and meet again at 9 A.M. tomorrow.

The House then adjourned.

APPENDIX I

Department of Industries, Co-operation and Labour.

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE

(VIDE ANSWER TO STARRED QUESTION NO. 529)

BY

SRI M. NAGI REDDI, M. L. A.,

PRINTED AT PAGE 296 SUPRA.

The benefits of the Industrial Workers' Co-operative Housing Societies is limited to the workers who are governed by the Factories Act, 1948 or the Employees Provident Fund Act 1952. Under the subsidised Industrial Housing Scheme the Government of India will grant 50% loan and 25% subsidy to the Co-operative Societies composed of industrial workers. Two types of housing accommodation are made available to the Co-operative Societies of industrial workers; namely, one roomed single storeyed tenements, and single storeyed two roomed tenements. The standard cost of each of these two types being Rs. 2,700/- and Rs, 3,850 respectively, a standard rent not exceeding Rs. 10/- and Rs.19/- per mensem are chargeable respectively for each type of tenement. The loan is repayable with interest in 25 years in 300 monthly instalments. The rate of interest to be charged on the loans will depend on the following rate of the Government of India year after year. The cost of construction has to be limited to the standard costs prescribed. The member has to contribute the balance of the standard cost of construction over and above the Central Government assistance mentioned above. Whenever possible the subsidy to a Co-operative Society of Industrial workers should take the form of the grant of developed building sites, and the cost should not however exceed the maximum already indicated.

The ownership of the tenements will pass on to the workers after the period of 25 years if the member repays all dues to the Society. If any industrial worker who has already put in a service of 15 years at the time of retirement or death and has discharged the loan in full with interest etc. the Society with the previous permission of the Government may execute the formal conveyance of the site and the house to the worker. No subletting of tenements and transfer of tenements to others is allowed under the Rules.

M. BHOOTHARAJA RAO,
Additional Deputy Secretary to Government.

APPENDIX II

STATEMENT LAID ON THE TABLE OF THE HOUSE

VIDE ANSWER TO LEGISLATIVE ASSEMBLY QUESTION NO. 852 H.

(STARRED GIVEN NOTICE OF BY SRI P. GUNNAYYA M. L. A.)

PRINTED AT PAGE 308 SUPRA

The following are the roads already laid in the Agency areas of the Andhra State.

1. Jeelugumilli Ankampalem Road M. D. R. (West Godavari District).
2. Road from Gangavaram to meet Samalkot Gollavaram roap in East Godavari District.
3. Forming four village roads in Bhadrachalam Taluq, East Godavari District.
4. Forming a road from Saethapalli to Addatigala M. D. R. in East Godavari District.
5. Forming a road from foot of Minamalurghat to Paderu M. D. R. in Visakhapatnam District.

During the Second Five Year Plan period 15 road works in the Agency areas of Srikakulam, East Godavari and Visakhapatnam are proposed for execution. The amount allotted during the Plan Period for these works is Rs. 38.46 lakhs. The works are detailed below:—

NAME OF WORK	AMOUNT ALLOTTED
I Srikakulam District:	Rs.
1. Forming a road from Kuruppam to Mulagedu	70,000/-
II Visakhapatnam District:	
2. Forming a road from Gudem to Dharakonda Via. Lankapakala with major bridges	7,00,000/-
3. Forming a road Lammasingi to G. Madugole 0/0 to 7/0 only is proposed	5,00,000/-
4. Forming a fair weather road from Paderu to Sujankota	4,40,000/-
5. Forming a fair weather road from Paderu to Orissa border via. Hukumpeta & Kinchumanda	4,00,000/-
6. Forming Minimalur Ghat road from 20/1 of Anakapalli Madugole road to Paderu (cost of bridges)	2,50,000/-

28th September 1956]

7.	Forming a road from Pedavalasa to Katragadda	2,50,000/-
8.	Forming a road from Sujankota to Duduma	70,000/-
III	*East Godavari District*	
9.	Forming a road from Addatigala to Ramavaram	6,00,000/-
10.	Forming a road from Seethapalli to Addatigala and thence to Cheruvukommapalem (cost of bridges)	2,00,000/-
11.	Forming a road from Kunavaram to Pochavaram via Ippur	60,000/-
12.	Forming a road from Rampachodavaram to Bhadrachalam via Maredumilli and Lakkavaram excluding Chintur to Maredumilli.	2,47,000/-
13.	Forming a road from 22/0 of Rajahmundry Maredumilli road to 26/0 of Samalkota Gokavaram Road	50,000/-
14.	Forming four village roads (a) Chodavaram village road (b) Kasimnagar village road (c) Pragallapalli village road (d) Tripuraripentavedu village road	5,000/-
15.	Forming a road from Gangavaram to join M. D. R. 6 in Rajahmundry taluk (via) Nellipudi.	4,000/-

In addition, two road works in the East Godavari agency area were approved by Government under the Grant of Rs. one crore and they are detailed below :–

1. Road from Maredumilli to Chintur.
2. Road from Chinturu to Kunavaram.